జాతీయ తెలుగు దినపత్రిక
PRGI No. APTEL/26/A0119,

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం




కృష్ణ సోమవారం 19 జనవరి 2026 సంపుటి : 01 సంచిక : 18 పేజీలు : 12 వెల : 4/-

PRGI No. APTEL/26/A0119,

విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పూర్ణిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from KRISHNA, GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

## అధికారం కోసం జగన్ హత్య, శవ రాజకీయాలు

### తుని, పల్నాడు ఘటనల వెనుక వైసీపీ గుండాలు

### రప్పా...రప్పా... అని జగన్ అంటుంటే రెచ్చిపోతున్న వైసీపీ బ్యాచ్

### వైసీపీ అధ్యక్షుడు జగన్ పై మంత్రి సవిత ఫైర్



**పెనుకొండ**

జగన్ ప్రోద్బలంతోనే వైసీపీ గూండాలు రెచ్చిపోతున్నారని, పండగపూట తుని, పల్నాడులో జరిగిన హత్యలకు ఆయన వ్యాఖ్యలే కారణమని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత ఆగ్రహం వ్యక్తంచేశారు. సంక్రాంతి పండుగను ప్రజలంతా ఆనందోత్సవాలతో జరుపుకుంటుంటే, వైసీపీ గూండాలు మాత్రం రప్పా... రప్పా... అంటూ రాష్ట్రంలో దాడులకు, దౌర్జన్యాలకు పాల్పడుతున్నారన్నారు. పల్నాడులో ఇద్దరు వ్యక్తుల మధ్య జరిగిన ఘర్షణను కూలాలకు ఆపాదిస్తున్నారని మండిపడ్డారు. తుని నియోజక వర్గం కోటనందూరు మండలం అల్లిపూడి గ్రామానికి చెందిన టీడీపీ నాయకుడు, - మిగతా3లో



## 15ఏళ్ల టీఎంసీ 'మహా జంగిల్‌రాజ్'ను మార్చాలని ప్రజలు అనుకుంటున్నారు

- బంగాల్‌లోని సింగూర్‌లో పర్యటించిన ప్రధాని మోదీ
- బంగాల్‌తో పాటు దేశ అభివృద్ధికి వందేమాతరంను మంత్రంగా తీసుకోవాలని సూచన
- టీఎంసీ పాలనతో ప్రజలు విసిగిపోయి అధికారం నుంచి తొలగించాలని నిర్ణయించుకున్నారు
- బిహార్‌లోని జంగిల్‌రాజ్‌కు ముగింపు పలికినట్లుగా, బంగాల్‌లో వీడ్కోలు పలికేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారు
- బంగాలీ భాష, సాహిత్యం చాలా గొప్పది

## వైసీపీ పుట్టుకే ఫేక్.. టీడీపీ పుట్టుక ఒక ప్రభంజనం

- పొలిటికల్ రౌడీలు తయారై రాజకీయ ముసుగులో నేరాలు చేస్తున్నారు
- పిన్నమ్మ తాళి తెంచినా కాపాడేవారిని ఏమనాలి...?
- అమరావతిని నాశనం చేశారు..మూడు ముక్కలాట ఆడారు
- ఎన్టీఆర్ వర్ధంతి సభలో ముఖ్యమంత్రి చంద్రబాబు
- రౌడీయిజం చేస్తామంటే కుదరదు.. ఇక్కడ ఉన్నది సీబీఎన్
- అవినీతి సొమ్ముతో మీడియా సంస్థ పెట్టిన పార్టీతో పోరాడాల్సి రావడం మన దౌర్భాగ్యం
- క్రెడిట్ చోరీ అంటూ గ్రీన్ కో, భోగాపురం ఎయిర్‌పోర్టుపై సొంత మీడియాలో విషం కక్కుతున్నారు



**అమరావతి**

రాష్ట్రంలో కూటమి అధికారంలోకి వచ్చాక అభివద్ధిసంక్షేమ కార్యక్రమాలు పెద్ద ఎత్తున జరుగుతున్నాయి... ఇప్పుడు ఆ క్రెడిట్‌ను దక్కించుకునేందుకు కొందరు తయారయ్యారని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. ఆదివారం ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా టీడీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సభలో సీఎం పాల్గొన్నారు. ఈ సందర్భంగా గత కొంత కాలంగా క్రెడిట్ చోరీ అంటూ చేస్తున్న విమర్శలకు గట్టిగా సమాధానం చెప్పారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ..."కుట్రలు కుతంత్రాలు రాజకీయాల్లో చేస్తూనే ఉంటారు. వాటిని ఎదుర్కోవడానికి... - మిగతా3లో



## నేటితో శబరిమల ఆలయం మూసివేత

- ఈ పుణ్యకాలం నాటి నెయ్యాభిషేక ఆచారం ముగుస్తుంది.
- ఈ ఏడాది శబరిమలకు రికార్డు సంఖ్యలో భక్తులు తరలి వచ్చారు
- ఇప్పటి వరకు దాదాపు 52 లక్షల మంది అయ్యప్ప భక్తులు స్వామి వారిని దర్శించుకున్నట్లు తెలిసింది.
- 2026లో శబరిమల యాత్ర చరిత్రలోనే అత్యధికంగా రూ.435 కోట్లు ఆదాయం వచ్చింది
- గతేదాది కంటే ఈ సంవత్సరం ఆలయం ఆదాయం దాదాపు 70-80 కోట్ల వరకు పెరిగినట్టు సమాచారం.



## ఇండిగో విమానానికి బాంబు బెదిరింపు

- టాయిలెట్‌లో టిష్యూ పేపర్‌పై ఆ మెసేజ్!
- బాంబు బెదిరింపుతో ఇండిగో విమానం ఉత్తర్‌ప్రదేశ్‌లోని లఖ్‌నవూ విమానాశ్రయంలో అత్యవసరంగా ల్యాండ్
- దిల్లీ నుంచి పశ్చిమ్ బంగాల్‌లోని బాగ్‌డోగ్రాకు వెళుతున్న విమానంలో ఘటన
- విమానం ఆగీ ఆగుతూనే భద్రతా బలగాలు దానిని చుట్టుముట్టేశాయి

## పెట్టుబడుల కోసం దావోస్‌కు చంద్రబాబు

- దిగ్గజ పారిశ్రామికవేత్తలతో వరుస భేటీలు
- నేటి నుంచి 4 రోజుల పాటు దావోస్‌లో పర్యటన
- మొత్తంగా 36 కార్యక్రమాలు
- ప్రపంచ ఆర్థిక సదస్సులో దిగ్గజ పారిశ్రామికవేత్తలతో వరుస భేటీలు
- పొలిటికోకు ముఖ్యమంత్రి ప్రత్యేక ఇంటర్వ్యూ



**అమరావతి**

రాష్ట్రానికి పెట్టుబడుల ఆకర్షణే లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నేడు దావోస్‌కు వెళ్లనున్నారు. 4 రోజుల పర్యటనలో 36 కార్యక్రమాల్లో పాల్గొననున్న సీఎం, దిగ్గజ పారిశ్రామికవేత్తలతో భేటీలు నిర్వహిస్తారు. ఐబీఎం, గూగుల్ క్లౌడ్, ఏఐ మోలర్ మేర్స్క్ సంస్థల సీఈవో లతో చర్చలు జరుపుతారు. స్విట్జర్లాండ్, యూఏఈ సహా వివిధ దేశాల ప్రతినిధులతోనూ సమావేశమవుతారు. వీటికి ఏపీ లాంజ్ వేదిక కానుంది. సీఎంతో పాటు మంత్రి లోకేశ్ కూడా పర్యటనకు వెళ్లనున్నారు. ఈనెల 19 నుంచి జరగనున్న ప్రపంచ ఆర్థిక సదస్సులో పాల్గొనేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రులు, అధికారుల బృందం నేడు దావోస్ బయల్దేరి వెళ్లనుంది. ఈ రాత్రి విజయవాడ విమానాశ్రయం నుంచి - మిగతా3లో



## అమ్ముడుపోయిన 'కోటరీల' మధ్య 'బందీలుగా' ఉన్న నాయకులారా ఆలోచించుకోండి

- ప్రజా నాయకులకు విజయసాయిరెడ్డి సంచలన హెచ్చరిక
- వెనెజువెలా అధ్యక్షుడి ఉదంతాన్ని గుర్తు చేసిన వైనం
- అమ్ముడుపోయిన కోటరీల వల్ల ప్రమాదమని వ్యాఖ్య
- కోటరీల మధ్య నేతలు బందీలుగా ఉన్నారంటూ ఘాటు విమర్శ

**అమరావతి**

రాజ్యసభ మాజీ సభ్యుడు విజయసాయిరెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. కొందరు ప్రజా నాయకులు తమ చుట్టూ ఉన్న కోటరీల మధ్య బందీలుగా ఉన్నారని, భవిష్యత్తులో వారికి ప్రమాదం పొంచి ఉందని ఆయన హెచ్చరించారు. ఈ మేరకు ఆయన సోషల్ మీడియాలో ఒక పోస్ట్ పెట్టారు. వెనెజువెలాలో భారీ ప్రజాదరణ ఉన్న అధ్యక్షుడిని, ఆయన భార్యను అమెరికా సులువుగా ఎత్తుకుపోయిందని గుర్తు చేశారు. అధ్యక్షుడి చుట్టూ ఉన్న ఆర్మీ, నేవీ, ఎయిర్‌ఫోర్స్, ఇంటెలిజెన్స్ చీఫ్‌లు అమ్ముడుపోవడమే దీనికి కారణమని విజయసాయిరెడ్డి పేర్కొన్నారు. భారీ సైన్యం, యుద్ధ విమానాలు ఉన్నా ఎలాంటి ప్రతిఘటన లేకుండా ఇది జరిగిందంటే దానికి కారణం "వారంతా అమ్ముడు - మిగతా3లో



## ట్రంప్ మమ్మల్ని ఫూల్స్‌ని చేశాడు

- ఇరాన్ నిరసనకారుల తీవ్ర ఆగ్రహం
- ఇరాన్ లో నిరసనకారులకు ట్రంప్ మద్దతు
- దాంతో మరింత రెచ్చిపోయి ఆందోళనలు చేసిన నిరసనకారులు
- ప్రభుత్వ అణచివేతలో 15,000 మంది మరణించారని ఆరోపణలు
- ట్రంప్ మాట మార్చి వెనక్కి తగ్గడంతో ప్రజల ఆగ్రహం
- తమను బలిపశువులను చేశారంటూ ట్రంప్‌పై ఇరానియన్ల విమర్శలు
- ఆర్థిక సమస్యలతో మొదలై రాజకీయ రూపుదాల్చిన ఆందోళనలు

# పెట్టుబడుల కోసం దావోస్‌కు చంద్రబాబు

-మొదటిపేజీ తరువాయి

బయల్దేరి దిల్లీ వెళ్లనున్న సీఎం, అక్కడి నుంచి జ్యూరిచ్‌కు వెళ్తారు. జ్యూరిచ్‌లోని హిల్టన్ హోటల్‌లో చంద్రబాబుతో స్విట్జర్లాండ్‌లో భారతీయ రాయబారి మృదుల్ కుమార్ మర్యాదపూర్వకంగా భేటీ అవుతారు. ఎరోస్ ఇన్నోవేషన్ వ్యవస్థాపక ఛైర్మన్ కిషోర్ లుల్లా, సహ అధ్యక్షులు రిథిమా లుల్లా, స్వనీత్ సింగ్‌లు కూడా సీఎంతో సమావేశం అవుతారు. అనంతరం భారత ఎంబసీ ఆధ్వర్యంలో జ్యూరిచ్‌లోని హిల్టన్ హోటల్‌లో ఏర్పాటు చేసిన తెలుగు డయాస్పోరా కార్యక్రమానికి హాజరవుతారు.

పొలిటికోకు ముఖ్యమంత్రి ప్రత్యేక ఇంటర్వ్యూ: మొత్తం 20 దేశాల నుంచి వచ్చే ఎన్ఆర్‌టీలను ఉద్దేశించి సీఎం ప్రసంగిస్తారు. అనంతరం జ్యూరిచ్ నుంచి రోడ్డు మార్గాన దావోస్ వెళ్తారు. దావోస్‌లో తొలిరోజు యూఏఈ ఆర్థిక, పర్యాటక విభాగాల మంత్రి అబ్దుల్లా బిన్ తౌక్ అల్ మర్రితో వివిధ దేశాల మధ్య జరిగే సమావేశంలో ముఖ్యమంత్రి పాల్గొంటారు. తర్వాత టాటాసన్స్ ఛైర్మన్ చంద్రశేఖరన్ ముఖ్యమంత్రితో భేటీ కానున్నారు. సీఐఐ డైరెక్టర్ జనరల్ చంద్రజిత్ బెనర్జీ కూడా దావోస్ వేదికగా సీఎంతో సమావేశం అవుతారు. విదేశీ మీడియా సంస్థ పొలిటికోకు ముఖ్యమంత్రి ప్రత్యేక ఇంటర్వ్యూ ఇవ్వనున్నారు.

సీఈఓలతో భేటీ: దావోస్ రెండో రోజు పర్యటనలో భాగంగా హోటల్ మోరోసాని ప్రోమెనేడ్‌లో "ఇండియా ఎట్ సెంటర్ జియోగ్రఫీ గ్రోత్ - ఏపీ అడ్వాంటేజ్" పేరిట సీఐఐ నిర్వహిస్తున్న బ్రేక్ ఫాస్ట్ సెషన్‌లో సీఎం పాల్గొంటారు. భారత ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఇండియా లాంజ్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి హాజరవుతారు. అనంతరం దిగ్గజ ఐటీ సంస్థ ఐబీఎం ఛైర్మన్, సీఈఓ అరవింద్ కృష్ణతో భేటీ అవుతారు. ఈ భేటీలో లోకేశ్ కూడా పాల్గొంటారు. గూగుల్ క్లౌడ్ సీఈఓ థామస్ కురియన్‌తోనూ సీఎం సమావేశం కానున్నారు. ముఖాముఖి భేటీల అనంతరం ఏపీ లాంజ్‌లో నిర్వహించనున్న "వన్ ఫ్యామిలీ- వన్ ఎంటర్‌ప్రెన్యూర్" ప్యానల్ డిస్కషన్‌కు హాజరవుతారు.

అనంతరం ప్రముఖ అంతర్జాతీయ మీడియా సంస్థ సీఎన్‌బీసీ ఇంటర్నేషనల్‌కు కూడా ప్రత్యేక ఇంటర్వ్యూ ఇస్తారు. దావోస్ కాంగ్రెస్ సెంటర్‌లో వరల్డ్ ఇంటలెక్చువల్ ప్రాపర్టీ రైట్స్ ఆర్గనైజేషన్ డైరెక్టర్ జనరల్ డారెన్ టాంక్, అనిల్ మూర్తిలతో సీఎం కొద్దిసేపు సమావేశం అవుతారు. ప్రపంచ ఆర్థిక సదస్సు సెషన్‌లో ఎనర్జీ ట్రాన్సిషన్ లీడర్స్ సమావేశంలోనూ పాల్గొంటారు. స్విట్జర్లాండ్ ఆర్థిక వ్యవహారాల డిప్యూటీ మినిస్టర్ హెలెన్ బడ్లిజెర్ అర్టెడా, రాయబారి ఆండ్రియా రౌబర్‌తో సీఎం చర్చలు జరుపుతారు. అలాగే స్విట్జర్లాండ్ పార్లమెంటు సభ్యుడు, భారత- స్విస్ ఫ్రెండ్ షిప్ గ్రూప్ అధ్యక్షుడు నిక్ గుగ్గర్ సహా ఇతరులతో సమావేశం కానున్నారు. అనంతరం ఎన్విడియా ఉపాధ్యక్షుడు కాలిస్టా రెడ్మండ్‌తో సీఎం భేటీ అవుతారు.

ఇజ్రాయెల్ ఆర్థిక, పారిశ్రామిక విభాగం మంత్రి నిర్ బర్కత్, ఆ దేశ ట్రేడ్ కమిషనర్ రోయ్ ఫిషర్, స్విట్జర్లాండ్‌లో ఇజ్రాయెల్ ఎకనామిక్ ట్రేడ్ మిన్ హెడ్ షిర్ స్లడ్జ్‌తోనూ చంద్రబాబు చర్చలు జరపనున్నారు. రెండో రోజు సాయంత్రం జేఎస్‌డబ్ల్యూ గ్రూప్ ఛైర్మన్, ఎండీ సజ్జన్ జిందాల్, జేఎస్‌డబ్ల్యూ సిమెంట్స్, పెయింట్స్ సంస్థల ఎండీ పార్థ్ జిందాల్‌తోనూ సీఎం భేటీ అవుతారు. అంతర్జాతీయ కంటైనర్ లాజిస్టిక్స్ సంస్థ మోలర్ మేర్స్క్ సీఈఓ విన్సెంట్ క్లెర్క్‌తో ముఖాముఖి సమావేశం అవుతారు. ఈ రెండు సమావేశాలకూ లోకేశ్ కుడా హాజరవుతారు. అనంతరం జాన్ కాక్రిల్ సంస్థ గ్రూప్ సీఈఓ జీన్‌లక్ మారాంగేతో భేటీ అవుతారు. అనంతరం "విజన్ టు వెలాసిటీ- డెప్లాయింగ్ ఇన్నోవేషన్ ఎట్ స్కేల్" పేరిట నిర్వహించే కార్యక్రమానికి ముఖ్యమంత్రి హాజరవుతారు.

దావోస్‌లో మూడో రోజు వరల్డ్ ఎకనామిక్ ఫోరం కాంగ్రెస్ సెంటర్‌లో జరిగే పారిశ్రామిక పురోగతి అంశంపై నిర్వహించే సెషన్‌లో ముఖ్యమంత్రి పాల్గొంటారు. హొరైసిస్ ఛైర్మన్ ఫ్రాంక్ రిచర్‌తో భేటీ కానున్నారు. తమారా హాస్పిటాలిటీ సంస్థ ఫౌండర్ సృష్టి శిబులాల్, ఆ సంస్థ సీఈఓ కుష్బు అవస్థి, కాలిబో ఏఐ అకాడెమీ సీఈఓ రాజ్ వట్టికుట్టి, స్కాట్ శాండ్స్ఫర్‌లు సమావేశం ముఖ్యమంత్రితో చర్చలు జరుపుతారు. దీని తర్వాత ఏపీ సీఎన్‌ఎఫ్ నిర్వహించే "హీలింగ్ ప్లానెట్ త్రో రీజెనరేటివ్ ఫుడ్ సిస్టమ్స్" పేరిట జరిగే చర్చా కార్యక్రమానికి హాజరుకానున్నారు. "ట్రిలియన్ డాలర్ పైవోట్ రీరైటింగ్ మార్కెట్ సిగ్నల్స్ ఫర్ నేచర్ పాజిటివ్ గ్రోత్" అనే అంశంపై చర్చలోనూ సీఎం పాల్గొంటారు.

బ్లూమ్ బెర్గ్ సంస్థ నిర్వహించనున్న"ట్రిలియన్స్ ఆఫ్ డాలర్స్ ఏఐ మూమెంట్ ట్రాన్స్‌ఫార్మింగ్ గ్లోబల్ ఎకానమీ" సెషన్‌లో ముఖ్య వక్తగా ప్రసంగిస్తారు. ఏపీ లాంజ్‌లో నిర్వహించే "బిల్డింగ్ ఇండియా ఇన్ఫ్రాస్ట్రక్చర్" కార్యక్రమంలో కేంద్ర మంత్రులతో కలిసి సీఎం పాల్గొంటారు. వాతావరణ మార్పులపై "ఫైనాన్సింగ్ రీజెనరేషన్ మొబిలైజింగ్ కేపిటల్" పేరిట నిర్వహించే మరో కార్యక్రమంలో పాల్గొంటారు. మొత్తంగా పారిశ్రామికవేత్తలతో 16 వన్ టు వన్ సమావేశాలు జరగనున్నాయి. 9 రౌండ్ టేబుల్ సమావేశాలు, ప్లీనరీ సెషన్స్‌లో సీఎం పాల్గొంటారు. సీఎన్‌బీసీ ఇంటర్నేషనల్ సహా వివిధ అంతర్జాతీయ మీడియా సంస్థలకు ఇంటర్వ్యూలు ఇవ్వనున్నారు.

# మరో ఎంపీకి కేంద్ర మంత్రి పదవి

విజయవాడ,నెల్లూరు

కేంద్ర మంత్రివర్గ విస్తరణ పై ఊహాగానాలు వస్తున్నాయి. త్వరలో ప్రధాని నరేంద్ర మోడీ క్యాబినెట్ పునర్వ్యవస్థీకరణ జరుపుతారని ప్రచారం నడుస్తోంది. వివిధ రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని బిజెపి నేతలకు అవకాశం కల్పిస్తారని తెలుస్తోంది. మిత్రపక్షాలకు సైతం పెద్ద ఎత్తున అవకాశం కల్పిస్తారని కూడా పొలిటికల్ సర్కిల్లో టాక్ నడుస్తోంది. అందులో భాగంగా ఏపీలో తెలుగుదేశం పార్టీకి మరో మంత్రి పదవి ఖాయమని సమాచారం. ఇప్పటికే ఆ పార్టీకి ఇద్దరు కేంద్ర మంత్రులు ఉన్నారు ఏపీ నుంచి. ఏపీ నుంచి బిజెపికి ఒక మంత్రి పదవి ఉంది. అయితే జనసేనకు ఇద్దరు ఎంపీలు ఉండగా.. ఒక మంత్రి పదవి కూడా కేటాయించలేదు. అయితే ఇప్పుడు జనసేనకు కాకుండా టిడిపికి మరో పదవి ఇస్తారని ప్రచారం నడుస్తోంది. ప్రధానంగా ఓ సీనియర్ నాయకుడికి ఆ బాధ్యతలు ఇవ్వనున్నట్లు సమాచారం. ఏపీ నుంచి ఎన్డీఏ తరపున 21 మంది ఎంపీలు గెలిచారు. అందులో 16 మంది తెలుగుదేశం పార్టీ నుంచి.. బిజెపి నుంచి ముగ్గురు? జనసేన నుంచి ఇద్దరు గెలిచారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాలుగు ఎంపీలకు మాత్రమే పరిమితం అయింది. టిడిపి నుంచి శ్రీకాకుళం ఎంపీ కింజరాపు రామ్మోహన్ నాయుడుకు కేంద్రమంత్రి పదవి దక్కింది. కీలకమైన పౌర విమానయాన చూస్తున్నారు ఆయన. గుంటూరు పార్లమెంట్ స్థానం నుంచి గెలిచిన పెమ్మసాని చంద్రశేఖర్ సైతం కేంద్రమంత్రి అయ్యారు. తొలిసారిగా గుంటూరు నుంచి పోటీ చేసి ఎంపీగా గెలిచారు. అయినా సరే ప్రధాని మోదీ తన క్యాబినెట్ లోకి తీసుకున్నారు. మరోవైపు నరసాపురం నుంచి బిజెపి అభ్యర్థిగా పోటీ చేసి గెలిచారు భూపతి రాజు శ్రీనివాస్ వర్మ. ఆయనకు అనూహ్యంగా కేంద్ర మంత్రివర్గంలో చోటు దక్కింది. వాస్తవానికి బిజెపి తరపున రాజమండ్రి నుంచి గెలిచిన పురందేశ్వరికి కానీ.. అనకాపల్లి నుంచి గెలిచిన సీఎం రమేష్ కు కానీ క్యాబినెట్ పదవి దక్కుతుందని అంతా భావించారు. కానీ అనూహ్యంగా భూపతి రాజు శ్రీనివాస్ వర్మ



దక్కించుకున్నారు. అయితే ఇప్పుడు బిజెపికి ఏపీ నుంచి మరో మంత్రి పదవి వస్తుందంటే కచ్చితంగా పురందేశ్వరి, సీఎం రమేష్ మధ్య గట్టి పోటీ ఉంటుంది.జనసేనకు ఇద్దరు ఎంపీలు ఉన్నారు. మచిలీపట్నం నుంచి బాలశౌరి, కాకినాడ నుంచి మరొకరు గెలిచారు. అయితే ఈసారి జనసేనకు చాన్స్ ఇస్తే మాత్రం కచ్చితంగా బాలశౌరికి అవకాశం ఉంటుంది. అయితే తెలుగుదేశం పార్టీకి ఇస్తే మాత్రం సామాజిక ఈక్వేషన్స్ ఖాయం. అయితే ప్రధానంగా నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి పేరు ప్రముఖంగా వినిపిస్తోంది. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో రాజ్యసభ సభ్యుడిగా ఉండేవారు ప్రభాకర్ రెడ్డి. 2024 ఎన్నికలకు ముందు తెలుగుదేశం పార్టీలో చేరారు. ఆయనతో పాటు భార్య ప్రశాంతి రెడ్డి కూడా టిడిపిలో చేరారు. నెల్లూరు ఎంపీగా పోటీ చేసి గెలిచారు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి. అయితే నెల్లూరులో పరిస్థితి మారడం వెనుక వేమిరెడ్డి పాత్ర ఉంది. పైగా ఆర్థికంగా స్థితిమంతుడు కావడంతో ఆయనకు కేంద్ర మంత్రి పదవి ఇవ్వాలని భావిస్తున్నట్లు సమాచారం. వేమిరెడ్డికి ఇస్తే వచ్చే ఎన్నికల్లో నెల్లూరు తో పాటు ప్రకాశం జిల్లాలో అన్ని అసెంబ్లీ సీట్లతో పాటు ఎంపీ స్థానాలను కైవసం చేసుకోవచ్చని చంద్రబాబు ఆలోచన చేస్తున్నట్లు తెలుస్తోంది. అందుకే రాష్ట్రం నుంచి కేంద్ర మంత్రి పదవికి ఆయన పేరు సిఫారసు చేసినట్లు సమాచారం. మరి అందులో ఎంత వాస్తవం ఉందో చూడాలి.

# విశాఖలో విభిన్న వాతావరణం

**విశాఖపట్టణం :** అతి పెద్ద పండుగైన సంక్రాంతి సంబరాలకు సిద్ధమవుతున్న వేళ వాతావరణం ఏపీ ప్రజలను కలవరపెడుతోంది. రాష్ట్రం ప్రస్తుతం విచిత్రమైన వాతావరణ పరిస్థితిని ఎదుర్కొంటోంది. ఒకవైపు బంగాళాఖాతాంలో పొంచి ఉన్న తుపాను ముప్పు కోస్తా తీరాన్ని భయపెడుతుంటే, మరోవైపు ఏజెన్సీ ప్రాంతాల్లో రికార్డు స్థాయిలో కనిష్ట ఉష్ణోగ్రతలు గజగజ వణికిస్తున్నాయి. ఈ డబుల్ ఎఫెక్ట్ ప్రజలకు సవాల్‌గా మారింది. నైరుతి బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం ఇప్పుడు తీవ్ర రూపం దాలుస్తోంది. వాతావరణ శాఖ తాజా నివేదికల ప్రకారం, ఈ వాయుగుండం బలపడుతూ తుపానుగా మారే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. ప్రస్తుతం ఈ వాయుగుండం పశ్చిమ-వాయువ్య దిశగా కదులుతూ శ్రీలంక వైపు ప్రయాణిస్తోంది. శుక్రవారం సాయంత్రం నాటికి ఇది శ్రీలంకలోని హంబన్‌తోట, బట్టికోల మధ్య తీరాన్ని దాటే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. దీని ప్రభావం ఆంధ్రప్రదేశ్ తీరంపై ఎలా ఉండబోతుందనేది ఇప్పుడు చర్చనీయాంశమైంది. దక్షిణ కోస్తా, రాయలసీమలోని పలు ప్రాంతాల్లో తేలికపాటి నుంచి ఓ మోస్తారు వర్షాలు కురిసే అవకాశం ఉందని అమరావతి వాతావరణ కేంద్రం హెచ్చరించింది. అయితే ఇది తుపానుగా మారిన పక్షంలో గాలుల వేగం గంటకు 60 నుంచి 100 కిలోమీటర్ల వరకు పెరిగే ప్రమాదం ఉంది. ముఖ్యంగా ఉత్తర ఆంధ్ర, ఒడిశా, తమిళనాడు తీర ప్రాంతాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. అందుకే మత్స్యకారులు ఎవరూ సముద్రంలో వేటకు వెళ్లకూడదని,



తీరని ప్రాంత ప్రజలు అత్యంత అప్రమత్తంగా ఉండాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. సంక్రాంతి సమయంలో తుపానులు రావడం కొత్తేమీ కాదని వాతావరణ రికార్డులు చెబుతున్నాయి. 1891 నుంచి 2024 మధ్య కాలంలో సంక్రాంతి పండుగ సమయంలో సుమారు 12 సార్లు తుపానులు ఏర్పడినట్టు ప్రజలు గుర్తు చేస్తున్నారు. ఈ ఏడాది కూడా అదే తరహా వాతావరణ పరిస్థితులు కనిపిస్తుండటంతో అధికారులు ముందస్తు జాగ్రత్త చర్యలను ముమ్మరం చేశారు. పండుగ పూట వర్షాలు కురిస్తే చేతికి వచ్చిన పంట దెబ్బతినే అవకాశం ఉండటంతో రైతాంగం ఆందోళన చెందుతోంది. తుపాను గండం ఒకవైపు ఉంటే, అల్లూరి సీతారామరాజు జిల్లాలో చలి తీవ్రత పరాకాష్టకు చేరింది. మన్యం ప్రాంతం మంచు దుప్పటిని కప్పుకుంది. ముఖ్యంగా పాడేరులో గురువారం ఉదయం కేవలం 4.1 డిగ్రీల కనిష్ఠ ఉష్ణోగ్రత నమోదైంది. ఇది సాధారణం కంటే చాలా తక్కువ. చింతపల్లి ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం వెల్లడించిన వివరాల ప్రకారం, ప్రాంతంలోని ఇతర జిల్లాల్లో కూడా పరిస్థితి ఇలాగే ఉంది. ఉదయం పది గంటల వరకు మంచు తెరలు వీడకపోవడంతో వాహనదారులు ఇబ్బంది పడుతున్నారు. చలి తీవ్రత పెరగడంతో గిరిజన ప్రాంతాల ప్రజలు ఇళ్ల నుంచి బయటకు రావడానికి భయపడుతున్నారు.

## వైసీపీ పుట్టుకే ఫేక్.. టీడీపీ పుట్టుక ఒక ప్రభంజనం

-మొదటిపేజీ తరువాయి

దుష్ప్రచారాన్ని తిప్పికొట్టడానికి నేతలు, కార్యకర్తలు సిద్ధంగా ఉండాలి. 18 నెలల్లో రకరకాల కుట్రలు పన్నారు. వైసీపీ పుట్టుకే ఫేక్..ఒక పార్టీ అవినీతి సొమ్ముతో పేపరు పెట్టుకుంది. అటువంటి పార్టీతో పోరాడాల్సి రావడం దౌర్భాగ్యం. క్రెడిట్ చోరీ అని కొన్ని వార్తలు రాస్తున్నారు. అదే పనిగా దుష్ప్రచారం చేస్తున్నారు. కాకినాడలో ఏఎమ్ గ్రీన్ 10 బిలియన్ డాలర్ల పెట్టుబడి పెడుతోంది. అందులో తామే ఏదో చేసేశామని క్రెడిట్ దక్కించుకునే ప్రయత్నం చేయడమే కాకుండా... మనపై క్రెడిట్ చోరీ అని రాస్తున్నారు. ఇదే కాకుండా... చాలా విషయాల్లో ఇలాగే వ్యవహరిస్తున్నారు. కియాతో సంబంధం లేకున్నా... ఆ పరిశ్రమను కూడా తామే తెచ్చామని గతంలో చెప్పుకున్నారు. ఇప్పుడు మళ్లీ అలాంటి బాగోతమే మొదలు పెట్టారు. భోగాపురం విమానశ్రయానికి 2,500 ఎకరాలు భూ సేకరణ మనమే చేశాం. ఎప్పుడో అయిపోవాల్సిన ప్రాజెక్టును 5 ఏళ్ల పాటు మూలన పడేశారు. మొదటిసారి సివిల్ ఏవియేషన్ యూనివర్సిటీ ఏర్పాటు చేస్తున్నాం. దీన్ని కూడా తమ ఘనతగా చెప్పుకుంటున్నారు. మనం చేసిన పనులకు వాళ్లు క్రెడిట్ చోరీ చేస్తూ... తిరిగి మన పైనే క్రెడిట్ చోరీ అని దుష్ప్రచారం చేస్తున్నారు. క్రెడిట్ చోరీ అని వాళ్లు గింజుకున్నా, సైబరాబాద్, కియా, గూగుల్, భోగాపురం, గ్రీన్ ఎనర్జీ వంటి వన్నీ తెలుగుదేశం పార్టీలో తెచ్చినవే. వాళ్లకు వేరే అంశాల్లో క్రెడిట్ ఉంది... శాండ్, వైన్, మైన్, డ్రగ్స్, గంజాయితో దోపిడీ... ఇదీ వాళ్ల క్రెడిట్. భూములను లాక్కోడవం వాళ్ల క్రెడిట్. ప్రజల ఆస్తులపై వాళ్ల ఫొటోలు వేసుకోవడం వాళ్ల క్రెడిట్. సర్వే రాళ్లపై రూ.700 కోట్లు ఖర్చు చేసి బొమ్మలు వేసుకోవడం వాళ్ల క్రెడిట్. ఉద్యోగులను ఇబ్బందులు పెట్టడం వాళ్ల క్రెడిట్. పిన్నమ్మ తాళు తెంచిన నేరస్తులను కాపాడుతున్న పార్టీని ఏమనాలి.? వారు కూడా మనల్ని విమర్శిస్తున్నారు."అని చంద్రబాబు మండిపడ్డారు.

రాజధాని అమరావతిని స్మశానం, ఏడారి అని మాట్లాడారు. 3 రాజధానుల పేరుతో మూడు ముక్కలాటాడారు. సీఎం ఎక్కడుంటే అదే రాజధాని అంట... ఈయన బెంగళూరులో ఉంటే బెంగళూరు రాజధాని... ఇడుపులపాయలో ఉంటే ఇడుపులపాయ రాజధానా..? పార్టీ నడిపే వ్యక్తి ఇలాగేనా మాట్లాడేది...? 5 ఏళ్ల పాటు రాజధాని అంటే ఏదో చెప్పుకోలేని పరిస్థితి ఉండేది. రాష్ట్ర ప్రజలు చాలా అవమానాలకు గురయ్యారు. 3 రాజధానులు అని చెప్పారు... 3 ప్రాంతాల్లో కూడా ఎన్డీయే అభ్యర్థులు అఖండ మెజారిటీతో గెలిచారు. ఏపీ రాజధాని అమరావతే అని గర్వంగా, కాలర్ ఎగరేసి చెప్పుకుందాం. దేవతల రాజధాని అమరావతి... ప్రజా రాజధాని అమరావతి. అన్ని ప్రాంతాలను అభివద్ధి చేస్తాం. విశాఖను నెంబర్ వన్ సిటీ చేస్తాం. తిరుపతి మెగా సిటీగా అవతరిస్తుంది. సోషల్ మీడియాలో వ్యక్తిత్వ హనానికి పాల్పడితే పట్టుకొచ్చి బట్టలూడదీస్తాం. తప్పు చేస్తే వదిలిపెట్టం...మంచి చేస్తే ఎవరి జోలికి రాను. రాజకీయ ముసుగులో ఘోరాలు చేస్తే ఊరుకోను."అని సీఎం చంద్రబాబు హెచ్చరించారు. ఉమ్మడి రాష్ట్రంగా ఉన్నప్పుడే ఫ్యాక్షన్‌రాజకీయాలను టీడీపీ అంతం చేసింది. రాష్ట్రాన్ని మావోయిస్టులు ఇబ్బందులు పెట్టాలని చూస్తే రాజీ లేకుండా పని చేశాం. నాపై దాడి చేసినా భయపడ లేదు... వెనకాడలేదు. రౌడీలు రోడ్డు మీదకు వస్తే రాష్ట్రంలో చోటు లేదని చెప్పాం. మత సామరస్యాన్ని కాపాడాం. మత విద్వేషాలు లేకుండా చేశాం. ఇప్పుడు రాష్ట్రంలో కొంతమంది పొలిటికల్ రౌడీలు తయారయ్యారు. నేరస్తులే రాజకీయ పార్టీలు నడుపుతున్నారు. బాబాయిని చంపి రాజకీయం చేసినట్టు... రాష్ట్రంలో నేరాలు చేయాలని చూస్తున్నారు. ప్రజలు ఒకసారే మోసపోతారు. ఇక్కడున్నది ఎన్డీయే ప్రభుత్వం...నడిపించేది సీబీఎన్. పల్నాడులో మొన్న ఒక గొడవ జరిగితే అక్కడ రెచ్చగొడతున్నారు. గిల్లిగజ్జాలు పెట్టుకుంటే మర్యాదగా ఉండదు. నా దగ్గర తోక తిప్పలేరు. సీమలో ముఠాలను అంతం చేసిన పార్టీ టీడీపీ. పల్నాడులో కూడా పూర్తి ప్రక్షాళన చేసి హింస లేని శాంతియుత ప్రాంతంగా మార్చుతాం. నేను గతంలో పల్నాడు ప్రాంతానికి వెళ్తుంటే నా ఇంటి గేటుకు తాళ్లుకట్టి గేట్లు మూశారు. ఆ తాళ్లే వారికి రాజకీయంగా ఉరితాళ్లు అవుతాయని చెప్పా. ఇప్పుడు అలాగే జరిగింది. కక్షతీర్చుకోవడానికి రాజకీయాల్లోకి రాలేదు. తెలుగుజాతిని బాగు చేయడానికి వచ్చాను. నాడు ఎన్టీఆర్, నేడు నాది ఒకటే లక్ష్యం. తప్పుడు రాజకీయాలు కాదు.. ప్రజా రాజకీయాలు చేయాలి అని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు.

## అధికారం కోసం జగన్ హత్య, శవ రాజకీయాలు

-మొదటిపేజీ తరువాయి

బీసీ నేత లాలం బంగారయ్యను అతి కిరాతికంగా హత్య చేశారన్నారు. దాడులకు, హత్యలకు పాల్పడేవారిని ఉక్కుపాదంతో అణిచివేస్తామని మంత్రి హెచ్చరించారు. ఆదివారం పెనుకొండలోని క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మంత్రి సవిత మాట్లాడారు. అధికారం కోల్పోవడంతో జగన్ మతిభ్రమించిందన్నారు. కూటమి ప్రభుత్వంలో జరుగుతున్న అభివద్ధిని, సంక్షేమాన్ని, ప్రజలు ఆనందోత్సవాలతో సంక్రాంతి జరుపుకోవడాన్ని చూసి ఓర్వలేకపోతున్నాడన్నారు. హత్య రాజకీయాలకు, శవ రాజకీయాలకు తెర లేపి, వైసీపీ గూండాలతో రాష్ట్రంలో అలజడులు సష్టించడానికి కుట్ర పన్నాడని జగన్ పై మంత్రి సవిత తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేశారు. జగన్ ఎన్ని కుట్రలు పన్నినా, రప్పా... రప్పా...అని బెదిరించినా రాష్ట్రంలో అభివద్ధిని, సంక్షేమాన్ని మరింత పరుగులు పెట్టిస్తామని మంత్రి సవిత స్పష్టంచేశారు. పల్నాడు జిల్లా మాచవరం మండలం పిన్నెలి గ్రామంలో ఇద్దరు దళిత యువకులు కత్తులతో ఘర్షణ జరిగి ఒక వ్యక్తి మతి చెందాడని మంత్రి సవిత తెలిపారు. ఈ ఘటన బాధాకరమన్నారు. ఈ ఘటనపై జగన్ శవ రాజకీయాలకు పాల్పడుతున్నారన్నారు. వైసీపీ హయాంలో రాష్ట్రంలోనూ, పల్నాడు జిల్లాలోనూ రక్తం ఏరులై పారిందన్నారు. ఎందరో ఎస్సీలను, బీసీలను, టీడీపీ నాయకులను హత్య చేశారన్నారు. బీసీలైన అమర్నాథ్ గౌడ్, తోట చంద్రయ్య హత్య చేయడంతో పాటు మాస్క్ అడిగిన పాపానికి దళిత వైద్యులు సుధాకర్ పై పిచ్చోడు ముద్ర వేసి ఏవిధంగా ప్రాణం తీసుకునే ఏవిధంగా వేధించారో ప్రజలందరికీ తెలుసన్నారు. దళిత డ్రైవర్ ను చంపిన డోర్ డెలివరీ చేసిన ఘటనలను ఎవరూ మరిచిపోలేదన్నారు. రప్పా...రప్పా... నరుకుతామంటూ జగన్ సహా వైసీపీ పెద్దలు బహిరంగంగానే అంటుండడంతో ఆ పార్టీ గూండాలు రెచ్చిపోతున్నారు. తుని నియోజక వర్గం కోటనందూరు మండలం అల్లిపూడి గ్రామానికి చెందిన టీడీపీ నాయకుడు, బీసీ నేత లాలం బంగారయ్యను అతి కిరాతకంగా హత్య చేశారన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న అలజడులు, దాడులు, హత్యలకు రప్పా...రప్పా... అంటే తప్పేంటి అంటూ జగన్ చేసిన వ్యాఖ్యలే పరోక్షంగా కారణమయ్యాయన్నారు. దాడులకు, హత్యలకు పాల్పడేవారిని ఉక్కుపాదంతో అణిచివేస్తామని మంత్రి హెచ్చరించారు.

## అమ్ముడుపోయిన 'కోటరీల' మధ్య 'బందీలుగా' ఉన్న నాయకులారా ఆలోచించుకోండి

-మొదటిపేజీ తరువాయి

పోవటమే కదా" అని ట్వీట్ చేశారు. ఈ ఉదంతాన్ని ఉదాహరణగా చూపుతూ, "అమ్ముడు పోయిన కోటరీల మధ్య బందీలుగా ఉన్న ఓ ప్రజా నాయకులారా ఆలోచించుకోండి. భవిష్యత్తులో ఇక్కడ మీకూ ఏం జరగబోతోందో ఇప్పటికైనా గుర్తించండి!" అని ఆయన తన పోస్టులో ఘాటుగా



హెచ్చరించారు. ప్రస్తుత రాజకీయ పరిణామాల నేపథ్యంలో విజయసాయిరెడ్డి చేసిన ఈ వ్యాఖ్యలు రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి. విజయసాయిరెడ్డి గతంలో పార్టీకి రాజీనామా చేసే సమయంలో, జగన్ పై విమర్శలు చేయడం తెలిసిందే. జగన్ చుట్టూ ఉన్న కోటరీ ఆయనను తప్పుదారి పట్టిస్తోందని ఆరోపించారు. ఈ క్రమంలో, వెనెజువెలా ఉదంతాన్ని ప్రస్తావిస్తూ, విజయసాయిరెడ్డి "కోటరీ" అంటూ ట్వీట్ చేయడం ప్రాధాన్యత సంతరించుకుంది.

# శ్రీ నందమూరి తారక రామారావు గారి వర్ధంతివేడుకలు





**ప్రజాజ్యోతిన్యూస్ సాలూరు :** నటసార్వాభౌమా, నటకిరీట, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రివర్యులు శ్రీ నందమూరి తారక రామారావు గారి వర్ధంతి సందర్భంగా రాష్ట్ర స్త్రీ శిశు సంక్షేమ శాఖ గిరిజన సంక్షేమ శాఖ మాత్యులు గౌరవనీయులు శ్రీమతి గుమ్మడి సంధ్యారాణి మేడం గారి ఆదేశాలతో పాచిపెంట మండల కేంద్రంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గూడెపు యుగంధర్ ఆధ్వర్యంలో వర్ధంతి వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించడం జరిగింది. వర్ధంతి వేడుకలలో అన్న ఎన్టీఆర్ గారికి ఘనంగా నివాళు లర్పించడం జరిగింది. నివాళుల కార్యక్రమం అనంతరం పేదలకు వస్త్రాలు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి విచ్చేసిన మండలములోని ఉన్న వివిధ కేడర్లో ఉన్న తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అందరికి పేరుపేరునా ధన్యవాదములు



**చెరుకుపల్లి (ప్రజా జ్యోతి) :** పేదల పెన్నిధి, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, కిలో బియ్యం రెండు రూపాయలకే అందించిన మహానుభావుడు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు అని నీటి సంఘాల చైర్మన్ ఎం ఆర్ కే మూర్తి అన్నారు. స్థానిక పార్టీ కార్యాలయంలో ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలలు వేసి పలువురు నాయకులు నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో డివి రాంబాబు, టిడిపి టౌన్ అధ్యక్షుడు సొంటి సుబ్బయ్య, నాయకులు కందుల వెంకటేశ్వరరావు, విశ్వం శెట్టి శ్రీనివాసరావు, మల్లాది రామకృష్ణ, పెద్దపల్లి లీలా కృష్ణ, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## ఎన్టీఆర్ గారి చిత్రపటానికి నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే జితేంద్ర గౌడ్




**గుంతకల్లు జనవరి 18 (ప్రజా జ్యోతి):** తెలుగు జాతి ఆత్మగౌరవ ప్రతీక,తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ నందమూరి తారక రామారావు వర్ధంతి సందర్భంగా గుంతకల్లు మాజీ శాసనసభ్యులు, తెదేపా రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆర్. జితేంద్ర గౌడ్ క్యాంపు కార్యాలయంలో ఆర్. జితేందర్ గౌడ్ మరియు యువనేత పవన్ గౌడ్ పలువురు తెదేపా నేతలతో కలిసి ఎన్టీఆర్ చిత్రపటానికి పూల మాలలు వేసి ఘన నివాళు లర్పించారు.ఈ సందర్భంగా జితేంద్ర గౌడ్ గారు మాట్లాడుతు రాజకీయాల్లో మహిళలకు పెద్దపీట వేసి, ఆస్తిలో సమాన హక్కు కల్పించిన వ్యక్తి ఎన్టీఆర్, పేదవాడి ఆకలి తీర్చడమే ధ్యేయంగా కిలో రెండు రూపాయలకు బియ్యం, గుడిసెలో ఉన్న వారికీ పక్కా గృహాలు, ప్రజల వద్దకే పాలనా ఆయన సాగించిన సంక్షేమ పాలన నేటికీ మనందరికీ స్ఫూర్తిదాయకం. తెలుగు జాతి ఉన్నంత కాలం అన్నగారి కీర్తి అజరామరం. ఆ మహనీయుని ఆశయ సాధనలో ముందు కు సాగుదామన్నారు. ఈ కార్యక్రమం లో పలువురు ముఖ్య తెదేపా నేతలు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## తెలుగుదనానికి ప్రతిరూపం ఎన్టీఆర్

### మన్నె సుబ్బారెడ్డి



**డోన్ ప్రజాజ్యోతి :** ఎన్టీఆర్ అనేది ఒక పేరు కాదు ప్రభంజనం అదొక సంచలనం మని ఏపీ రాష్ట్ర సీడ్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ధర్మవరం మన్నే సుబ్బారెడ్డి స్మరించుకున్నకు రు. తెలుగువాడి విశ్వరూపం ఎన్టీఆర్ అని కొనియాడారు. సామాజిక న్యాయం, ప్రజా సంక్షేమం అనే సిద్ధాంతాలపై తెలుగుదేశం పార్టీ నిర్మిత మైందని తెలుగు జాతికి కీర్తి కిరీటం,ఆంధ్ర రాజకీయాలలో పెను సంచలనం,పేదోడి గుండెల్లో దైవం,నిలువెత్తు నాయకత్వానికి నిదర్శనం నందమూరి తారక రామారావు 30వ "వర్ధంతి" సందర్భంగా డోన్ పట్టణంలోఅబశ్రీశ్రీ ఎమ్మెస్సార్ ఆఫీస్ నందు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సీడ్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ధర్మవరం మన్నె సుబ్బారెడ్డి, కూటమి నాయకులు, కార్యకర్తలతో కలిసి నందమూరి తారక రామారావు విగ్రహమునకు పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ నివాళి కార్యక్రమంలో మాజీ ఎంపిపి ఆర్.ఈ.రాఘవేంద్ర , సీనియర్ టిడిపి నాయకులు చాటకొండ శ్రీనివాసులు, టిడిపి నాయకులు చక్రపాణి గౌడ్, టిడిపి నాయకులు సిటి కేబుల్ కిరణ్, వై.హనుమంతరెడ్డి, సీనియర్ టిడిపి నాయకులు ఉంగరానిగుండ్ల మద్దయ్య , కూటమి నాయకులు, కార్యకర్తలు మరియు నందమూరి అభిమానులు పాల్గొన్నారు.

# జిన్నూరులో ఘనంగా టీడీపీ వ్యవస్థాపకులు యన్ టి అర్ వర్ధంతి.

**పాలకొల్లు. ప్రజా జ్యోతి రిపోర్టర్ కొట్టి రామం.జనవరి18 :.** తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు వర్ధంతిని పురస్కరించుకుని పాలకొల్లు నియోజకవర్గంలోని జిన్నూరు లో గ్రామ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో సచివాలయంలోని ఆవరణలోని ఎన్టీఆర్ విగ్రహం వద్ద ఎన్టీఆర్ వర్ధంతిని ఘనంగా జరిపారు. టిడిపి అధ్యక్షులు పెన్మత్స కాశీ రాజు మాజీ సర్పంచ్ పాలవలస తులసీ రావు ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు జిన్నూరు సొసైటీ అధ్యక్షులు దేవళ్ల ప్రసాద్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ స్థాపించిన తొమ్మిది నెలల లోనే అత్యధిక మెజార్టీతో అధికారం చేపట్టి రాష్ట్ర రాజకీయ చరిత్రను తిరగరాసిన ఘనత ఎన్టీఆర్ దేనన్నారు.పాలవలస తులసీ రావు మాట్లాడుతూ ఎన్టీఆర్ నాడు చేపట్టిన సంస్కరణలు, సంక్షేమ పథకాలు ఎన్నో నేటికి కొనసాగుతున్నాయని అవి ఎన్టీఆర్ ఘనతకు నిదర్శనమని అన్నారు నియోజకవర్గ వైస్ డిసి దేవళ్ల శ్రీరామ కోటి మోహన్ స్థానిక టీడీపీ నాయకులు వల్లూరి ధనంజయ ఎలకల శ్రీనివాస్ గుబ్బల శ్రీరామ్ చొప్పల శ్రీనివాస్ గిరికి గోపాలకృష్ణ గుడాల శ్రీనివాస్ రెడ్డి ఆనంద్ కలిశేట్టి శంకర, పాలవలస ఆంజనేయులు ఇ. సురేష్ ఆచంట సాయిరామ్మంతెన ఏడుకొండలు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



# నందమూరి తారక రామారావుకు ఘన నివాళి

**ముమ్మిడివరం ప్రజాజ్యోతి :** డా. బి. ఆర్. అంభేద్కర్ కోనసీమ జిల్లా, ముమ్మిడివరం తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అద్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారకరా మారావు 30 వర్ధంతిని పురష్కరించుకుని ముమ్మిడివరం లో నిలువెత్తు ఎన్టీఆర్ విగ్రహనికి పూలమాలలు వేసి ముమ్మిడివరం ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ దాట్ల సుబ్బరాజు నివాళులర్పించారు ఎమ్మెల్యే దాట్ల బుచ్చిబాబు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ స్థాపనతోనే రాజకీయలలో సమూలపార్పులు జరిగాయని, అట్టడుగు వర్గాలు అనేక మంది నేడు రాజకీయంగా ఉన్నత స్థానాల్లో ఉన్నారంటే అది ఎన్టీఆర్ వేసిన బాటే అన్నారు.నేడు తెలుగుదేశం పార్టీ ఇంత బలంగా ఉందంటే ఎన్టీఆర్ ఆశయాలను నేటికీ కొనసాగిస్తూ, చంద్రబాబు నేతృత్వంలో కొనసాగుతున్న కృషే కారణమని విప్ సుబ్బరాజు పెర్కొన్నారు..ఈ కార్యక్రమం లో టిడిపి జిల్లా అధ్యక్షులు గుత్తుల సాయి, మాజీ ఎంఎల్ఎ చెల్లి వివేకానంద, రాష్ట్ర ఎస్సీ కార్పోరేషన్ డైరెక్టర్ చెల్లి అశోక్, సాగిరాజు సూరిబాబు రాజు, గొలకోటి దొరబాబు, గుద్దటి జమ్మి,అర్దాని శ్రీను, కట్టా సత్తిబాబు, తాడి నరసింహా రావు, పొద్దోకు నారాయణరా వు, దొమ్మేటి రమణ కుమార్ , కాకర్ల రాజేష్ ,ములపర్తి బాల కృష్ణ, కడలి నాగు, అడబాల సతీష్ , యాల్ల ఉదయ్ ,దాట్ల బాబు, విళ్ల వీరాస్వామి నాయి డు, గొల్లపల్లి ధర్మారావు, చి క్కాల అంజిబాబు, గొల్లపల్లి గో పి, గుఱ్ఱాల రాంబాబు, తాడి జానకిరామ్ , నీతిపూడి వం శీ,గోదాసి గణేష్, జ్యోతి బాబు,కాకి మాణిక్యం, నిమ్మకాయల విష్, మెండి కమల ,బొక్కా రుక్మిణి, వాసంశెట్టి అమ్మాజీ, బద్రి రమ, కుడుపూడి మల్లేశ్వరి, ప్రసన్న, రెడ్డి శ్రీను, దాసు, నూకరాజు,శ్రీను, జేడి,లతో పాటు టిడిపి,జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు..



# ఎన్టీఆర్ ఆశయాలను కొనసాగించడమే నిజమైన నివాళి

### ఎమ్మెల్యే నరేంద్ర వర్మ రాజు

**బాపట్ల జనవరి 18 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి) :** బాపట్ల పట్టణంలోని నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, విశ్వవిఖ్యాత నటసార్వభౌముడు, పద్మశ్రీ డా. నందమూరి తారక రామారావు వర్ధంతి సందర్భంగా బాపట్ల తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా బాపట్ల నియోజకవర్గ శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ, తెలుగు జాతి ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటిన మహానాయకుడు ఎన్టీఆర్ అని కొనియాడారు. రాజకీయాల్లోకి వచ్చి తక్కువ కాలంలోనే ప్రజల మద్దతుతో అధికారాన్ని సాధించి, పేదల సంక్షేమం, మహిళల గౌరవం, రైతుల అభ్యున్నతి కోసం అనేక చారిత్రక నిర్ణయాలు తీసుకున్నారని తెలిపారు. ఎన్టీఆర్ ఆశయాలు, సిద్ధాంతాలు నేటికీ ప్రతి తెలుగుదేశం కార్యకర్తకు మార్గదర్శకమని తెలిపారు.పేదలకోసం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు, తెలుగు భాషకు ఆయన అందించిన గౌరవం మరువలేనివని పేర్కొన్నారు. ఎన్టీఆర్ చూపిన బాటలో నడుచుకుంటూ ప్రజల సమస్యల పరిష్కారానికి అంకితభావంతో పనిచేయడమే ఆయ నకు నిజమైన నివాళి అని ఎమ్మెల్యే తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగు దేశం పార్టీ నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఎన్టీఆర్‌కు ఘనంగా నివాళు లర్పించారు.పార్టీకార్యాల యం ఎన్టీఆర్చిత్రాలతో,జెండాలతోశోభిల్లింది.కార్యక్రమంచివర్లో ఎ న్టీఆర్సేవలనుస్మరిస్తూనాయకులుజయజయధ్వానాలు చేశారు.



# రెడ్డి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా యోగి వేమన జయంతి



**గుంతకల్లు జనవరి 18 (ప్రజా జ్యోతి):** జీవిత సత్యాలను పద్యాల రూపంలో అందించిన మహోన్నత యోగి వేమన జయంతి ని గుంతకల్లు రెడ్డి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో పట్టణంలోని ఆర్టీసీ బస్టాండు సర్కిల్ లో ఉన్న యోగి వేమన్న విగ్రహానికి రెడ్డి సంక్షేమ సంఘం నాయకులు పూలమాలలు వేసి ఘనంగా ఆయన జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమా నికి ముఖ్య అతిథిగా గుంతక ల్లు నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి అల్లుడు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ గుంతకల్లు నియోజక వర్గం యువనేత సిబి. మంజునాథ్ రెడ్డి హాజరై మాట్లాడుతూ యోగి వేమన ఎన్నో భోగభాగ్యాలు అనుభ వించి, అవి ఏవి జీవిత సత్యాలు కాదని,తన రచనల ద్వారా ప్రపంచానికి చాటిచెప్పి న గొప్ప వ్యక్తిత్వం కలిగిన వేమన్న తెలుగు తత్వవేత్త, కవిగా ఆయన కవితలు తెలుగులో సరళమైన భాష, స్థానిక యాసలను ఉపయోగిం చడం ద్వారా ప్రతి ఒక్కరికి దగ్గర అయ్యారన్నారు అని తెలిపారు. అనంతరం వేమన్న విగ్రహం నుండి వైయస్సార్ రాజశేఖర్ రెడ్డి ర్యాలీ మ నిర్వహించి వైయస్ రాజశేఖర్ రెడ్డికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పిం చారు. ఈ కార్యక్రమంలో గుంతకల్లు రెడ్డి సంక్షేమ సంఘం కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# ఫిర్యాదులపై ఆలస్యం ఎందుకో?



జమ్మలమడుగులో ఫుట్ వేర్ షాపు యాజమాన్యాలు విచ్చల విడిగా అధిక ధరలకు వస్తువులను అమ్మకాలు చేస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. అమ్మకపు రసీదులు ఇవ్వమని కొనుగోలు దారులు అడిగినా +టాతో కూడిన రసీదులు ఇవ్వకుండా చిత్తు కాగితాలపై అధిక ధరలను చూపి రసీదులుగా ఇస్తున్నారు. దీనిపై పలువురు కమర్షియల్ టాక్స్ ఆఫీసులో ఫిర్యాదు చేసినా అధికారులలో చలనం లేదంటూ ఫిర్యాదుదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# తెలుగు జాతి ఆత్మగౌరవం ఎన్టీఆర్

### .ఎన్టీఆర్ కు ఘన నివాళులర్పించిన సొసైటీ అధ్యక్షుడు నామా కొండబాబు



**తాళ్లపూడి, జనవరి 18, ప్రజాజ్యోతి న్యూస్ :** సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్ళు అనే సిద్దాంతంతో ముందుకు సాగిన ఏకైక నాయకుడు స్వర్గీయ నందమూరి తారకరామారావు అని సొసైటీ అధ్యక్షుడు నామా వెంకట సుబ్బారావు (కొండబాబు) కొనియాడారు తాడిపూడి గ్రామంలో పార్టీ నాయకులు అభిమానులతో కలిసి ఎన్టీఆర్ 30వ వర్ధంతి సందర్భంగా గ్రామంలో ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా కొండబాబు మాట్లాడుతూ వన్నె తగ్గని కీర్తి, జనం మరవని ఖ్యాతి స్వర్గీయ నందమూరి తారకరామారావు కి దక్కిందని అన్నారు,తెలుగు జాతి ఆత్మ గౌరవాన్నిప్రపంచపు నలు దిశలా చాటి చెప్పిన ఘనత తెలుగుదేశం పార్టీ స్థాపించిన అతి తక్కువ సమయంలోనే పార్టీని అధికారంలోకి తీసుకొచ్చిన ఘనత ఎన్టీఆర్ సొంతం అన్నారు .ఈ కార్యక్రమంలో తిరుమలశెట్టి సత్యనారాయణ, చింతపల్లి బుజ్జియ్య,వీరిశెట్టిరాంబాబు ,మల్నీడిచిట్టిదొర, యండపల్లి శేఖర్,తిరుమలశెట్టి అయ్యప్ప, తెలగంశెట్టిపోసిబాబు,పోలుమాటి ప్రసాద్ తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు

# తెలుగువారి ఆరాధ్య దైవం ఎన్టీఆర్

### ఎన్టీఆర్ కు ఘన నివాళులర్పించిన యన్ పి ఆర్



**తాళ్లపూడి, జనవరి 18, ప్రజాజ్యోతి న్యూస్ :** తెలుగు వారి ఘనతను ప్రపంచానికి చాటి చెప్పిన మహనీయుడు, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, తెలుగు వారి గుండెల్లో ఆరాధ్య దైవంగా నిలిచిన మహా నుభావుడు అన్న స్వర్గీయ నందమూరి తారక రామారావు అని రాజమండ్రి పార్లమెంట్ అధికార ప్రతినిధి నామన పరామేశ్వరరావు అన్నారు. ఎన్టీఆర్ 30 వ వర్ధంతి సందర్భంగా తాళ్లపూడిలో తెలుగుదేశం పార్టీ నాయకుల తో కలిసి ఆదివారం ఘన నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు సిద్దా దుర్గాప్రసాద్, తాళ్లపూడి మండలం తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి వుడతా వీరేంద్ర, టిడిపి తాళ్లపూడి టౌన్ అధ్యక్షుడు ఉప్పే కేదారేశ్వర రావు, జద్దు శ్రీనివాస్, మైగాపుల సంపతి రావు, రామిశెట్టి గోపాలరావు, యన్ పి ఆర్ యూత్ మరియు పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సామాజిక భవనం ప్రారంభించిన దాత డాక్టర్ మోకా గణపతి రావు





**ముమ్మిడివరం ప్రజాజ్యోతి :** ముమ్మిడివరం. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సామాజిక భవనం దాత డాక్టర్ మోక గణపతి రావు యు.ఎస్.ఎ అయిన చేతుల మీదుగా నూతన భవనాన్ని ప్రారంభించారు. ముమ్మిడివరం మండలం కర్రివానిరేవు గ్రామంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన నూతన భవనం ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి గా విచ్చేసిన భవన నిర్మాణ దాత డాక్టర్ మోక గణపతి రావు మాట్లాడుతూ ఈ భవనం నిర్మించడానికి ప్రధాన కారణం పేద విద్యార్థులు ఉన్నత చదువులు చదవడానికి ఒక ట్యుటోరియల్ సెంటర్ గా ఉపయోగపడాలన్నరు.అలాగే విద్యావంతులై జాతికి మంచి పేరు తీసుకురావాలని, ఉన్నతమైన ఆశయాలతో గ్రామం అభివృద్ధి చెందాలని,మేము కూడా కష్టపడి చదువుకొన్న వారమే అన్నారు. ముందుగా డాక్టర్ మాకా గణపతి రావు ను కర్రి వాని గ్రామ ప్రజలు అంబేద్కర్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ప్రత్యేక వాహనంపై భారీ బైక్ ర్యాలీతో మురమళ్ళ నుండి దుర్గమ్మ గుడి సెంటర్ కు తీసుకువచ్చారు. అక్కడనుండి విద్యార్థినిలు హారతి ఇచ్చి నీలిరంగు శారీలతో ప్రత్యేక ఆకర్షణతో మహిళలు పెద్ద ఎత్తున పూలు చల్లుతూ ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ శిలా విగ్రహానికి డాక్టర్ మోకా పుష్పాంజలి ఘటించారు. కీర్తిశేషులు మోకావీరస్వామి కాసులమ్మ దంపతుల పేరుతో నిర్మించిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సామాజిక నూతన భవనాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా భవన నిర్మాణానికి సహకరించిన గ్రామస్తులను అభినందించారు.అనంతరం అంబేద్కర్ సంక్షేమ సంఘం ఎం. వి. సూర్జం అధ్యక్షతన జరిగిన బహిరంగ సభలో ముఖ్యఅతిథిగా డాక్టర్ మోకా గణపతి రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు వక్తులు మాట్లాడుతూ డాక్టర్ మోక గణపతి రావు విద్యకు ఆయన ఇచ్చే ప్రాధాన్యతను కొనియాడారు. ఈ సందర్భంగా నూతన భవన నిర్మాణానికి కృషి చేసిన వారి కుటుంబ సభ్యురాలు కాశి ముని కుమారి మాట్లాడుతూ డాక్టర్ గణపతి రావు సేవలను గుర్తు చేశారు. ముమ్మిడివరంలో డాక్టర్ మోకా గణపతి రావు ప్రభుత్వ జూనియర్ కళాశాల నిర్మాణం, పేద విద్యార్థులకు స్కాలర్షిప్లు, యూనిఫారంలు అందించడం, స్వగ్రామంలో అంబేద్కర్ సామాజిక భవనం నిర్మించడం పేద విద్యార్థుల అభ్యున్నతి కోసం చేస్తున్న కృషిని అభినందించారు. కొత్తలంక గ్రామంలో జడ్పీ హైస్కూల్ పై అదనపు భవనం నిర్మించడం జరిగిందని, అలాగే గ్రామంలో పేద విద్యార్థులకు స్కాలర్షిప్లు ఇచ్చారన్నారు. ఇటువంటి వ్యక్తి మనకు ఆదర్శం కావాలన్నారు. కర్రి వాని రేవు సర్పంచ్ కాశి భాగ్యలక్ష్మి జగపతిరావు మాట్లాడుతూ అంబేద్కర్ ఆలోచన విధానంతో విద్యకు ప్రాధాన్యత ఇస్తున్న అమెరికా డాక్టర్ మోకా గణపతి రావు ప్రజల గుండెల్లో స్థిర స్థాయిగా నిలిచిపోతారన్నారు. ఆయన జన్మించిన గ్రామానికి తాను సర్పంచిగా పనిచేయడం ఎంతో గర్వంగా ఉందన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సంక్షేమ సంఘం, గ్రామపెద్దలు, యూత్ అంబేద్కర్ సామాజిక భవనం దాత గణపతి రావు ను గజమాలవేసి మెమెంటో, సన్మాన పత్రం ఇచ్చి దుశాలులతో ఘనంగా సన్మానించారు. అనంతరం స్థానిక అగ్నికుల క్షత్రియ సొసైటీ నాయకులు డాక్టర్ మోకా గణపతి రావు ను ఘనంగా సన్మానించారు. అనంతరం డాక్టర్ మోకా కుటుంబ సభ్యులు, ఎంజీఆర్ కళాశాల ప్రిన్సిపాల్ లక్ష్మీ ప్రశాంతి, అధ్యాపకులు, కొత్తలంక హై స్కూల్ ఎస్ఎంఎస్ కమిటీ చైర్మన్ తో పాటు సిబ్బంది డాక్టర్ గణపతిరావుకు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాశి ఘన సత్యనారాయణ, పిడిఎస్ యు రాష్ట్ర నాయకులు ఎం. రామకృష్ణ, మాజీ సర్పంచ్ చింతా నాగమణిందర్రావు, కర్రివాన్రేవు గ్రామ ఉపసర్పంచ్ అల్లం నాగేశ్వరరావు, విశ్రాంత ఎస్సై వాకపల్లి మురహరరావు, విశ్రాంత రైల్వే ఉద్యోగి వి.శ్రీహర్రావు, మోకా లక్ష్మణస్వామి, అంబేద్కర్ సంక్షేమ సంఘం ప్రెసిడెంట్ వాకపల్లి రామకృష్ణ, మోకా సంజీవయ్య, మోర్త శ్రీ వెంకటరమణ,దాసరి సత్యనారాయణ, బూసి సింహాద్రి, కాశి మురళి,మోర్త వెంకటనారాయణ, బొంతు వెంకటేష్, ఎన్. పరమాత్మ, ఎం సతీష్ కుమార్, చెల్లి సత్యనారాయణ, బొంతు ఏడుకొండలు, అయితా బత్తుల ధర్మారావు, మోర్త అప్పారావు,కర్రి వానిరేవు మత్స్యకార సంఘం నాయకులు కర్రీ సత్యనారాయణ, ఓలేటి బంగాళరాజు, కాలాడి ప్రసాద్, కర్రీ కృష్ణ, మల్లాడి గోవిందరాజులు, తో పాటు అధిక సంఖ్యలో విద్యార్థినీ విద్యార్థులు, మహిళలు పాల్గొన్నారు.

# ప్రజల గుండెల్లో చిరస్మరణీయుడు ఎన్టీఆర్...!!



## ఎమ్మెల్యే వసంత...!!!

**జి.కొండూరు:(జనవరి 18,ప్రజా జ్యోతి బ్యూరో బి.నాగేశ్వరరావు జి.కొండూరు) :** ఎన్టీఆర్ జిల్లా మైలవరం నియోజకవర్గం ఎమ్మెల్యే వసంత ఆదివారం తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు అన్న నందమూరి తారక రామారావు 30వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వసంత మాట్లాడుతూ తెలుగు ప్రజల గుండె చప్పుడు అన్న ఎన్టీఆర్ అన్నారు.అలాగే మరణం లేని కారణ జన్ముడు అన్న ఎన్టీఆర్ అని పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీ రాజకీయ నేతల కర్మాగారం అన్నారు. కిలో రెండు రూపాయల బియ్యం, సామాజిక భద్రతా పింఛన్లు, పక్కా ఇళ్ల నిర్మాణం, రైతుకు విద్యుత్, మండల వ్యవస్థతో స్థానిక స్వపరిపాలన, ఆడబిడ్డలకు ఆస్తిలో హక్కు, రాయలసీమకు సాగు, తాగునీటి ప్రాజెక్టులు లాంటి అనితరసాధ్యమైన సంక్షేమ అభివృద్ధి పథకాలతో చరిత్ర గతిని మార్చిన ఆ మహనీయుని సేవలు మనకు ఆదర్శమని ఎమ్మెల్యే వసంత తెలిపారు.అన్న ఎన్టీఆర్ ఆశయాలు సాధిస్తామన్నారు. ప్రతిఒక్కరికీ ఎన్టీఆర్ ఆదర్శనీయుడన్నారు. జోహార్ అన్న ఎన్టీఆర్ అంటూ నినదించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, ముస్లిం, మైనార్టీల అభ్యున్నతికి, సంక్షేమానికి పెద్దపీట



వేసింది తెలుగుదేశం పార్టీ అన్నారు. ఎన్టీఆర్ గారి అడుగుజాడల్లో నడుస్తూ అన్నగారి ఆశయాల సాధనకు సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ కృషి చేస్తున్నారన్నారు.ఈ సందర్భంగా నే ఎమ్మెల్యే వసంత ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.అలాగే నియోజకవర్గంలోని టీడీపీ కుటుంబ సభ్యులతో మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయానికి తరలివెళ్లారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, ఎన్టీఆర్ అభిమానులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

**!!!!గుంటుపల్లిలో అన్న ఎన్టీఆర్ వర్ధంతి...!!**

ఇబ్రహీంపట్నం మండలంలోని గుంటుపల్లిలో అన్న ఎన్టీఆర్ గారి 30వ వర్ధంతిని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ విగ్రహానికి ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆయన చేసిన సేవలను స్మరించారు. మహిళలకు చీరలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు తెలుగుదేశం పార్టీ స్థాపించిన తొమ్మిది మాసాల్లోనే అధికారంలోకి తెచ్చి రాజకీయాలకు సరికొత్త భాష్యం చెప్పిన గొప్ప దార్శనికుడు అన్న ఎన్టీఆర్ పేర్కొన్నారు.అలాగే బీసీలకు మొట్టమొదటిసారి స్థానిక సంస్థల్లో రిజర్వేషన్ పెట్టిన మహెూన్నత నేత అన్న ఎన్టీఆర్ గారు. రాయలసీమకు తాగునీరు, సాగునీరు అందించిన భగీరథుడు అన్న ఎన్టీఆర్. పేదలకు పట్టెడన్నం పెట్టాలనే దృఢమైన సంకల్పంతో కిలో రెండు రూపాయలకు బియ్యం పథకం ప్రవేశపెట్టారన్నారు.ఇదే స్ఫూర్తితో నేడు సీఎం చంద్రబాబు పరిపాలన కొనసాగిస్తున్నారు. తాతగారి ఆశయాలకు అనుగుణంగా మంత్రి వర్యులు నారా లోకేష్ విప్లవాత్మక నిర్ణయాలతో పేదలకు మంచి చేస్తున్నారు. కార్యకర్తల సంక్షేమానికి తొలి ప్రాధాన్యత ఇస్తున్నారు. ఏపీలో



సీఎం చంద్రబాబు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం అభివృద్ధితో పాటు పేదల సంక్షేమానికి పెద్దపీట వేస్తోంది. సూపర్ సిక్స్ పథకాలు అమలుతో పేదలు సంతోషంగా వున్నారు. అమరావతి రాజధాని నిర్మాణం, పోలవరం పనుల్లో పురోగతి, పరిశ్రమల ఏర్పాటుతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం దేశంలోనే నెంబరు వన్ గా ఎదుగుతోంది." అని ఎమ్మెల్యే కృష్ణప్రసాదు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు, కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

**!కొండపల్లిలో ఘనంగా అన్న ఎన్టీఆర్ గారి 30వ వర్ధంతి....!!!**

అనంతరం కొండపల్లిలో ఘనంగా అన్న ఎన్టీఆర్ 30వ వర్ధంతి కార్యక్రమం లో ఎమ్మెల్యే వసంత పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వసంత మాట్లాడుతూ..పేదల అభ్యున్నతికి సంక్షేమ పథకాల అమలుకు ఆద్యుడు అన్న ఎన్టీఆర్ అన్నారు ఈ సందర్భంగానే అన్న ఎన్టీఆర్ విగ్రహానికి ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. తెలుగుదేశం పార్టీ జెండాను ఆవిష్కరించారు.అలాగే తెలుగువారి కీర్తిని ప్రపంచవ్యాప్తంగా స్వర్గీయ అన్న ఎన్టీఆర్ చాటి చెప్పారని అన్నారు. కిలో రెండు రూపాయలకు బియ్యం పథకంతో పేదలకు సంక్షేమ పథకాల అమలుకు అన్న ఎన్టీఆర్ గారు శ్రీకారం చుట్టారన్నారు. వృద్ధులకు, వికలాంగులకు, వితంతువులకు పింఛన్ పథకాల అమలుకు కూడా అన్న ఎన్టీఆర్ గారు బీజం వేశారని అన్నారు. ఆయన ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు దేశంలో ఎన్నో రాష్ట్రాలు అమలు చేశాయన్నారు. బడుగు బలహీన వర్గాలకు రాజ్యాధికారం కోసం కృషి చేశారన్నారు. అటువంటి మహెూన్నత నేత అడుగుజాడల్లో అందరూ నడవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు, కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# రాతనలో ఎన్టీఆర్ తెలుగు తేజోమూర్తికి నివాళులు



**తుగ్గలి జనవరి 18 (ప్రజా జ్యోతి) :** తుగ్గలి మండల పరిధిలోని రాతన గ్రామం లో ఎన్టీఆర్ 30వ వర్ధంతి సందర్భంగా ఎమ్మెల్యే కె,ఈ శ్యాం కుమార్, గ్రంథాలయ చైర్మ న్ తుగ్గలి నాగేంద్ర, రైతు విభాగపు రాష్ట్ర ఉపాధ్యక్షులు పి. మనోహర్ చౌదరి, మాజీ జెడ్పి చైర్మన్ బత్తిని వెంకటరాముడు, సీనియర్ టిడిపి నాయకులు తిమ్మయ్య చౌదరి, గోవిందు రెడ్డి, కృష్ణమూర్తి చౌదరి,ఘనంగా నివాళులు అర్పించారు. ఆదివారం నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే కేఈ శ్యాం కుమార్ పాల్గొని ప్రసంగించారు. ఎన్టీఆర్ మనకు దూరమై 30 ఏళ్లు అవుతున్నా తెలుగు జాతి గుండెల్లో శాశ్వతంగా ఉండే నాయకుడు ఎన్టీఆర్ అని అన్నారు. పార్టీ పెట్టిన 9 నెలల్లోనే అధికారంలోకి వచ్చిన ఏకైక పార్టీ తెలుగుదేశం పార్టీ అని చెప్పారు. సుపరిపాలనకు అర్థం చెప్పిన వ్యక్తి ఎన్టీఆర్ అని పేర్కొన్నారు. సంక్షేమం, అభివృద్ధి, అందరికి న్యాయం ఆయన సిద్ధాంతాలని వివరించారు. గ్రంథాలయ చైర్మన్ తుగ్గలి నాగేంద్ర మాట్లాడుతు'కారణజన్ముడు, యుగ పురుషుడు, పేదల పెన్నిధి, అన్న నందమూరి తారక రామారావు. ఆ మహనీయుడి 30వ వర్ధంతి సందర్భంగా ఘన నివాళి అర్పిస్తున్నాను. సినీ వినీలాకాశంలో ధృవతారగా వెలిగి, రాజకీయ కురుక్షేత్రంలో అజేయుడైన అన్న ఎన్టీఆర్.. తరతరాల చరిత్రను తిరగరాసిన ధీరోదాత్తుడు. తెలుగువారి ఆత్మగౌరవాన్ని ఆకాశమంత ఎత్తులో నిలబెట్టేందుకు పోరాటం చేసిన ఆయన మనందరికీ ప్రాతఃస్మరణీయుడు. కిలో రెండు రూపాయల బియ్యం, సామాజిక భద్రతా పింఛన్లు, పక్కా ఇళ్ల నిర్మాణం, రైతుకు విద్యుత్, మండల వ్యవస్థతో స్థానిక స్వపరిపాలన, ఆడబిడ్డలకు ఆస్తిలో హక్కు, రాయలసీమకు సాగు, తాగునీటి ప్రాజెక్టులు లాంటి అనితరసాధ్యమైన సంక్షేమ అభివృద్ధి పథకాలతో చరిత్ర గతిని మార్చిన ఆ మహనీయుడు మనకు ఆదర్శం. ఆయన వేసిన బాట అనుసరణీయం. మరొక్కమారు ఆయనకు స్మృత్యంజలి ఘటిస్తున్నాను' అని పేర్కొన్నారుఈ కార్యక్రమంలో పార్టీ మండల కన్వీనర్ తిరుపాల్ నాయుడు, ఉపాధ్యక్షులు కొట్టాల వెంకట్రామ చౌదరి, స్థానిక టిడిపి నాయకులు రాతన శ్రీనివాసులు, దేవేంద్ర, రాతన కొత్తూరు కోటేశ్వరరావు, సుంకన్న, వన్నూరప్ప, నగేష్, మండల నాయకులు చంద్రశేఖర్ యాదవ్, శివరాముడు చౌదరి, చెన్నంపల్లి సంజీవ చౌదరి, సోమశేఖర్ గౌడ్, తుగ్గలి వల్లే వెంకటేష్, ఎడవలి తిమ్మప్ప, జొన్నగిరి కృష్ణ, పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ కి ఘన నివాళులు



**బుట్టాయగూడెం జనవరి18(ప్రజాజ్యోతి):-** ఎన్టీఆర్ వర్ధంతిని పురస్కరించుకుని ఆదివారం మండలంలోని కొమ్ముగూడెం సెంటర్ లో గల ఎన్టీఆర్ విగ్రహం వద్ద తెలుగు దేశం పార్టీ నాయకులు ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా బుట్టాయగూడెం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మొగపర్తి సోంబాబు మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు పాలనతో తెలుగు ప్రజల జీవితాల్లో చెరగని ముద్ర వేశారని అన్నారు.అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలోని రోగులకు పండ్లు,రొట్టెలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో తెలుగు దేశం పార్టీ జిల్లా అధికార ప్రతినిధి జారం చాందిని,సీనియర్ నాయకులు గద్దె అబ్బులు,జిసిసి డైరెక్టర్ మడకం కన్నపరాజు, మండలం ఉపాధ్యక్షుడు కెరం వెంకటేశ్వరరావు, మండల ప్రధాన కార్యదర్శి గుండుబోయిన మురళీకృష్ణ, రాష్ట్ర ఎస్టీ సెల్ కార్యదర్శి సున్నం నాగేశ్వరావు,మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు కప్పల నాగేశ్వరావు,పసుమర్తి భీమేశ్వరరావు, పల్లోతు నాగబాబు, పల్లోతు రాంబాబు, నల్లజర్ల సత్యనారాయణ,తదితరులు పాల్గొన్నారు.

# కారణజన్ముడు ఎన్టీఆర్

కన్నబాబు

## కరటంపాడు గ్రామంలో ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి



**ఆత్మకూరు జనవరి 18,ప్రజా జ్యోతి ఆర్ సి ఇంచార్జ్:** స్వర్గీయ నందమూరి తారకరామారావు గారి 30వ వర్ధంతి సందర్భంగా ఆదివారం ఆత్మకూరు మండలం కరటంపాడు గ్రామంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు ఏర్పాటు చేసిన ఎన్టీఆర్ వర్ధంతి కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ గూటూరు మురళీకన్నబాబు పాల్గొని ఎన్టీఆర్ విగ్రహానికి గజమాల వేసి ఘనని వాళ్ళు అర్పించారు.ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ సీనియర్ కార్యకర్తలు ఏనుగంటి నాగయ్య చౌదరి, సీతారామయ్య మరియు ఎన్టీఆర్ అభిమాని మెంటా హజరత్ బాబు లను శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. అనంతరం స్థానికంగా ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంను ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి దావా పెంచలరావు, మాజీ ఎంపీటీసీ గార్లపాటి వేణుగోపాల్ నాయుడు, నెల్లూరు పార్లమెంట్ టిడిపి మాజీ అధికార ప్రతినిధి చంద్ర వెంకటసుబ్బానాయుడు, టిడిపి జిల్లా మాజీ కార్యదర్శి వల్లూరు వెంకటరమణారెడ్డి, సోమశిల ఉత్తర కాలువ వైస్ చైర్మన్ పూనుగుంట ధనుంజయ్, మురగళ్ల గ్రామ టీడీపీ నాయకుడు పచ్చా వెంగయ్య, బండారుపల్లి గ్రామ నాయకుడు ఇప్పగుంట పెంచలయ్య,ఎంఆర్పిస్ ఏసుపోగు బాబు, అశ్వినిపురం గ్రామ నాయకుడు గొర్ల రవి, యువత నాయకులు కొండా ఓంకార్, ఎం. ప్రతాప్ రెడ్డి, నారంపేట గ్రామ నాయకుడు తూమాటి వేణు, షేక్ ఖాజా మొహిద్దీన్, మహబూబ్ బాషా, పెంచలయ్య, ఉదయ్, నజీర్, సుబహాని, బాబురావు, జబ్బార్, సుభాని, నజీర్, చెన్నయ్య గౌడ్ , గౌస్ ఖాన్, నరేష్, వెన్నవాడ నాయకుడు పెంచలయ్య, గ్రామ టీడీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మాజీ సైనికుల రాష్ట్ర అధ్యక్షుడు తాండ్రకు శుభాకాంక్షల వెల్లువ




**బాపట్ల జనవరి 18 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి) :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ సైనిక సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు, మాజీ ఎంపీటీసీ సభ్యులు తాండ్ర సాంబశివరావు జన్మదిన వేడుకలు బాపట్ల పట్టణం విజయలక్ష్మి పురంలోని మాజీ సైనికుల అసోసియేషన్ కార్యాలయం ఆవరణలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా వివిధ జిల్లాల నుంచి శుభాకాంక్షలు వెల్లువెత్తడం ఆయన నాయకత్వానికి నిదర్శనమని వక్తలు పేర్కొన్నారు.బాపట్ల అసోసియేషన్ అధ్యక్షులు పుట్టా ఆదిశేషా రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో తాండ్ర సాంబశివరావుకు ఘన స్వాగతం పలికి, సన్మాన కార్యక్రమాలు నిర్వహించారు. సభలో మాట్లాడిన పుట్టా ఆదిశేషా రెడ్డి, నియోజకవర్గస్థాయి నాయకత్వం నుంచి రాష్ట్ర అధ్యక్ష స్థాయికి ఎదిగిన తాండ్ర ప్రస్థానం ఆయన నీతి, నిజాయితీ, పోరాట పటిమకు నిదర్శనమని అన్నారు.బాపట్ల ప్రముఖులు ముప్పిరి రాజశేఖర్ బాబు, రాష్ట్ర కమిటీ గౌరవ సలహాదారు సుంకర శేషగిరి రావు మాట్లాడుతూ, మాజీ సైనికుల సంక్షేమానికి తాండ్ర అందిస్తున్న సేవలను కొనియాడారు. అనంతరం కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.అంతిమంగా తాండ్ర సాంబశివరావు మాట్లాడుతూ, తనపై చూపిన ప్రేమాభిమానాలకు కృతజ్ఞతలు తెలియజేస్తూ, మాజీ సైనికుల సంక్షేమం కోసం ఎల్లప్పుడూ అంకితభావంతో పనిచేస్తానని తెలిపారు. కార్యక్రమంలో అసోసియేషన్ నాయకులు, మాజీ సైనికులు, ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఈనాడు తెలుగుదేశం పార్టీకి నీవే నిత్యం..నీవే సత్యం...!!!

మైలవరం నియోజకవర్గం బీసీ సెల్ అధ్యక్షులు పటాపంచల నరసింహారావు..!



**జి.కొండూరు:(జనవరి 18,ప్రజా జ్యోతి బ్యూరో బి.నాగేశ్వరరావు జి.కొండూరు):** జి.కొండూరు గ్రామానికి చెందిన మైలవరం నియోజకవర్గం బీసీ సెల్ అధ్యక్షులు పటాపంచల నరసింహారావు తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు అన్న నందమూరి తారక రామారావు 30వ వర్ధంతిని పురస్కరించుకొని, పత్రికా ప్రకటన ద్వారా తెలియజేస్తూ...పద్మశ్రీ నందమూరి తారక రాముడు ప్రజారాముడు ఆ చంద్రార్కం ప్రజల హృదయాల గెలిచి నిలిచిన ఒక నిండు పౌర్ణమి చంద్రుడు మన తారక రాముడు ఒక్కడే అన్నారు .ఎందరో పుడుతూ ఉంటారు....పోతూ ఉంటారు...కానీ లేరెవ్వరూ ఈయనకు సాటి రారు అని,రాముడు, కృష్ణుడు,భీముడు,దుర్యోధనుడు,రావణాడు అన్నీ ఆయనే అన్నారు.తెలుగు ప్రజల ఖ్యాతిని ఖండ ఖండాంతరాల లో వ్యాపింప జేసిన మహానటుడు అని నారు పోసి నీరు పోసి మమ్మెలను అందరిని ఆంధ్రులను పౌర్షముతో నిలబెట్టిన ఈ ఆంధ్ర ప్రజలు ఏనాడు నిన్ను మరువదు అన్నారు. ఏన్ని తరాలైనా ఎన్ని యుగాలైనా భూ ప్రపంచం ఉన్నంత కాలము నీ ఖ్యాతి నిలుస్తుందని, ఈనాడు తెలుగుదేశం పార్టీకి నీవే నిత్యం నీవే, సత్యం, ఆధారం నీవే జై ఎన్టీఆర్ జోహార్ ఎన్టీఆర్,అమర్ రహే ఎన్టీఆర్ జై తెలుగుదేశం జై జై తెలుగుదేశం నినాదం తెలిపారు.

# టిడిపి ఆధ్వర్యంలో పేదలకు అన్నదానం.



**ముత్తుకూరు, జనవరి 18( ప్రజా జ్యోతి)** తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం ముత్తుకూరు మండల కేంద్రంలో పేదలకు అన్నదాన కార్యక్రమాన్ని పార్టీ శ్రేణులు చేశారు. తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు వర్ధంతి కార్యక్రమం సందర్భంగా సేవా కార్యక్రమాన్ని ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి సూచన మేరకు నిర్వహించారు. మండల టిడిపి అధ్యక్షుడు నీలం మల్లికార్జున యాదవ్, జనరల్ సెక్రటరీ శ్రీధర్ రెడ్డి, మండల తెలుగు యువత కమిటీ అధ్యక్షుడు రాగాల శివకృష్ణ , పార్టీ అనుబంధ సంఘాలు హాజరు కావడం జరిగింది. అంతకుముందు ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించినారు. వందలాది మంది పేదలకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

# నేడు కలెక్టరేట్‌లో పీజీఆర్ఎస్



**బాపట్ల జనవరి 18 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి):** ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి సోమవారం జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పి జి ఆర్ స్) కార్యక్రమం సోమవారం నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ వి. వినోద్ కుమార్ ఐఏఎస్ తెలిపారు. ఉదయం 9 గంటల నుంచి 10 గంటల వరకు గతంలో పీజీఆర్ఎస్‌లో అందిన ప్రజల అర్జీలపై జిల్లా స్థాయి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు. అనంతరం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు జిల్లా కలెక్టరేట్‌తో పాటు అన్ని రెవెన్యూ డివిజన్లు, మండల తహసీల్దార్ కార్యాలయాల్లో ప్రజల నుంచి సమస్యల అర్జీలను స్వీకరిస్తామని పేర్కొన్నారు.అర్జీదారులు తమ ఫిర్యాదుల స్థితిగతులను తెలుసుకోవడానికి 1100 నంబర్‌కు కాల్ చేయవచ్చని, మీకోసం, ఏపీ,డాట్, ఇన్, వెబ్‌సైట్‌లో కూడా అర్జీలు నమోదు చేసుకోవచ్చని కలెక్టర్ తెలిపారు. పీజీఆర్ఎస్ కార్యక్రమానికి అన్ని శాఖల జిల్లా అధికారులు తప్పనిసరిగా హాజరై ప్రజల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు.

# యుగపురుషుడు ఎన్టీఆర్ కు ఘన నివాళి



**తాళ్లపూడి ,జనవరి 18, ప్రజాజ్యోతి న్యూస్ :** తెలుగుజాతి ఆత్మగౌరవ ప్రతీక, యుగపు రుషుడు స్వర్గీయ నందమూరి తారకరామారావు 30 వ వర్ధంతి సందర్భంగా పెద్దేవం గ్రామంలో ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులర్పించిన ఏఎంసీ వైస్ చైర్మన్ రేఖపల్లి మంగామణి ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ?తెలుగువారి ఉనికిని, గౌరవాన్ని విశ్వవ్యాప్తం చేసిన మహనీయుడు ఎన్టీఆర్ అని అన్నారు.?పేదవాడి సొంతింటి కల, రెండు రూపాయలకే కిలో బియ్యం వంటి పథకాలతో దేశ రాజకీయాల్లోనే సంచలనం సృష్టించిన ఘనత ఎన్టీఆర్ కి దక్కుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు సిద్ధా దుర్గాప్రసాద్ ,మాజీ ఎంపీటీసీ టిడిపి సీనియర్ నాయకులు రేఖపల్లి ముత్యాలరావు, టిడిపి నాయకులు కోడి శంకరం , బోడపాటి గంగరాజు,బోడపాటి కాశీ ,తిగిరిపల్లి కనకరత్నం, తిగిరిపల్లి శంకరు పాల్గొన్నారు

# ఎన్టీఆర్ విగ్రహావిష్కరణ



**కుక్కునూరు,ప్రజా జ్యోతి,జనవరి 18 :** విశ్వవిఖ్యాత నటసార్వభౌముడు నందమూరి తారక రామారావు 30వ వర్ధంతి సందర్భంగా మండలంలోని కివ్వాక గ్రామంలో ఘనంగా ఎన్టీఆర్ విగ్రహావిష్కరణ చేశారు.మారేడుపాక ఎంపీటీసీ ముప్పాల శ్రీదేవి పార్టీ జెండాను ఆవిష్కరించారు.తదుపరి మారేడుపాక తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు దాడి భూషణం,తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ముప్పాల సాంబశివరావు విగ్రహదాత చిలకాల కృష్ణార్జున రావు చేతుల మీదుగా ఎన్‌టీఆర్ విగ్రహాన్ని ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో నాయకులు మురళీ మోహన్, వనామా భాగ్యలక్ష్మి,కరి వెంకట రామారావు,శ్రీను పెద్దఎత్తున కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ తోనే ప్రజల్లో రాజకీయ చైతన్యం





- సంక్షేమానికి ప్రతిరూపం తెలుగుదేశం పార్టీ
- తెలుగు సంస్కృతి ,సాంప్రదాయాలను ,చరిత్రను దేశ విదేశాలకు చాటిచెప్పిన ఘనత ఆయనది
- ఎన్టీఆర్ వర్ధంతి వేడుకల్లో పాల్గొన్న రాష్ట్ర పి.యూ.సి చైర్మెన్ ,ఆమదాలవలస ఎమ్మెల్యే కూన రవికుమార్

**ఆమదాలవలస ,ప్రజాజ్యోతి న్యూస్ :** మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు తోనే ప్రజల్లో నిజమైన రాజకీయ చైతన్యం కలిగిందని ఆమదాలవలస ఎమ్మెల్యే , రాష్ట్ర పి.యూ.సి చైర్మెన్ కూన రవి కుమార్ అన్నారు. ఆమదాలవలస మండల కేంద్రంలో ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం రక్తదానం ,నిరుపేదలకు వస్త్రదాన పంపిణీ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రవికుమార్ మాట్లాడుతూ తెలుగు జాతి ఖ్యాతిని ,కీర్తిని ప్రపంచ మొత్తానికి తెలియజేసిన ఏకైక వ్యక్తి,తెలుగు జాతి ఆత్మ గౌరవానికి ప్రతీక ఎన్టీఆర్ అని కొనియాడారు. నటుడిగా ఆయన వెండితెరపై ఆవిష్కరించిన పాత్రలు కేవలం వినోదానికి మాత్రమే పరిమితం కాకుండా, తెలుగు సంస్కృతి, సంప్రదాయాలు, చరిత్రను దేశ విదేశాలకు చాటిచెప్పాయని తెలిపారు. శ్రీకృష్ణుడు, రాముడు, కర్ణుడు వంటి పాత్రల ద్వారా తెలుగు వారి మనోభావాలను ప్రతిబింబించిన నట సార్వభౌముడిగా ఎన్‌టీఆర్ చిరస్థాయిగా నిలిచారన్నారు.రాజకీయ రంగంలోకి ప్రవేశించిన తరువాత కూడా ఆయన ప్రజల మనసుల్లో




దేవుడిలా నిలిచారని ఎమ్మెల్యే పేర్కొన్నారు. “ప్రజలే దేవుళ్లు – – సమాజమే ఆలయం” అనే భావనతో పాలన సాగించిన మహానేత ఎన్‌టీఆర్ అని పేర్కొన్నారు. పేదల సంక్షేమమే లక్ష్యంగా ప్రవేశపెట్టిన అనేక విప్లవాత్మక పథకాలు రాష్ట్ర రాజకీయ చరిత్రను మలుపుతిప్పాయని వివరించారు. రెండు రూపాయలకే బియ్యం పథకం ద్వారా పేదల ఆకలి తీర్చినమహానుభావుడిగా ఆయనను చరిత్ర స్మరిస్తుందని చెప్పారు.రాజకీయాల్లో యువతకు ప్రాధాన్యత మహిళలకు సైతం సమున్నత గౌరవం కల్పించిన వ్యక్తి ఎన్టీఆర్ అని పేర్కొన్నారు. భారతదేశంలో మొట్టమొదటి సారిగా ఫించన్ పంపిణీ కార్యక్రమాన్ని అమలు చేసింది ,స్తానిక సంస్థల ఎన్నికల్లో మహిళలకు ,బీసీ లకు రిజర్వేషన్లు కల్పించింది ఎన్టీఆర్ ప్రభుత్వమే అని గుర్తు చేశారు. ఎన్టీఆర్ స్థాపించిన తెలుగుదేశం పార్టీ చంద్రబాబు నాయుడు నాయకత్వం లో రాష్ట్ర అభివృధి కి ఎంతగానో కృషి చేస్తున్నారన్నారు. రాష్ట్రం సంక్షేమ దిశగా వెళ్లాలంటే చంద్రబాబు నాయుడు నాయకత్వం తోనే సాధ్యమని తెలిపారు. ఎన్టీఆర్ ఆశయాలను కొనసాగించడమే ఆయనకు మనం ఇచ్చే ఘనమైన నివాళి అని తెలిపారు. తెలుగు భాషకు, తెలుగు సంస్కృతికి అధికారిక గుర్తింపు తీసుకురావడంలో ఎన్‌టీఆర్ పాత్ర మరువలేనిదన్నారు.తెలుగువారి ఆత్మగౌరవాన్ని ఢిల్లీ స్థాయిలో గట్టిగా వినిపించిన తొలి నాయకుడిగా ఆయన ప్రత్యేక స్థానం సంపాదించుకున్నారని తెలిపారు. రాజకీయాల్లో విలువలు, నిబద్ధత, ప్రజల పట్ల బాధ్యత అనే అంశాలను కొత్తగా నిర్వచి ంచిన నాయకుడు ఎన్‌టీఆర్ అని కొనియాడారు. నేటి తరానికి ఎన్‌టీఆర్ జీవితం ఒక స్ఫూర్తిదాయకమైన పాఠమని, ఆయన చూపిన మార్గం నేటి నాయకులకు దిక్సూచిగా నిలుస్తుందని పేర్కొన్నారు. వ్యక్తిగత లాభాలకన్నా ప్రజా ప్రయోజనాలకే ప్రాధాన్యత ఇచ్చిన ఆయన త్యాగస్వభావం ఎప్పటికీ ఆదర్శనీయమన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా డి.సి.సి.బి చైర్మెన్ శివాల సూర్యం ,మాజీ ఎమ్మెల్సీ పీరుగట్ల విశ్వప్రసాద్ , రాష్ట్ర నాగవంశ వెల్ఫేర్ కార్పొరేషన్ డైరెక్టర్ ,పొందూరు మండల టిడిపి మహిళా అధ్యక్షురాలు అనకాపల్లి విజయలక్ష్మి , మార్క్ ఫెడ్ డైరెక్టర్ ఆనెపు రామకృష్ణ , పట్టణ పార్టీ అధ్యక్షులు సంపతిరావు మురళీ ,మాజీ మున్సిపల్ చైర్మెన్ తమ్మినేని గీత ,కృష్ణాపురం డి.సి. సి.బి అధ్యక్షురాలు సిమ్మ మాధవి ,పొందూరు మండల పార్టీ అధ్యక్షులు చిగిలపల్లి రామ్మోహన్ , పి. ఎ.సి.ఎస్ చైర్మెన్ వండాన మురళీ ,పి. ఎ.సి.ఎస్ మాజీ అద్యక్షులు కూన వెంకట సత్యన్నారాయణ ,పొందూరు పట్టణ పార్టీ అధ్యక్షులు అనకాపల్లి చిన రంగ , టిడిపి మండల యువత అధ్యక్షులు కండాపు శ్రీనివాసరావు, కూటమి నాయకులు , కార్యకర్తలు పాల్గొన్నారు.

# యన్. టి. ఆర్. విగ్రహానికి నివాళులు అర్పించిన రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ చైర్మన్ శ్రీమతి కప్పట్రాళ్ల బజ్జమ్మ

**దేవనకొండ జనవరి 18 (ప్రజా జ్యోతి) :** దేవనకొండ మండల కేంద్రం నందు ఆదివారం తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రివర్యులు గౌరవనీయులు “డా “ నందమూరి తారకరామారావు గారి వర్ధంతి సందర్బంగా రామారావు విగ్రహానికి పూల దండ వేసి నివాళు అర్పించిన రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ చైర్మన్ శ్రీ మతి కప్పట్రాళ్ళ బొజ్జమ్మ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు, మాజీ ముఖ్యమంత్రి, విశ్వవిఖ్యాత నటసార్వభౌముడు దివంగత నందమూరి తారకరామారావు 30వ వర్ధంతి కార్యక్రమం ఆదివారం ఘనంగా నిర్వహించారు. తెలుగు తేజాన్ని, తెలుగు ప్రజల ఔన్నత్యాన్ని ప్రపంచ నలుమూలలకు చాటి చెప్పిన మహానాయకుడు అన్న ఎన్టీఆర్ అని కొనియాడారు. ఆంధ్రప్రదేశ్‌లో సరికొత్త రాజకీయ చైతన్యానికి తెరలేపిన ఘనత ఆయనకే దక్కిందన్నారు.కిలో రెండు రూపాయలకే బియ్యం పథకం, మహిళలకు ఆస్తిలో



సమాన హక్కు, పటేల్‌--పట్వారి వ్యవస్థ రద్దు, కార్మికులకు పక్కా గృహాలు వంటి సంక్షేమ పథకాల ద్వారా బడుగు బలహీన వర్గాల జీవితాల్లో వెలుగులు నింపారని గుర్తు చేశారు. ఈ పథకాల ద్వారానే అన్న ఎన్టీఆర్ ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోతారని అన్నారు.ఈ కార్యక్రమం లో




దేవనకొండ మాజీ ఎంపీపీ కప్పట్రాళ్ళ రామచంద్ర నాయుడు , మండల కన్వీనర్ విజయభాస్కర్ గౌడ్, మాజీ జడ్పీటీసీ ఉచిరప్ప,మాజీ సింగిల్ విండో చైర్మన్ అలా రుదిన్నె మల్లయ్య, సింగిల్ విండో చైర్మన్ పల్లెదొడ్డి రాజశేఖర్ గౌడ్, ఆలూరు మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ మల్లేపల్లి రంగడు,ఆకుల వీరేష్, కరివేముల గిడ్డయ్య, బడేసాబ్, నెల్లిబండ మల్లికార్జున, వివిధ గ్రామాల సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, వివిధ హోదాలో ఉన్న టీడీపీ కుటుంబ సభ్యులు నందమూరి అభిమానులు పాల్గొన్నారు.

# ఘనంగా నందమూరి తారకరామారావు వర్ధంతి కార్యక్రమాలు!...

నందమూరి తారకరామారావు ఆశయాలను ముందుకు తీసుకు వెళతాం!...

బొర్రా నరేష్ కుమార్..వాళ్ళ రంగారెడ్డి..ముత్యాల రామారావు..





**వి.ఆర్.పురం,జనవరి18(ప్రజాజ్యోతి)**మాజీముఖ్యమంత్రి,తెలుగుదేశంపార్టీ వ్యవస్థాపకులు,సినీ దిగ్గజం స్వర్గీయ నందమూరి తారకరామారావు,వ్యర్థంతి వేడుకలు వరరామచంద్రాపురం, మండలకేంద్రంలోని,రేఖపల్లిలో ఘనంగా నిర్వహించారు.పార్టీ నాయకులు,కార్యకర్తలు నందమూరి తారకరామారావు, విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా!నివాళులర్పించారు.ఈ సందర్భంగా మండల అధ్యక్షులు, బొర్రా నరేష్ కుమార్, జడ్పీ.టి.సి,వాళ్ళ రంగారెడ్డి,మాజీ జడ్పీ.టి.సి,ముత్యాల రామారావు, పార్టీ సీనియర్ నాయకులు,మాట్లాడుతూ,స్వర్గీయ నందమూరి తారక రామారావు తెలుగుదేశంపార్టీని స్థాపించిసామాజికంగా,రాజకీయంగా వెనుకబడినవర్గాల అభివృద్ధి కోసం ఎంతో కృషి చేశారని తెలుగు ప్రజలు ఉన్నన్ని రోజులు నందమూరి తారకరామారావు, పేరు ప్రతిష్టలు చిరస్థాయిగా నిలబడిపోతారని,ఆయన ఆశయ సాధనకోసం నిరంతరంకృషి చేయడానికి సిద్ధంగా ఉన్నామని తెలిపారు.ఆనాడు ఒండురూపాయల కిలో బియ్యం,హౌసింగ్ కాలనీలు అమలుచేసి పేదలకడుపు నింపారని,గూడు కట్టుకునే విధంగా రూపకల్పన చేశారని గుర్తుచేశారు.రాజకీయంగా రిజర్వేషన్లు కల్పించడం ఆయనతోనే సాధ్యమైందని అన్నారు.ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ గొంది చంద్రయ్య,సీనియర్ నాయకులు బొర్రా నరసింహారావు, మాట్లాడుతూ, తెలుగుదేశం పార్టీ అంటేనే అభివృద్ధని వారు చెప్పారు. మహిళలకు రాజకీయ రిజర్వేషన్లు కల్పించిన ఘనత నందమూరి తారకరామారావుకే దక్కిందని గుర్తు చేశారు.ఈ వర్ధంతి కార్యక్రమంలోతెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి పాయం రామారావు, బీరక సూర్య ప్రకాష్ రావు,కోట్ల బాలయ్య,మాజీ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఆచంట శ్రీనివాసరావు,సీనియర్ నాయకులు,మాజీ అధ్యక్షులు జంగాల మళ్ళీకార్జున రావు,ఎం.పి.టి.సి,వెంకటేశ్వర రెడ్డి,బావి సత్యనారాయణ, చైర్మన్ ముత్యాల ఆదినారాయణ, సీనియర్ నాయకులు సవలం రాజేంద్రప్రసాద్, నానారపు దుర్గారావు, మామిడి రాజు,ముత్యాల అప్పన్న బాబు,పులి సాహెబ్,ముత్యాల పులి రాజు,బావి శేఖర్,తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ప్రజా దర్బార్ కు వినతుల వెల్లువ

పార్టీ కార్యాలయానికి తరలి వచ్చిన నాయకులు, బాధితులు

సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ముందుకు వెళుతున్న మంత్రి





**రాయచోటి, జనవరి 18 ప్రజా జ్యోతి :** రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఆదివారం తమ క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన ప్రజా దర్బార్ కార్యక్రమానికి ప్రజలు అధిక సంఖ్యలో హాజరై వినతి పత్రా లు సమర్పించారు.ఈ సందర్భంగా మంత్రివర్యులు ప్రజల నుంచి వినతి పత్రాలు స్వీకరించి వెంటనే సమస్యలు పరిష్కరించాలని సంబంధిత అధికారులకు అప్పటికప్పుడే ఫోన్ చేసి తెలియజేయడం జరిగింది.రాయచోటి పట్టణంలోని తమ క్యాంపు కార్యాలయానికి చేరుకున్న మంత్రివర్యులకు పార్టీ కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు ప్రజా సమస్యల పరిష్కారానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నారన్నారు. దీంతో ప్రజా దర్బార్ కార్యక్రమం ద్వారా ప్రజల నుంచి స్వీకరించిన ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించి బాధితులకు న్యాయం చేయడం జరుగుతుందన్నారు. కూటమి ప్రభుత్వంలో ఏ ఒక్కరు కూడా సమస్యలతో బాధపడకూడదనే ఉద్దేశంతో ప్రజల సమస్యలకు అధిక ప్రాధాన్యతనిస్తున్నామన్నారు.జిల్లాలోని అధికారులందరూ బాధితుల సమస్యలను సీరియస్ గా తీసుకుని వాటి పరిష్కారానికి త్వరితగతిన చర్యలు చేపట్టాలన్నారు.అనంతరం జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజలను మంత్రివర్యులు ఆప్యాయంగా పలకరించి వారి అర్జీలను స్వీకరించి సమస్యలన్నీ వెంటనే పరిష్కరిస్తామని బాధితులకు భరోసానిచ్చారు.

# తెలుగువారి ఖ్యాతిని చాటి చెప్పిన గొప్ప మహనీయులు నందమూరి తారకరామారావు






### రాయలసీమ జిల్లాలను సస్యశ్యామలం చేసిన మహెూన్నత వ్యక్తి ఎన్టీఆర్

### రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారు

**రాయచోటి, జనవరి 18 ప్రజా జ్యోతి :** తెలుగువారి ఖ్యాతిని దేశ నలుమూల చాటి చెప్పిన గొప్ప మహనీయ వ్యక్తి స్వర్గీయ నందమూరి తారక రామారావు గారు అని రాష్ట్ర రవాణా యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. శ్రీ నందమూరి తారక రామారావు గారి 30వ వర్ధంతి సందర్భంగా ఆదివారం రాయచోటి పట్టణం, డి.అబ్బవరం గ్రామం నందు ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి రాష్ట్ర రవాణా యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారు పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ తెలుగు ఖ్యాతిని దేశ నలుమూల వ్యాప్తి చేయడానికి నందమూరి తారక రామారావు గారు ఎంతో కృషి చేశారన్నారు. ఎన్టీఆర్ గారు గొప్ప నటుడిగా ఎన్నో చిత్రాల్లో నటించారని ఇప్పటికీ కూడా ఆయన అందరి మనస్సుల్లో చిరస్థాయిగా ఉండిపోయా న్నారు. ముఖ్యంగా ఎన్టీఆర్ నుండి సమయపాలన, మం చితనం, ఇచ్చిన మాటను తప్పకపోవడం లాంటి సుగు ణాలు వారిలో ఎన్నో ఉన్నాయని...వాటిని యువత స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. అదే విధంగా ప్రజల శ్రేయస్సు కోసం పార్టీని స్థాపించి రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉమ్మడి తెలుగు రాష్ట్రానికి విశిష్ట సేవలు అందించారని కొనియాడారు.కోస్తా జిల్లాలకు ధీటుగా రాయలసీమ జిల్లాలు ముందుండాలన్న ఆలోచనతో మన ప్రాంతంలో ప్రాజెక్టులను నిర్మించి రాయలసీమను సస్యశ్యామ లం చేసేందుకు ఆయన కృషి మరువలేనిదన్నారు. పేదల పెన్నిది,తెలుగువారి ఆత్మగౌ రవాన్నిఆకాశమంత ఎత్తులో నిలబెట్టేందుకు పోరాటం చేసిన మహా నాయకుడు అన్నారు. అప్పట్లో రూ.2 కే కిలో బియ్యం, విప్లవాత్మక సంక్షేమ పథకాలతో..చరిత్ర గతిని మార్చిన మహనీయుడు ఎన్టీఆర్ అని తెలుగు జాతి గౌరవాన్ని ప్రపంచానికి చాటిన మహనీయుడని కొనియాడారు.ఈ కార్యక్రమంలో పలువురు, టిడిపి నాయకులు, ప్రజాప్రతి నిధులు, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో బ్రాహ్మణ సంక్షేమ సమాఖ్య బలోపేతానికి మరింత కృషి..

### రాష్ట్ర అధ్యక్షుడు ఇసుకపల్లి కామేశ్వర ప్రసాద్




**ఆళ్లగడ్డ ప్రజా జ్యోతి న్యూస్ జనవరి 18 :** రాష్ట్రవ్యాప్తంగా బ్రాహ్మణ సంక్షేమ సమాఖ్యను మరింత బలోపేతం చేసే దిశగా కడప, ఉమ్మడి కర్నూలు జిల్లా వ్యాప్తంగా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగిందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బ్రాహ్మణ సంక్షేమ సమాఖ్య అధ్యక్షుడు ఇసుకపల్లె కామేశ్వర ప్రసాద్ పేర్కొన్నారు. ఆళ్లగడ్డ మండలం దిగువ అహెూబిలం గ్రామంలోని బ్రాహ్మణ నిత్యాన్నదాన సత్రం ఆవరణలో ఆదివారం జరిగిన ఇాాదీూా రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో ఆయన అధ్యక్షత వహించి మాట్లాడుతూ.. రాష్ట్రవ్యాప్తంగా బ్రాహ్మణ జాతి ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించే దిశగా అన్ని జిల్లాలలో కార్యవర్గాన్ని విస్తరించి పటిష్టం చేస్తామని ఆయన తెలిపారు. మన సంఘాన్ని పటిష్టం చేసుకోవడం ద్వారా మన ఉనికిని చాటుకొని ప్రభుత్వ పరంగా కూడా మనకు రావలసిన ప్రయోజనాలను పొందే దిశగా కృషి చేస్తున్నట్లు రాష్ట్ర అధ్యక్షుడు కామేశ్వర వరప్రసాద్ అన్నారు.బ్రాహ్మణ సంక్షేమ సమాఖ్య ఉమ్మడి కర్నూలు జిల్లా అధ్యక్షుడు రామరాజు మాట్లాడుతూ.. బ్రాహ్మణులందరూ సమైక్యంగా ఏకతాటిపై నిలిచి మన సమైక్యతను చాటుకోవాలని పిలుపునిచ్చారు. గరుడ పథకం ద్వారా రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక సహాయాన్ని రూ.10 వేల నుండి రూ. 20 వేలకు పెంచాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకువెళ్తామని తెలిపారు. రాష్ట్ర అధ్యక్షుడు కామేశ్వర వరప్రసాద్ , రాష్ట్ర బ్రాహ్మణ కార్పొరే షన్ చైర్మన్ బుచ్చి రాంప్రసాద్ ల ఆధ్వర్యంలో త్వరలోనే ముఖ్య మంత్రిని కలిసి ఈ విషయాన్ని విన్నవిస్తామని ఆయన తెలిపారు. సమాఖ్య నాయకులు గాలి శ్రీనివాసరావు, వేదాంతం వెంకట హరనాథ్ లు మాట్లాడుతూ హిందు వులపై, సనా తన ధర్మంపై జరుగుతున్న దాడులను ప్రతిఘటిం చాలని పిలుపునిచ్చారు. పాకిస్తాన్ బంగ్లాదేశ్ లో హిందువు లపై జరుగుతున్న దాడులను వారు తీవ్రంగా ఖండించారు. బ్రాహ్మ ణ సంక్షేమ సమాఖ్య కార్యదర్శి నగర డోన సుధీర్ మాట్లాడు తూ అరాచక శక్తుల నుండి హిందూ ధర్మాన్ని కాపాడుకు నేందుకు రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆర్ఎస్ ఎస్) కు మద్దతు పలకాలని వారు సూచించారు. పురోహి తులు త మ పిల్లలలో ఒకరిని వేద విద్యను చదివించాలని, అలాగే ఆ డపిల్లలను పురోహితులకు ఇచ్చి వివాహం చేయ డం ద్వా రామనసంస్కృతిసంప్రదాయాలనుకాపాడాలనిపిలుపునిచ్చారు.

**నూతన కార్యవర్గం ఎంపిక..** ఏపీ బ్రాహ్మణ సంక్షేమ సమాఖ్య నూతన రాష్ట్ర రాజకీయాల వ్యవహారాల కన్వీనర్ గా మాధవల్లి విశ్వనాథ శాస్త్రి, రాష్ట్ర సహాయ కార్యదర్శిగా కరణం నవీన్, పురోహిత ఉపాధ్యక్షులుగా సుబ్రహ్మణ్య శర్మ, అర్చక ఉపాధ్యక్షులుగా కరణం కృష్ణ మోహన్ రావు, రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలుగా రేణుక, ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులుగా నగరడోణ మల్లిక, అక్షింతల శ్రీనివాసశర్మ, ఆదినారాయణ, శశికళ విజయ్ కుమార్,ప్రశాంతి,రాజశే రాజశేఖర్,బాలమురళీకృష్ణ,కైప లక్ష్మి నారాయణ, సత్యనారాయణ,కల్యాణి,సీతారామశర్మ, తదితరులు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు యన్. వెంకట రామరాజు, కొత్తపల్లి అజయ్ కుమార కార్య నిర్వాహక అధ్యక్షులు గాలి శ్రీనివాస రావు, వేదం హరి,ఉమామహేశ్వర రావు ప్రసాద్,ప్రసాద్,వాసుదేవరావు, మల్లికార్జున, తదితరులు పాల్గొన్నారు.

# మహా నాయకుడికి ఘనంగా నివాళ్లు






**డోన్ ప్రజా జ్యోతి :** తెలుగు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన నటసార్వభౌమ, మాజీ ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు 30వ వర్ధంతిని పురస్కరించుకుని, డోన్ ఎమ్మెల్యే కోట్ల జయసూర్య ప్రకాష్ రెడ్డి, తెలుగుదేశం పార్టీ నాయకులు, అభిమానులు. ఆయన ఆశయాలను తెలుగుజాతి ఆత్మ గౌరవాన్ని చాటి చెప్పిన మహానాడుకి ఘనంగా శ్రద్ధాంజలి ఘటించారు.డోన్ పట్టణంలోని ఎన్టీఆర్ ఆశయాలకు అనుగుణంగా సేవా కార్యక్రమాలు నిర్వహించడమే ఆయనకు నిజమైన నివాళి అని తెలిపారు. అందులో భాగంగానే వర్ధంతి సందర్భంగా లెజెండరీ బ్లడ్ డొనేషన్ క్యాంప్ నిర్వహించడం గర్వకారణమని పేర్కొన్నారు. రక్తదానం ద్వారా అనేక ప్రాణాలను కాపాడవచ్చని, యువత పెద్ద సంఖ్యలో ఇలాంటి సేవా కార్యక్రమాల్లో పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు.అనంతరం రక్తదాన శిబిరంలో పాల్గొన్న రక్తదాతలు వీరాంజనేయులు, షేక్ మహ్మద్, ఆటో బాషాలను అభినందిస్తూ, తెలుగుదేశం పార్టీ ఎల్లప్పుడూ ప్రజల పక్షాన నిలిచి సేవా కార్యక్రమాలు కొనసాగిస్తుందని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.ఈ కార్యక్రమం లో పట్టణ అధ్యక్షుడు రాఘవేంద్ర గౌడ్, రంగస్వామి గౌడ్, సుదర్శన్ గౌడ్, 15వ వార్డు ఇన్చార్జి వడ్డే వీరాంజనేయులు, అలాగే 16వ వార్డు ఇన్చార్జి ఇమామ్ భాష కార్యకర్తలు, నాయకులు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎన్జీజీఓస్ నేతలకు ఘనంగా సన్మానం



**జనవరి 18 ( ప్రజా జ్యోతి ఎమ్మిగనూరు అర్బన్ ప్రతినిధి ) :** నాన్ గెజిటెడ్ మరియు గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ (ఎన్జీజీఓస్) కర్నూలు జిల్లా వైస్ ప్రెసిడెంట్ గా ఎన్నికైన యం.సురేష్ వర ప్రసాద్, ఎమ్మిగనూరు తాలూకా సహాయ కార్యదర్శి గా ఎన్నికైన బనవాసి యం.వినోద్ కుమార్ లను ఆదివారం సాయంత్రం దళిత నేతలు కేవీపీస్ జిల్లా అధ్యక్షులు యస్.దేవసహాయం, డా.బి.ఆర్.అంబేద్కర్ భవన సాధన కమిటి చైర్మన్ కదిరికోట ఆదెన్న, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి జి.ఆనంద్ చైతన్య మాదిగ ల ఆధ్వర్యంలో పలువురు నేతలు శాలువాలు కప్పి, పూలమాలలతో సత్కరించి, భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ చిత్రపటంలను అందజేసి అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉద్యోగుల హక్కుల సాధనకై, సమస్యల పరిష్కారానికి కృషి చేసి అందరి మన్ననలను పొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో దళిత రచయితల సంఘం (దరసం) వ్యవస్థాపక అధ్యక్షులు, ఉపాధ్యాయులు ఆరెకంటి భాస్కర్, బేడ,బుడగ జంగం సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రుద్రాక్షల దస్తగిరి, నేషనల్ క్రిస్టియన్ కౌన్సిల్ (ఎన్సిసి) జిల్లా కార్యదర్శి కదిరికోట వెస్లీ సునీల్, టీచర్ ఎరుకల కృష్ణ,దళిత జాగృతి అధ్యక్షులు రోజా ఆర్ట్స్ ఉసేని, పాస్టర్ రెవ.కదిరికోట ప్రభు దాసు తదితరులు పాల్గొన్నారు.

# జ్యోతి స్టూడియోలో ఎన్టీఆర్ కు నివాళులు



**డోన్ ప్రజా జ్యోతి :** పట్టణం లోజ్యోతి స్టూడియో ఆవరణలో యు శ్రీనివాసులు ఆధ్వర్యంలో నందమూరి తారక రామారావు 30వ వర్ధంతి పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి జ్యోతి ప్రజ్వలన గావించి ఎన్టీఆర్ జీవిత అంశములపై అభిమానులకు శీను వివరించడం జరిగినది. ఈ కార్యక్రమంలో నంద్యాల జిల్లా బీసీ సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షులు భాష్యం సోమన్న గౌడ్ జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి ఈ నాగరాజు గౌడు ప్రముఖ సామాజిక సేవకులు పి మహమ్మద్ రఫీ డోన్ పట్టణ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఆచారి తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ సహకారంతో సిసి రోడ్డు నిర్మాణం.



**రుద్రవరం ప్రజా జ్యోతి న్యూస్జనవరి 18 :** రుద్రవరం మండలంలోని రెడ్డిపల్లి గ్రామంలో ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ సహకారంతో సిసి రోడ్డు నిర్మాణం పనులుచేపట్టినట్లు టిడిపి మండల కన్వీనర్ లింగం వెంకట రంగ నాయకులు శెట్టి తెలిపారు. ఆదివారం ఆయన మాట్లాడుతూసీఎం రోడ్డు నుంచి గ్రామం లోని తెలుగంగ21 ఉప కాలువ వరకు దాదాపు రూ 10 లక్షల నిధులతో సిసి రోడ్డు నిర్మాణ పనులు చేపట్టామన్నారు. రోడ్డు గత కొన్ని నెలల నుంచి పూర్తిగా దెబ్బ తినడంతో ఈ విషయాన్ని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ దృష్టికి తీసుకువెళ్లామన్నారు. ఆమె వెంటనే స్పందించి రోడ్డు నిర్మాణం కోసం రూపు 10 లక్షల నిధులు మంజూరు చేయించారన్నారు. ఈ రోడ్డు నిర్మాణం పూర్తి అయితే మోడల్ స్కూల్ వెళ్లే విద్యార్థులకు గ్రామస్తులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. రోడ్డు నిర్మాణం కోసం నిధులు మంజూరు చేయించిన ఎమ్మెల్యేకు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మజ్జిగ చంద్ర, సుబ్బారావు, రామచంద్రుడు, పలువురు నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

# ప్రజాస్వామ్యానికి గొంతుకగా ప్రజాజ్యోతి పత్రిక

### – ప్రజాజ్యోతి నూతన సంవత్సర కాలెండర్ ను ఆవిష్కరించిన మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాం



**ఆమదాలవలస ,ప్రజాజ్యోతి న్యూస్ :** ప్రజాస్వామ్యానికి ప్రతీకగా ప్రజాజ్యోతి పత్రిక నిలిచిందని మాజీ స్పీకర్ , రాష్ట్ర వైసిపి రాజకీయ వ్యవహారాల కమిటీ సభ్యులు తమ్మినేని సీతారాం అన్నారు. నూతన సంవత్సరం సందర్భంగా రూపొందించిన ప్రజాజ్యోతి క్యాలెండర్ ను మాజీ స్పీకర్ , వైసిపి రాష్ట్ర రాజకీయ వ్యవహారాల కమిటీ సభ్యులు తమ్మినేని సీతారాం , తోగరాం గ్రామ సర్పంచ్ ,మాజీ స్పీకర్ సతీమణి తమ్మినేని వాణీ సీతారాం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తమ్మినేని సీతారాం మాట్లాడుతూ ప్రజాజ్యోతి పత్రిక ప్రారంభం నుండే ప్రజల సమస్యలను నిబద్ధతతో వెలుగులోకి తీసుకువస్తూ ,ప్రజాస్వామ్య విలువలను పరిరక్షించడంలో కీలక పాత్ర పోషిస్తుందన్నారు. రాజకీయ ,సామాజిక ,ఆర్థిక అంశాలపై సమతుల్యమైన విశ్లేషణతో వార్తలను అందిస్తూ ,పాఠకుల విశ్వాసాన్ని సంపాదించుకున్నదన్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా సాంకేతికతను అందిపుచ్చుకుని ,ఆధునిక జర్నలిజానికి ప్రతీకగా ప్రజాజ్యోతి పత్రిక ఎదుగుతుందని తెలిపారు. భవిష్యత్ లో కూడా ప్రజల ఆకాంక్షలకు ప్రతిబింబంగా ,నిజాయితీ గల వార్తా సంస్థగా ప్రజాజ్యోతి పత్రిక మరింత అభివృద్ధిని సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ యువనేత తమ్మినేని చిరంజీవి నాగ్,పొందూరు వైసిపి మండల పార్టీ మాజీ అధ్యక్షులు పప్పల రమేష్ కుమార్,తదితరులు పాల్గొన్నారు.

# ఆళ్లగడ్డలో 37వ రోడ్డు భద్రత వారోత్సవాలు ఆటో డ్రైవర్లకు అవగాహన కార్యక్రమం...




**ఆళ్లగడ్డ ప్రజా జ్యోతి న్యూస్ జనవరి 18 :** 37వ రోడ్డు భద్రత వారోత్సవాల సందర్భంగా ఆళ్లగడ్డ పట్టణంలోఆళ్లగడ్డ టౌన్ పోలీసులు మరియు నేషనల్ హైవే పెట్రోలింగ్ సిబ్బంది కలిసిఆటో డ్రైవర్లకు రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా టౌన్ ఎఐ శ్రీనివాస్ గౌడ్ మరియు హైవే పెట్రోలింగ్ ఆఫీసర్ విజయ్ మాట్లాడుతూవాహనాలను వేగంగా నడపకూడదని,మద్యం తాగి డ్రైవింగ్ చేయకూడదని,ఆపోజిట్ మార్గంలో ప్రయాణించకూడదని,హెల్మెట్, సీట్ బెల్ట్ తప్పనిసరిగా వాడాలనిఆటో డ్రైవర్లకు సూచనలు ఇచ్చారు.ఈ కార్యక్రమంలోఆళ్లగడ్డ పట్టణ ఎస్సై శ్రీనివాస్ గౌడ్,హైవే పెట్రోలింగ్ ఆఫీసర్ విజయ్,టౌన్ పోలీసులు, నేషనల్ హైవే సిబ్బంది పాల్గొన్నారు.

# 7 మంది పేకాటరాయుళ్ల అరెస్ట్.

### 21,750/- నగదు మరియు 5 బైకులు స్వాధీనం




**రుద్రవరం ప్రజా జ్యోతి న్యూస్ జనవరి 18 :** రుద్రవరం మండలంలోని ఆలమూరు గ్రామ సమీపంలో పేకాట ఆడుతున్న 7 మందిని అరెస్టు చేసినట్లు ఎస్సై జయప్ప తెలిపారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ ఆలమూరు నుంచి చిత్రేనిపల్లె వెళ్లే రోడ్డు సమీపంలోని ముళ్లపొదల్లో పేకాట ఆడుతున్నట్లు సమాచారం అందడంతో సిబ్బందితో దాడి చేశామన్నారు. ఇందులో భాగంగా ఆలమూరు గ్రామానికి చెందిన 7 మంది వ్యక్తులను అరెస్ట్ చేసి వారి వద్ద నుంచి రూ 21,750 నగదు 5 బైకులు52 పేకముక్కలు స్వాధీనం చేసుకున్నామన్నారు.

# చింతూరు పోలీసుల ఆధ్వర్యంలో రోడ్డు భద్రత అవేర్నెస్



**చింతూరు జనవరి 18. ప్రజా జ్యోతి :** ఆంధ్రప్రదేశ్ డిజిపి ఉత్తర్వుల మేరకు పోలవరం జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్ ఆదేశాల మేరకు చింతూరు సబ్ డివిజన్ ఎస్డిపిఓ బి. హేమంత్ ఆధ్వర్య ంలో చింతూరు పోలీస్ స్టేషన్ ఎదుట సిఐ సిహెచ్. గోపాలకృష్ణ ,ఎస్ఐ పి. రమేష్ తన సిబ్బందితో కలిసి ,రోడ్డు సేఫ్టీ అవేర్నెస్ లో భాగంగా మోటర్ వాహనాలపై ప్రయాణిస్తున్న ప్రయాణి కులకు రోడ్డు భద్రత నియమాలు, వాహన ఇన్సూరెన్స్,ఫిట్నెస్ సర్టిఫికెట్లు, డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని, విధిగా హెల్మెట్ ధరించి ప్రయాణించాలని డ్రంక్ అండ్ డ్రైవ్, సెల్ఫోన్ డ్రైవ్ చేయరాదని, ట్రిపుల్ రైడ్ ప్రయాణించరాదని తెలియజేయడం జరిగింది. హెల్మెట్ ధరించి ప్రయాణిస్తున్న వాహనదారులను ప్రశంసించి గులాబీ పువ్వు ఇచ్చి సత్కరించారు.

# అనంతసాగరం మండలంలో ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి.



**అనంతసాగరం జనవరి 18, ప్రజా జ్యోతి:** అనంతసాగరం మండలంలో నందమూరి తారక రామారావు వర్ధంతి కార్యక్రమాన్ని అనంతసాగరం మండల అధ్యక్షులు మెట్టుకూరు కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మెట్టుకూరు కృష్ణారెడ్డి మాట్లాడుతూ తెలుగువారి ఆత్మగౌరవాన్ని కాపాడేందుకు 1983లో పార్టీని స్థాపించి, తెలుగుజాతి ప్రఖ్యాతిని ప్రపంచవ్యాప్తం చేసిన మహానుభావుడు.ఈ కార్యక్రమంలో నెల్లూరు జిల్లా తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు బాబు,నెల్లూరు పార్లమెంట్ తెలుగు యువత కార్యనిర్వాహక కార్యదర్శి కమ్మ ప్రభాకర్ నాయుడు, మెట్టుకూరు మనోజ్, చంద్రశేఖర్ రెడ్డి, వెంకటసుబ్బయ్య, ఎన్టీఆర్ అభిమానులు, టీడీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# దొర్వి లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో పూణే భక్తుల సందడి.



**రుద్రవరం ప్రజా జ్యోతి న్యూస్ జనవరి 18 :** ప్రముఖ దేవాలయం దొర్వి లక్షనరసింహస్వామి ఆలయంలో మధ్యప్రదేశ్ కు చెందిన పూణే భక్తులు సందడి చేశారు. ఆదివారంరుద్రవరం సమీపంలో వెలిసిన దొర్వి లక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో దాదాపు 400 మంది పైగా ఇస్కాన్ భక్తులు నరసింహ స్వామిని దర్శించుకుని ఘనంగా పూజలు నిర్వహించారు. దొర్వి లక్ష్మీ నరసింహ స్వామిపురాతన ఆలయాన్ని పునర్ నిర్మాణం చేపట్టిన తర్వాత ఆలయాన్ని ఇతర రాష్ట్రాల నుంచి భక్తులు సందర్శించుకుంటున్నారు. నిత్యం నీరు ప్రవహించే కోనేరు, అనేక రూపాలలో లక్ష్మీనరసింహస్వామి విగ్రహాలు జలపాతాలతో దొర్వి లక్ష్మీనరసింహస్వామి ఆలయం భక్తులకు కనువిందు చేస్తుంది.

# తెలుగు బేరి వైశ్య భక్తబృందం ఆధ్వర్యంలో పోలేరమ్మకు పూజలు.



**ముత్తుకూరు, జనవరి 18( ప్రజా జ్యోతి)** కృష్ణపట్నం గ్రామానికి చెందిన తెలుగు బేరి వైశ్య భక్త బృందం ఆధ్వర్యంలో గ్రామ దేవత మొలకపోలేరమ్మకు ఆదివారం ప్రత్యేక పూజ కార్యక్రమాలు అంగరంగ వైభవంగా జరిగి నాయి. ప్రతి సంవత్సరం మాదిరిగానే ఏడాది పండుగ సందర్భంగా గ్రామ దేవతకు తెలు గు బేరి వైశ్య భక్త బృందం ఈ కార్యక్రమం చేయడం సాంప్రదాయంగా ఉంది. ఈ నేపథ్యంలో పోలేరమ్మకు ప్రత్యేక పుష్పాలంకరణ చేశారు. స్థానిక భక్తులే కాకుండా ఇతర ప్రాంతాల భక్తులు గ్రామ దేవతను దర్శిం చుకున్నారు. పూజలు చేసుకుని తీర్థప్రసాదాలు తీసుకున్నారు. కార్యక్రమంలో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

# ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా నివాళులర్పించిన ప్రొద్దుటూరు ఎమ్మెల్యే



**జనవరి 18 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్ :** స్వర్గీయ నందమూరి తారకరామారావు 30వ వర్ధంతి సందర్భంగా స్థానిక పొట్టిపాడు రోడ్డు ఎన్టీఆర్ సర్కిల్ దగ్గర ఎన్టీఆర్ గారి విగ్రహానికి నియోజకవర్గ శాసనసభ్యులు నంద్యాల వరదరాజుల రెడ్డి తో కలిసి పూలమాల వేసి నివాళులర్పించిన మాజీ ఎంపీపీ నంద్యాల రాఘవ రెడ్డి, రాష్ట్ర వాల్మీకి బోయ కార్పొరేషన్ డైరెక్టర్ నల్లబోతుల నాగరాజు,మాజీ పట్టణ అధ్యక్షులు ఇవి సుధాకర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ బచ్చల పుల్లయ్య,పట్టణ అధ్యక్షులు చల్లా రాజగోపాల్ యాదవ్, మాజీ కౌన్సిలర్ చెన్నయ్య ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు కార్యకర్తలు నందమూరి అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# 36 మొబైల్ ఫోన్లను రికవరీ చేసిన పోలీసులు



**ఆళ్లగడ్డ ప్రజా జ్యోతి న్యూస్ జనవరి 18 :** ఆళ్లగడ్డ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో 36 మొబైల్ ఫోన్లను సీఐ యుగంధర్ అధ్వర్యంలో పోలీసులు రికవరీ చేశారు. ఆదివారం 6 మందికి మొబైల్ ఫోన్లను పోలీసులు అప్పగించారు. ఈ సందర్భంగా టౌన్ సీఐ యుగంధర్ మాట్లాడుతూ.. ఎన్ఆర్ఎ వెబ్సైట్లో మొబైల్ ఫోన్ పోగొట్టుకున్న వారి వివరాలు పొందుపరచినట్లయితే రికవరీ చేస్తామని సీఐ యుగంధర్ తెలిపారు. జిల్లా ఎస్పీ సునీల్ షోరాన్ ఆదేశాల మేరకు ఫిర్యాదులు అందిన వెంటనే మొబైల్ ఫోన్లను రికవరీ చేసి పోగొట్టుకున్న బాధితులకు అందజేయడం జరిగిందని టౌన్ సిఐ యుగంధర్ వివరించారు.

# ఎన్టీఆర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేద్దాం


ఎమ్మెల్యే అమిలినేని.
ఘనంగా తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు,నట సార్వభౌముడు,తెలుగు ప్రజల ఆరాధ్యుడు ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలు.
స్వగృహంలో ఎన్టీఆర్ గారికి ఘన నివాళి అర్పించిన ఎమ్మెల్యే అమిలినేని.





**కళ్యాణదుర్గం : జనవరి 18,(ప్రజా జ్యోతి),డివిజన్ ఇంఛార్జి శివశంకర్.** :నేటి సామాజిక సామాన్యులను సైతం రాజకీయ అక్షరాలు నేర్పి,సమాజంలో అందరూ సమానమే అన్న వరవడికి శ్రీకారం చుట్టి తన వాక్పటిమతో పార్టీ స్థాపించిన అనదికాలంలోనే ప్రభుత్వాన్ని స్థాపించి అప్పటి వరకు ఉన్న రాజకీయ పాలనను అంతం చేసి ప్రతి పేదవాడు కడుపునిండా భోజనం చేయాలి అనే సంకల్పంతో రెండు రూపాయలకే కిలో బియ్యం అందించి,ప్రతి పేదవాడికి కూడు,గూడు,గుడ్డ అనే నినాదంతో ఢిల్లీ రాజకీయాలను సైతం కంపించేలా చేసి దేశం నలుమూలల తెలుగువాడి పేరు వినిపించేలా చేసిన గొప్ప నాయకుడు అన్న నందమూరి తారక రామారావు గారి 30వ వర్ధంతి సందర్భంగా తన స్వగృహంలో ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి ఘన నివాళి అర్పించిన ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు గారు,తెలుగుదేశం పార్టీ కార్యాలయం ఎన్టీఆర్ భవన్ వద్ద ఎన్టీఆర్ గారి విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించిన టీడీపీ సీనియర్ నాయకులు,మండల,మున్సిపాలిటీ నాయకులు.అక్కడే భారతరత్న,భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించి అనంతరం ఎమ్మెల్యే గారి కార్యాలయం ప్రజావేదిక నందు తెలుగుదేశం పార్టీ జెండాను ఎగురవేసి ఎన్టీఆర్ చిత్ర పటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించిన టీడీపీ నాయకులు.ఈ కార్యక్రమంలో టిడిపి పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది.

# ఎన్టీఆర్ కు ఘనంగా నివాళులర్పించిన టిడిపి నాయకులు



**గుంతకల్లు జనవరి 18 (ప్రజా జ్యోతి):** పేదల పెన్నిధి, తెలుగుదేశం పార్టీ రూపకర్త, తెలుగుజాతి ఆరాధ్య దైవం, విశ్వవిఖ్యాత నటసార్వభౌమ స్వర్గ నందమూరి తారక రామారావు 30వ వర్ధంతి సందర్భంగా గుంతకల్లు పట్టణ టిడిపి అధ్యక్షుడు మొక్కన్న గారి గుణశేఖర్ ఆధ్వర్యంలో శాసనసభ్యుల గుమ్మనూరు జయరాం మరియు గుంతకల్లు మండల ఇన్చార్జి గుమ్మనూరు నారాయణస్వామి సూచనల మేరకు టిడిపి సీనియర్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పట్టణ నడిబొడ్డున ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సీనియర్ నాయకులు మాట్లాడుతూ తెలుగు జాతి ఖ్యాతిని ప్రపంచ నలమూలల విస్తరించిన ఘనుడు, నియంతలకు రాజకీయ ఓటమి రుచి చూపించిన వీరుడు, భూస్వాములను, దొరల ఆదిపత్యాన్ని రూపుమాపే సామాన్యులకు ఎస్సీ ఎస్టీ బీసీలకు రాజ్యాధికారం రాజకీయం అందించిన గొప్ప నాయకుడు ఎన్టీఆర్ అని, పేదల కోసం రెండు రూపాయ లకే కిలో బియ్యం, మహిళలకు ప్రత్యేక రాజకీయ రిజర్వేషన్ ప్రవేశపెట్టి వారి అభ్యున్నతికి తోడుపడ్డారు.దేవుడు ఎలా ఉంటాడో తెలియని మాకు నిజజీవితం లో పౌరాణిక చిత్రా లలో నటించి దేవుడు అంటే ఇలా ఉంటారు అని తెలిపిన గొప్ప నటుడు అని.టిడిపి పార్టీ స్థాపించిన 9 నెలలకే అధికారం చేపట్టిన చరిత్ర ఒక ఎన్టీఆర్ కే చెల్లుతుంది, అదేవిధంగా మన ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం కేవలం 30 రోజుల్లోనే మన నియోజకవర్గానికి వచ్చి గెలుపొందడం ఒక చరిత్ర అని అన్నారు.ఈ కార్యక్రమం లో టిడిపి సీనియర్ నాయకులు ఆమ్లెట్ మస్తాన్ యాదవ్, అంజి,శివన్న, గుజిరి ఖాజా, ఆటో ఖాజా, గవర్నమెంట్ అసిస్టెంట్ ప్లీడర్, న్యాయవాది హేమా ద్రి, ఫజులు రెహమా న్, లక్ష్మీనారాయణ, మాత్ర నాయక్, కౌన్సిలర్ సుధాకర్, అంజలిదేవి, ఉమా దేవి, యాస్మిన్, యుగంధర్, నందీశ్వర్, రాయల వెంకటేష్, అరుణ్, సతీష్ మరియు ముఖ్య నాయకులు కార్యకర్త లు మరియు ఎన్.బి.కె ఫ్యాన్స్ అసోసియేషన్ లింగన్న, ఆర్ పి వెంకటేష్ సతీష్ పాల్గొన్నారు.

# నేషనల్ బాడీ బిల్డర్ వినోద్కిఘన సన్మానం

## ముఖ్య అతిథిగా హాజరైన డోన్ రూరల్ సీఐ



**డోన్ ప్రజా జ్యోతి :** తమిళనాడులో జరిగిన జాతీయ బాడీ బిల్డర్ పోటీల్లో 80 కేజీల విభాగంలో ఉత్తమ ప్రతిభ కనబరచి బంగారు పతకం సాధించిన సీసంగుంతల గ్రామానికి చెందిన కొట్టె వినోద్ కి సీసంగుంతల గ్రామస్థులు ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంకి ముఖ్య అతిథిగా హాజరైన డోన్ రూరల్ సీఐ రాకేష్ మాట్లాడుతూ సీసంగుంతల గ్రామంలో పుట్టిన వినోద్ ఎంతో కష్టపడి బాడీ బిల్డింగ్ పోటీల్లో దేశంలోనే మొదటి స్థానంలో నిలవడం అన్నది గ్రామానికి గర్వకారణమని, యువత ప్రతి ఒక్కరు ఏదో ఒక రంగంలో తమ ప్రతిభను చాటుతూ గ్రామానికి, తల్లితండ్రులకు మంచి పేరు తీసుకుని రావలని, వినోద్ లాంటి వారిని స్ఫూర్తిగా తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సీఐ రాకేష్ తో పాటు గ్రామ సర్పంచ్ సిద్దయ్య, స్ఫూర్తి సేవా సమితి అధ్యక్షుడు స్ఫూర్తి మధు, రామాచారి,రంగారెడ్డి, ఆలామద్దయ్య, చింతలయ్య మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.

# ఘనంగా మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ దేశాయ్ మాధవరావు పుట్టినరోజు వేడుకలు



**నందవరం జనవరి 18 (ప్రజాజ్యోతి):** మండల కేంద్రంలో టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ దేశాయ్ మాధవరావు పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరిగాయి.వారి స్వగృహంలో బాణా సంచి కాల్చి భారీ కేక్ కట్ చేసి టీడీపీ కార్యకర్తలు, అభిమానులు శుభాకాంక్షలు తెలిపి,మంచి మనసున్న నాయకుడికి భారీ ఎత్తునగజమాలతో శుభాకాంక్షలు తెలిపిన సంబ రాలుజరుపుకున్నారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ నా పుట్టినరోజు సందర్భంగా నాకు శుభాకాంక్షలు తెలిపిన నాయకులకు, కార్యకర్తలకు, ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.

# సుంకలమ్మ దేవాలయంలో ఎస్సీ మహిళపై కుల వివక్ష - మాల మహానాడు తీవ్ర ఖండన



**ఎమ్మిగనూరు జనవరి 18(ప్రజా జ్యోతి):** కర్నూలు జిల్లా ఓర్వకల్లు మండలం సోమయాజుల పల్లె గ్రామంలో చోటుచేసుకున్న అమానవీయ కుల వివక్ష ఘటన రాష్ట్ర వ్యాప్తంగా తీవ్ర ఆగ్రహానికి దారితీసింది.ఎస్సీ మాల కులానికి చెందినవారు,ఎస్సీ మానిటరింగ్ కమిటీ సభ్యురాలైన మాల సుజాత సుంకలమ్మ దేవాలయానికి దైవ దర్శనం నిమిత్తం వెళ్లిన సమయంలో, అక్కడ విధులు నిర్వహిస్తున్న పూజారి ఆమెను నీది తక్కువ కులం అంటూ అవమానిస్తూ, దేవాలయంలోకి ప్రవేశం నిరాకరించి, మెట్ల దగ్గరే పూజ చేసుకోవాలని ఆపడం అత్యంత సిగ్గుచేటు చర్యగా మాల మహానాడు పేర్కొంది. ఈ ఘటనపై స్పందించిన మాల మహానాడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాల నరసప్ప మరియు ఎమ్మిగనూరు తాలూకా అధ్యక్షుడు మాల ఉసేనీలు, పత్రికా ముఖంగా తీవ్రంగా ఖండిస్తూ వారు మాట్లాడుతూ ఇది రాజ్యాంగ విరుద్ధం. దేవాలయాల్లో కులం పేరుతో వివక్ష చూపడం నేరం. 21వ శతాబ్దంలో కూడా ఇలాంటి ఘటనలు జరగడం సమాజానికి తలవంచుకునే విషయం” అని మండిపడ్డారు.అలాగే, ఈ ఘటన ఎాజ/ఎూ (అత్యాచారాల నివారణ) చట్టం కింద నేరమని, బాధ్యులైన పూజారిపై తక్షణమే కేసు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని, జిల్లా యంత్రాంగాన్ని మాల మహానాడు డిమాండ్ చేసింది.“దేవాలయాలు సమానత్వానికి ప్రతీకలు కావాలి. దైవస్థానాల్లోనే దళితులకు అవమానం జరిగితే అది కేవలం ఒక వ్యక్తిపై కాదు –– మొత్తం సమాజంపై చేసిన దాడి” అని మాల నరసప్ప, మాల ఉసేనీలు పేర్కొన్నారు.ఈ ఘటనపై తక్షణమేబాధితురాలికి న్యాయం చేయాలని,దేవాలయంలో అందరికీ సమాన హక్కుతో దర్శనం కల్పించేలా చర్యలు తీసుకోవాలని,ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వ స్థాయిలో స్పష్టమైన ఆదేశాలు జారీ చేయాలనిమాల మహానాడు గా డిమాండ్ చేశారు.

# ఎన్టీఆర్ పట్టుదలే తెదేపా విజయానికి తారకమంత్రం

- సంక్షేమ పథకాలతో ప్రజాక్షేమం ఖాయం
- కిలో.రూ.2ల బియ్యం పథకం ప్రవేశపెట్టింది అన్న ఎన్టీఆర్..
- అన్న అడుగుజాడల్లో నడుద్దాం ఆశయాలను నెరవేరుద్దాం...
- ఎన్టీఆర్ వర్ధంతి సభలో మహమ్మద్ జమాల్ ఖాన్



**చింతూరు జనవరి 18.ప్రజాజ్యోతి :** తలపెట్టిన పనిని పూర్తి చేయడంలో తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు , అన్న నందమూరి తారకరామారావు పట్టుదల, స్ఫూర్తి తెదేపా పార్టీ విజయానికి తారక మంత్రంలా పని చేసిందని , దాన్ని పాటించడమే యుగపురుషుడికి అందరూ ఇచ్చే ఘననివాళి అని చింతూరు టిడిపి మండల అధ్యక్షులు మహమ్మద్ జమాల్ ఖాన్ ఎన్టీఆర్ 30వ వర్ధంతిని పురస్కరించుకుని ఆదివారశీ టిడీపీ మండల కమిటీ ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన వర్ధంతి సభ కార్యక్రమంలో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఎన్టీఆర్ భౌతికంగా ప్రజలకు దూరమై 30 ఏళ్ళు అయ్యిందని, అయినా జన హృదయాల్లో ఆయన చిరస్థాయిగా నిలిచిపోయారని కొనియాడారు. తెలుగు జాతి వారికి తెలుగు వారుగా గుర్తింపు లేక మద్రాసీలుగా ముద్రపడినప్పుడు ఎన్టీఆర్ ఆ ముద్రను తుడిచివేశారని, తెలుగు జాతి యశస్సును దశదిశలా చాటారని ఉద్ఘాటించారు.

# గురువింద కథలు చెప్పడం ప్రొద్దుటూరు మాజీ ఎమ్మెల్యేకి అలవాటే! - జి. వి. ప్రవీణ్



**జనవరి 18 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్ :** టిడిపి మాజీ ఇంచార్జ్ జి.వి. ప్రవీణ్ కుమార్ రెడ్డి ఆది వారం స్థానిక ఆయన నివాసంలో విలేఖ రుల ఏర్పాటు చేసి, ముందుగా దివంగత మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ 30వ వర్ధంతి సందర్భంగా నివాళులర్పించారు. అనం తరం మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి జూదం పై మాట్లాడటం హాస్యాస్పదంగా వుందని, గతంలో ఆయన ఎమ్మెల్యే గా, వైసీపీ అధికారంలో వున్న సమయంలో కోడిపందేలు, జూదం నిర్వహించ లేదని మాట్లాడిన ఆయన కడప జిల్లాలో జూదాన్ని ప్రవేశ పెట్టింది వైసీపీ హయాంలోనే అని గుర్తించాలన్నారు. గత వైసీపీ హయాంలో సంక్రాంతి సందర్భంగా కోడి పందాలు కాక అష్టాచమ్మా, అంత్యాక్షరీ నిర్వహించారా అని ప్రశ్నించారు. ప్రొద్దుటూరు లో స్వయంగా రాచమల్లు ఇంట్లో, ఆయన నివాసానికి సమీపంలో ఓ పాఠశాల లో జూదం నిర్వహించిన రాచమల్లు ప్రస్తుతం వాటిపై విమర్శిస్తే ప్రజలు నవ్వుకుంటున్నారన్నారు. అదే విధంగా ఆయన ఇటీవల విలేఖరుల సమావేశంలో వన్ టౌన్ సిఐ శ్రీరామ్ ను ప్రశంసించారని, ఇదంతా కేవలం బావమరిది, మున్సిపల్ వైస్ ఛైర్మన్ పాతకోట బంగారు మునిరెడ్డికి వన్ టౌన్ పరిధిలో ఎటువంటి ఇబ్బందులు లేకుండా, టిడిపి పార్టీలో వుంటూ పోలీసులు వారికి అనుకూలంగా వ్యవహరించక పోతే ట్రాన్స్ఫర్ చేయించాలని వ్యక్తులతో ఆయనకున్న చీకటి ఒప్పందాల వలనే అని విమర్శించారు. గతంలో వారి పార్టీ అధికారంలో వుండి, ఆయన ఎమ్మెల్యే గా వున్న సమయంలో ఎమ్మెల్సీ రమేష్ యాదవ్ ను బెదిరించిన వారిని ఎందుకు అరెస్టు చేయించలేదని, నిజాయితీగా పనిచేసే ఏఎస్పీ చక్రవర్తి ని బదిలీ చేయించడం, అప్పట్లో ప్రొద్దుటూరు టూ టౌన్ సిఐ ద్వారా ప్రతిపక్ష నాయకులపై తప్పుడు కేసులు పెట్టించిన ఆయన ప్రస్తుతం టిడిపి పాలనలో పోలీసులు సమర్థవంతంగా విధులు నిర్వహించారని ఇలా రహస్య మిత్రుల కోసం రాజకీయాలు చేయడం తగదన్నారు. ఇకపై తమ పార్టీ అది నాయకులు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి లోకేష్ ని విమర్శిస్తే తానూ పరూష పదజాలంతోనే విమర్శిస్తానని స్పష్టం చేశారు. ప్రతిపక్ష నాయకునిగా ప్రజల తరపున ప్రజా సమస్యలపైనే పోరాటం చేయాలే తప్పా ఇలాంటి చర్యల వలన ప్రజలు హర్షించరని సూచించారు.

# ప్రజాజ్యోతి క్యాలెండర్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే కూన రవికుమార్

- ప్రజాజ్యోతి పత్రిక ప్రజాస్వామ్య విలువలకు అద్దం పడుతోంది
- ప్రభుత్వానికి ,ప్రజలకు మధ్య వారధిలా పత్రికా సేవలు
- ఎమ్మెల్యే , రాష్ట్ర పి.యూ.సి చైర్మెన్ కూన రవికుమార్



**పొందూరు ,ప్రజాజ్యోతి న్యూస్ :**నూతన సంవత్సరం సందర్భంగా రూపొందించిన ప్రజాజ్యోతి క్యాలెండర్ ను పొందూరు మండలం పెనుబర్తి గ్రామంలో తన నివాసం వద్ద ఆమదాలవలస ఎమ్మెల్యే , రాష్ట్ర పి.యూ.సి చైర్మెన్ కూన రవికుమార్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాజ్యోతి పత్రిక ప్రజల పక్షాన నిలబడి ,విలువలతో కూడిన వార్తలను ప్రజలకు చేరవేస్తుందని ప్రశంసించారు. సామాజిక అంశాలు ,ప్రజా సమస్యలు , ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ,అభివృద్ధి కార్యక్రమాలను ప్రజాజ్యోతి సమర్థవంతంగా ప్రతిబింబిస్తోంది అని తెలిపారు. ప్రజలకు ,ప్రభుత్వానికి మధ్య వారధిలా పనిచేస్తూ ప్రజా సమస్యలను ప్రభుత్వానికి చేరవేయడంలో విశేషంగా కృషి చేస్తుందన్నారు. ప్రజాజ్యోతి పత్రిక ప్రారంభం నాటి నుండి దిన దినాభివృద్ధి చెందుతూ అందరి విశ్వాసాన్ని పొందుతూ ,ఆధునిక సాంకేతికతను వినియోగిస్తూ వార్తా రంగంలో ముందుకు సాగుతోందన్నారు. భవిష్యత్ లో కూడా ప్రజల గొంతుగా నిలబడి ,మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా పి. ఎ. సి.ఎస్ మాజీ అధ్యక్షులు కూన వెంకట సత్యన్నారాయణ ప్రజాజ్యోతి క్యాలెండర్ ను ఆవిష్కరించారు.రాష్ట్ర నాగవంశ వెల్ఫేర్ కార్పొరేషన్ డైరెక్టర్, పొందూరు టిడిపి మండల మహిళా అధ్యక్షురాలు అనకాపల్లి విజయలక్ష్మీ శ్రీనివాస రావు , రాంబిల్లి నాగరాజు , అనకాపల్లి చిన్న , రాంబిల్లి శ్రీను , తదితరులు పాల్గొన్నారు.

# మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం పునరుద్ధరించాలని ఇంటింటి ప్రచారం



**అనంతసాగరం జనవరి 18,ప్రజా జ్యోతి:**కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కొత్త విబి జీ రాశీ జీ స్కీం రద్దు చేయాలని పాత మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం పునరుద్ధరించాలని జనవరి 18వ తేదీ నుండి 21వ తేదీ వరకు గ్రామ గ్రామాన ఇంటింటి ప్రచారం నిర్వహించాలని సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటి ఇచ్చిన పిలుపు లో భాగంగా ఆదివారం అనంతసాగరం మజారా సంజీవ నగరం గ్రామం నందు ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.మొదట ఉపాధి హామీ కొరకు ఇంటింటి ప్రచారం వాల్ పోస్టర్ లు ఆవిష్కరణ చేశారు.అనంతరం సంజీవ నగరం ఎస్ సి కాలని మరియు గిరిజన కాలని నందు ఇంటింటి ప్రచారం నిర్వహిస్తూ కర పత్రాలు పంచడం జరిగింది..ఈ సందర్భంగా సిపిఎం పార్టీ అనంతసాగరం మండల కార్యదర్శి అన్వర్ బాషా మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలో వ్యవసాయ కూలీలకు,పేద రైతులకు ఇతర వృత్తిదారులకు పని కల్పించి ఆకలి చావుల నివారణకు గ్రామాల్లో వలసలు తగ్గించడానికి 2005 సంవత్సరంలో సిపిఎం పార్టీ మరియు వామపక్షా పార్టీలు మహాత్మా గాంధీ గ్రామీణ జాతీయ ఉపాధి హామీ చట్టం చేయాలని యూపీఏ ప్రభుత్వం మీద ఒత్తిడి చేసి పాత మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం తీసుకుని వచ్చిందన్నారు. ఇప్పుడు ఆ చట్టం రద్దు చేసి దాని స్థానంలో మోడీ ప్రభుత్వం కొత్తగా "విబి జీ రామ్ జీ" స్కీం తీసుకొని వచ్చిందని అన్నారు.కొత్త వచ్చిన స్కీం ఉపాధి హక్కును దెబ్బతీసే విధంగా ఉన్నదని అన్నారు.పాత ఉపాధి హామీ చట్టంలో కేంద్ర ప్రభుత్వం 90% నిధులు ఇస్తే, రాష్ట్రాలు 10% నిధులు భరాయించేవి కానీ ఈ కొత్త స్కీం లో 60 శాతం కేంద్ర ప్రభుత్వం నిధులు 40శాతం రాష్ట్రాల నిధులు కేటాయించాలని చెప్పడం జరిగిందనీ అన్నారు. అంటే ఇప్పటికే అప్పుల్లో ఉన్న రాష్ట్ర ప్రభుత్వాలు ఈ పథకానికి నిధులు కేటాయించలేవు అంతేకాదు ఏదైనా రాష్ట్రాలునిధులు లేక పెట్టక పోతే కేంద్రం ప్రభుత్వం నిధులు ఇవ్వదు. ఆ విధంగా ఈ పథకాన్ని క్రమేపి ఎత్తివేసే దురుద్దేశంతోనే కేంద్ర ప్రభుత్వం ఈ పథకాన్ని తెచ్చిందన్నారు. వందరోజుల పనికి బదులు 125 రోజులు పెంచామని ప్రచారం చేస్తున్నారు తప్ప సంవత్సరంలో 60 రోజులు పనుల నిలుపుదల చేయాలని ఈ స్కీమ్ లో ఉందని ఇది ప్రజలకు చెప్పడం లేదన్నారు. 2005 మహాత్మా గాంధీ ఉపాధి హామీ చట్టంలో అడిగిన వారందరికీ పనులు కల్పించాలని ఉన్నది, కానీ ఈ కొత్త చట్టంలో పని హక్కు లేదు .కేంద్ర ప్రభుత్వం కేటాయించే నిధుల కంటే ఎక్కువ ఖర్చు అయితే ఆ భారాన్ని రాష్ట్రాలే భరించాలి అందువల్ల ఆర్థిక భారంతో అప్పుల్లో ఉన్న రాష్ట్రాలు ఈ పథకాన్ని అమలు చేయలేవు,ఇటువంటి దుర్మార్గ పథకాన్ని రాష్ట్రం లో ఉండే అధికార పక్షం అయిన తెలుగుదేశం, జనసేన, ప్రధాన ప్రతిపక్ష వైసిపి పార్టీలు కేంద్ర ప్రభుత్వానికి మద్దతుగా ఆమోదించడం సిగ్గుచేటు అన్నారు. ప్రజలకు ద్రోహం చేసే ఈ పథకాన్ని రద్దుచేసి పాత ఉపాధి హామీ గ్రామీణ చట్టాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ అనంతసాగరం మండల కమిటి సభ్యులు ఉప్పలపాడు మస్తాన్, రాటకొండ పెంచలనాయుడు, నాగులూరు వెంకటేష్ మరియు సంజీవనగరం ఎస్ సి కాలని మరియు గిరిజన కాలని ప్రజలు పాల్గొన్నారు.

# తెలుగు ప్రజల గుండెల్లో చిరస్మనీయుడు ఎన్టీఆర్

- ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళు లర్పించిన డిసిసి బ్యాంక్ చైర్మన్ సూర్యనారాయణ రెడ్డి



**బద్వేల్ జనవరి 18 (ప్రజా జ్యోతి న్యూస్) :** తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు నందమూరి తారక రామారావు 30,వర్ధంతి సందర్భంగా ఆదివారం నెల్లూరు రోడ్డులోని ఎన్టీఆర్ విగ్రహానికి డిసిసి బ్యాంక్ చైర్మన్ మశీచూరు సూర్యనారాయణ రెడ్డి పలువురు టిడిపి నాయకులు కార్యకర్తలు కలిసి ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు, అనంతరం సూర్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ తెలుగు ప్రజల ఆత్మ గౌరవాన్ని ప్రపంచశీ గుర్తించేటట్లు చేసిన యుగపురుషుడు ఎన్టీఆర్ అన్నారు, వారు అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి పేదల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారన్నారు, వారు ప్రవేశపెట్టిన అనేక పథకాలను పేద ప్రజలకు ఇప్పటికీ అందిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రివర్యులు నారా లోకేష్, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కు వారు అభినందనలు తెలిపారు, పార్టీ స్థాపించి అనతి కాలంలోనే అధికారంలోకి వచ్చిన ఎన్టీఆర్ రాష్ట్ర ప్రజల సేవే పరమావధిగా అహర్నిశలు శ్రమించిన గొప్ప నేతని వారు ఎన్టీఆర్ సేవలను కొనియాడారు, ఆంధ్రుల అన్నగా పిలవబడి ఎన్టీఆర్ తెలుగు తమ్ముళ్లు ఘనంగా స్మరించుకోవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు, నేటి యువత ప్రతి ఒక్కరు ఎన్టీఆర్ ఆశయా సాధన కోసం పనిచేస్తూ వారి అడుగుజాడల్లో నడవాలని వారు ఆకాంక్షించారు, ఈ కార్యక్రమంలో డాక్టర్ రాజశేఖర్, కొంకుల రాంబాబు, అరవ శ్రీనివాసులు రెడ్డి, చెరుకూరి రవి కుమార్, భైరవ ప్రసాద్, బీరం జయరాం రెడ్డి , బుల్లెట్ కృష్ణారెడ్డి, గాజులపల్లి శంకర్ రెడ్డి, కొలవలి వేణుగోపాల్, స్వప్న బార్ నరసారెడ్డి, పంగాశ్రీకాంత్ రెడ్డి, పాటూరు రాధాకృష్ణారెడ్డి, బాలయ్య, ప్రసాద్ రెడ్డి, తోపాటు పలువురు టిడిపి నాయకులు కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# యన్ టి ఆర్ విగ్రహావిష్కరణ చేసిన ఎమ్మెల్యే.



**జనవరి 18 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్ :** పెండ్లిమర్రి మండలం రేపల్లె గ్రామంలో ఎన్టీఆర్ అభిమాని బాలకృష్ణ ఏర్పాటు చేసిన విగ్రహాన్ని ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి ఆవిష్కరించారు. ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా ఈ కార్యక్రమంలో పాల్గొన్నందుకు ఎంతో సంతోషంగా ఉందని ఎమ్మెల్యే చైతన్య రెడ్డి తెలిపారు. పేదవాడి కడుపు నింపడానికి కోసం అప్పట్లో తెలుగుదేశం పార్టీని ఆవిర్భవించిన ఎన్టీఆర్ తెలుగు ప్రజల గుండెల్లో చిరస్మరణీయంగా నిలిచిపోయారని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ గంగిరెడ్డి ఎన్టీఆర్ అభిమాని బాలకృష్ణ కుటుంబ సభ్యులతో పాటు గ్రామ తెదేపా నాయకులు కార్యకర్తలు మండల నాయకులు పాల్గొన్నారు.

# నందవరంలో ఘనంగా స్వర్గీయ ఎన్టీఆర్ గారి 30వ వర్ధంతి వేడుకలు



**నందవరం జనవరి 18 (ప్రజాజ్యోతి):** మండల కేంద్రంలోని తెలుగుదేశం పార్టీ కార్యాల యంలో ఎమ్మెల్యే బివి జయ నాగేశ్వర రెడ్డి ఆదేశాల మేరకు ఆదివారం టీడీపీ వ్యవస్థాపకులు, స్వర్గీయ తారకరామారావు 30 వర్ధంటి కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగి ంది. ముందుగా ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించిన మాజీ జడ్పీ వైస్ పుష్పవతి, మండల అధ్యక్షులు కాసిం వలి. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ టిడిపి వ్యవస్థాపకులు స్వర్గీయ ఎన్టీఆర్ ప్రజల మనసులో చిరస్థాయిగా నిలిచి ఉంటా రని అన్నారు. అన్న గారు అందించిన అభివృద్ధి, సంక్షేమం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రజలు ఎన్నటికీ మరువరన్నారు. అయన అడుగు జాడల్లోనే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయు డు, మంత్రి నారా లోకేష్, కొనసాగుతూ ఎమ్మెల్యే బివి జయనాగేశ్వర రెడ్డి లాంటి నాయకు లను ప్రజల్లో మమేకం చేస్తూ రాష్ట్ర అభివృద్ధి కోసం కృషి చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో నందవరం మండల ప్రధాన కమిటీ సభ్యులు, టీడీపీ అనుబంధ సంఘాలు, గ్రామ టీడీపీ గ్రామ కమిటీ నాయకులు, కార్యకర్తలు, నందమూరి అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది.


# ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే విజయమ్మ యువనేత రితేష్ రెడ్డి



**బద్వేల్ జనవరి 18 (ప్రజా జ్యోతి న్యూస్) :** తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు 30వ వర్ధంతి సందర్భంగా తెలుగుదేశం పార్టీ మాజీ ఎమ్మెల్యే విజయమ్మ, టిడిపి ఇన్చార్జ్ రితేష్ రెడ్డి, కూటమి అభ్యర్థి బొజ్జ రోషన్న ఆధ్వర్యంలో బద్వేల్ పట్టణం నెల్లూరు రోడ్డులోని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నందమూరి తారక రామారావు తెలుగుదేశం పార్టీని స్థాపించి 9 నెలల్లోనే ఏదైనా ప్రాంతీయ పార్టీ అధికారంలోకి వచ్చిందంటే అది ఏకైక పార్టీ తెలుగుదేశం పార్టీ అని అధికారంలోకి రావడంతో పాటు బడుగు బలహీన వర్గాలకు రాజకీయ రిజర్వేషన్లు కల్పించి వారి రాజకీయ అభివృద్ధి కోసం, సమ సమాజ ఏర్పాటు కోసం కృషి చేయడం జరిగిందన్నారు. తెలుగుదేశం పార్టీ ప్రభుత్వంలో అనేకమంది బడుగు బలహీన వర్గాలని మంత్రులుగా, రాజ్యసభ సభ్యులుగా, ఎమ్మెల్సీలుగా, ఎంపీలుగా ఎంతో మందిని తీర్చిదిద్దిన ఘనత నందమూరి తారక రామారావుకి దక్కిందన్నారు. సామాన్య ప్రజలు అభివృద్ధి కోసం వృధాప్య పెన్షన్లు, వితంతు పెన్షన్లు, పక్క గృహ నిర్మాణాలు వంటి అనేక రకాల సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టిన ఘనత ఎన్టీఆర్ గారిదని కొనియాడారు. ఆయన బాటలో నేటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కూడా వారి ఆశయాలు ముందుకు తీసుకువెళ్తూ యువత అభివృద్ధి కోసం నిరుద్యోగ నిర్మూలన కోసం నిరంతరం కృషి చేస్తున్నారని అన్నారు. తాను మరణించిన తర్వాత కూడా ఆయన ప్రారంభించిన పథకాలను ఇప్పటివరకు కూడా అన్ని రాజకీయ పార్టీలు పేర్లు మారుస్తూ అవ్వే పథకాలను కొనసాగిస్తా ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు భారీ ఎత్తున పాల్గొన్నారు.


# ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన నాయకుడు ఎన్టీఆర్

- తెలుగు జాతి ఆత్మ గౌరవాన్ని ప్రపంచానికి చాటిన మహానుభావుడు
- ఆంధ్రరాష్ట్ర నాగవంశ వెల్ఫేర్ కార్పొరేషన్ చైర్మెన్ ఎరుబోతు రమణారావు



**విజయవాడ , ప్రజాజ్యోతి న్యూస్:** సమాజమే దేవాలయం ,ప్రజలే దేవుళ్ళు అనే నినాదంతో తెలుగువాడి ఖ్యాతిని ఖండాతరాల్లో విశ్వవ్యాప్తం చేసిన రాజకీయ మహోన్నతుడు ఎన్టీఆర్ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచి పోయారని ఆంధ్రరాష్ట్ర నాగవంశ వెల్ఫేర్ కార్పొరేషన్ చైర్మెన్ ఎరుబోతు రమణారావు అన్నారు. తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు ,ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు వర్ధతి వేడుకలను విజయవాడ 57 వ డివిజన్ ఎన్టీఆర్ నగర్ లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముందుగా ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి , మహిళలకు ,పిల్లలకు చీరలు ,పండ్లు పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలుగుజాతి ఆత్మ గౌరవాన్ని ప్రపంచానికి చాటిన మహానుభావుడు ఎన్టీఆర్ అని కొనియాడారు. రాజకీయాల్లో విలువలు , సంక్షేమ పాలన ,పేదల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపిన గొప్ప నాయకుడిగా ఆయన చేసిన సేవలను ఈ సందర్భంగా గుర్తు చేశారు. తెలుగు జాతి ఖ్యాతిని ,కీర్తిని ప్రపంచ మొత్తానికి తెలియజేసిన ఏకైక వ్యక్తి ఎన్టీఆర్ అని కొనియాడారు. రాజకీయాల్లో యువతకు ప్రాధాన్యత మహిళలకు సైతం సమున్నత గౌరవం కల్పించిన వ్యక్తి ఎన్టీఆర్ అని పేర్కొన్నారు. ఎన్టీఆర్ స్థాపించిన తెలుగుదేశం పార్టీ చంద్రబాబు నాయుడు నాయకత్వం లో రాష్ట్ర అభివృధి కి ఎంతగానో కృషి చేస్తున్నారన్నారు. రాష్ట్రం సంక్షేమ దిశగా వెళ్లాలంటే చంద్రబాబు నాయకత్వం తోనే సాధ్యమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు , కార్యకర్తలు,ప్రజలు పాల్గొన్నారు.

# కీర్తి శేషులు నందమూరి తారక రామారావు కి నివాళి లు అర్పించిన టిడిపి నాయకులు



**బ్రహ్మంగారిమఠం – ప్రజా జ్యోతి జనవరి18 :** తెలుగు జాతి గర్వించదగ్గ మహానాయకుడు తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు అని తెలుగు దేశం పార్టీ మండల అధ్యక్షులు చెన్నుపల్లి సుబ్బారెడ్డి, కడప జిల్లా తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు కానాల మల్లికార్జునెడ్డి అన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ నందమూరి తారక రామారావు 30 వర్ధంతి సందర్భంగా మండల కేంద్రంలోని కమ్మవారి సత్రంలో ఉన్న ఎన్టీఆర్ విగ్రహం వద్ద పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మండల కేంద్రంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో రామారావు చిత్రపటానికి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల నాయకులు ముడుమాల పోలిరెడ్డి, ఎస్సార్ శ్రీనివాసులు రెడ్డి, సర్పంచ్ నారాయణ,మాలి నేని రామయ్య , శీలం నరసింహ గౌడ్,మాధవ నాయుడు, సారే రామానాయుడు , ఆది బోయిన గురయ్య,ఆవుల దస్తగిరి నాయుడు ,కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నందమూరి తారక రామారావు పై అభిమానంతో మైదుకూరు శాసనసభ్యులు పుట్టా సుధాకర్ యాదవ్ ఆదేశాల మేరకు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు , పుట్టా అభిమానులు ఆవుల దస్తగిరి నాయుడు, రెడ్ల దిన్నె నాగ ఖాదరయ్య, ఇటుకుల ప్రసాద్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల తెలుగుదేశం నాయకులు ముడుమాల పోలిరెడ్డి, ఎస్సార్ శ్రీనివాసులు రెడ్డి పాల్గొని ప్రారంభించారు. ఈ అన్నదాన కార్యక్రమం లో ఎన్టీఆర్ అభిమానులు కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

# మైదుకూరు పట్టణంలో ఎన్టీఆర్ 30వ వర్ధంతి సందర్బంగా టీడీపీ నేతల నివాళులు



**జనవరి 18 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్ :** ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి.ఈ సందర్భ ంగా నేతలు మాట్లాడుతూ టీడీపీ పార్టీ ని స్థాపించి బడుగు బలహీన వర్గాలకు ఆశాజ్యోతి గా నిలించిన మహనీయులు ఎన్టీఆర్ అన్నారు. పేదలకు రెండు రూపాయలు కు బియ్యం సామాజిక న్యాయం మహిళలకు గౌరవం చేకూర్చిన వ్యక్తి ఎన్టీఆర్ అన్నారు. ఎన్టీఆర్ విగ్రహం కు పూలమాల వేసి నివాళులు అర్పించారు..జోహార్ అంటూ నినాదాలు చేశారు. ఈకార్యక్రమంలో మైదుకూరు పట్టణ అధ్యక్షులు దాసరి బాబు ,మార్కెట్ యార్డ్ చైర్మన్ ఏపీ రవీంద్ర,టీడీపీనేత మేకలశ్రీనివాసులు,సొసైటీ చైర్మన్ పాశం మారుతీ ,దువ్వూరు మండల అధ్యక్షుడు రమణారెడ్డి ,చాపాడు అధ్యక్షుడు సుధాకర్ రెడ్డి, సర్పంచ్ జయబారత్ రెడ్డి, నియోజకవర్గ టీడీపీ నేతలు పాల్గొన్నారు.

# సింగిల్ విండో ఈశ్వరయ్య దివ్యాంగులకు నిత్యవసరాల వితరణ.

దాతల చేయూత -- దివ్యాంగుల జీవితాలకు సంపూర్ణ భవిత.

మున్సిపల్ చైర్మన్ వల్లెపు వరప్రసాద్



**జనవరి 18 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్ :** ఎవరెస్టు శిఖరాన్ని అధిరోహించిన ఒక అంధవికలాంగుడిని, అంధమహిళల వరల్డ్ కప్ లో విజేతలైన భారతీయ మహిళా అంధులను, ప్యారా ఒలంపిక్స్ లో తమ అద్భుతమైన ప్రతిభతో స్వర్ణపతకాలు సాధించిన తీవ్రవికలాంగులను స్ఫూర్తిగా తీసుకొని, మనదివ్యాంగులు వివిధ రంగాలలో తమ శక్తిసామర్థ్యాలను నిరూపించుకొని, నిజజీవితంలో విజేతలుగా నిలవాలని ఆకాంక్షిస్తున్నట్లు, అటువంటి ప్రత్యేక ప్రతిభావంతులైన దివ్యాంగులకు తమ తోడ్పాటు ఎల్లప్పుడూ ఉంటుందని మున్సిపల్ చైర్మన్ వల్లెపు వరప్రసాద్ పేర్కొన్నారు. ప్రముఖ వైఎస్ఆర్సిపి సీనియర్ నేత సింగిల్ విండో ఈశ్వరయ్య జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక ముద్దనూరు రోడ్డులోని వికలాంగుల కమ్యూనిటీ భవనంలో ఏర్పాటుచేసిన ఒక కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన వరప్రసాద్, కో ఆప్షన్ మెంబర్ దాసరి చంద్రమౌళితో కలిసి ఈశ్వరయ్య కుటుంబ సభ్యులు సమకూర్చిన నిత్యవసర సరుకులను 20 మంది దివ్యాంగుల కుటుంబాలకు పంపిణీ చేశారు. ఈసందర్భంగా వక్తలు మాట్లాడుతూ పులివెందుల మండలం వెంకటాపురం గ్రామంలో పేద కురుబ కుటుంబంలో జన్మించి, ఎంతోకష్టపడి, శ్రమకోర్చి, స్వయంకృషితో ఉన్నత స్థాయికి ఎదిగి, సేవాతత్పరతతో తానుసంపాదించిన దాంట్లో కొంత మొత్తాన్ని అనాథలు, నిరుపేదలు, వికలాంగులకు ప్రతి ఏటా సమాజసేవా కార్యక్రమాలు చేపడుతున్న ఈశ్వరయ్య నిండు నూరేళ్లు, ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షిస్తున్నట్లు పేర్కొన్నారు. అనంతరం దివ్యాంగులకు స్వీట్లు, పండ్లు పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో వికలాంగుల నెట్ వర్క్ అధ్యక్షులు డాక్టర్ ఇరికిరెడ్డి రఘునాథరెడ్డి, కార్యదర్శి సునీల్, మున్సిపల్ కోఆప్షన్ మెంబర్ దాసరి చంద్రమౌళి, ధర్మవరం వికలాంగుల సంఘం నాయకులు ఆంజనేయులు, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# మీ కోసం కాల్ సెంటర్ 1100 సేవలను వినియోగించుకోండి

నేడు సభాభవన్ లో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ నిర్వహణ

ప్రతి సోమవారం ఉదయం 9.30 నుంచి ఉ.10 గంటల వరకు డయల్ యువర్ కలెక్టర్

ఫోన్ చేయవలసిన ల్యాండ్ లైన్ నెం.08562-244437

డీఆర్వో విశ్వేశ్వర నాయుడు

**జనవరి 18 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్ :** ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ఇప్పటికే ప్రారంభించిన మీ కోసం కాల్ సెంటర్ 1100 సేవలను వినియోగించు కోవాలని డీఆర్వో విశ్వేశ్వర నాయుడు ఆదివారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. అర్జీదారులు దాఖలు చేసిన తమ అర్జీలు ఇప్పటికీ పరిష్కారం కాకపోయినా, లేదా తమ ఫిర్యాదులకు సంబంధించిన సమాచారం తెలుసుకోవడానికి 1100 నెంబర్ కు కాల్ చేయవచ్చునన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యలకు పరిష్కారం పొందాలని డిఆర్వో కోరారు.

సభాభవన్ లో పిజిఆర్ఎస్ నిర్వహణ...ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించి వాటిని పరిష్కరించే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ ను ఈ సోమవారం సభాభవన్ లో నిర్వహిస్తున్నట్లు డీఆర్వో విశ్వేశ్వర నాయుడు తెలిపారు. అర్జీదారులు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవడానికి మీకోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్ వెబ్సైట్ నందు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవచ్చునుప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ అర్జీల స్వీకరణ కార్యక్రమాన్ని జిల్లా కేంద్రంతో పాటు మండల, మున్సిపల్ స్థాయిలో కూడా నిర్వహిస్తామన్నారు. అర్జీదారులు ఈ విషయాన్ని గమనించి తమ ఫిర్యాదులను సమీపంలోని మండల కార్యాలయాలు లేదా మున్సిపల్ కార్యాలయాలలో కూడా సమర్పించుకోవ చ్చునన్నారు.

డయల్ యువర్ కలెక్టర్ కార్యక్రమం...డయల్ యువర్ కలెక్టర్ కార్యక్రమాన్ని సోమవారం ఉదయం 9.30 నుండి 10 గంటల వరకు జరుగుతుందన్నారు.ప్రజలు 08562-244437 ల్యాండ్ లైన్ నెంబరుకు ఫోన్ చేసి తమ సమస్యలను విన్నవించుకోవచ్చునన్నారు. ప్రజలు ఈ విషయాన్ని గుర్తించి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని డీఆర్వో ఆ ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

# తెలుగుజాతి ఆత్మగౌరవ ప్రతీక ఎన్టీఆర్‌కు ఘన నివాళులు

గౌరీదేవిపేటలో వైభవంగా 30వ వర్ధంతి వేడుకలు



**ఎటపాక,జనవరి 18,ప్రజాజ్యోతి:** తెలుగుజాతి ఖ్యాతిని ఖండాంతరాలకు చాటిచెప్పిన మహానాయకుడు ,విశ్వవిఖ్యాత నటసార్వభౌముడు,మాజీ ముఖ్య మంత్రి స్వర్గీయ డాక్టర్ నం దమూరి తారక రామారావు 30వ వర్ధంతి వేడుకలు పోలవరం జిల్లా,ఎటపాక మండ లం ,గౌరీదేవిపేట గ్రామ పంచాయతీలో ఆదివారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామంలో ఏర్పాటు చేసిన ఎన్టీఆర్ విగ్రహానికి,చిత్రపటానికి గ్రామ నాయ కులు,ప్రజాప్రతినిధులు, అభిమానులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గౌరీదేవిపేట గ్రామ కమిటీ అధ్యక్షుడు అమరవరపు రాము, సర్పంచ్ ఉలవల శివ కనకరాజు,ఉప సర్పంచ్‌లు హాజరయ్యారు.తొలుత ఎన్టీఆర్ స్మృత్యర్థం కొబ్బరికాయ కొట్టి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూౌపేదల పెన్నిధిగా,తెలుగువారి ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచిన ఎన్టీఆర్ ఆశయాలు నేటికీ ప్రతి తెలుగువారికి స్ఫూర్తినిస్తున్నాయని అన్నారు. ఆయన ప్రవేశపెట్టిన అనేక సంక్షేమ పథకాలు తెలుగు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయాయని కొనియాడారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మడకం నరసింహారావు,ఆకుల పుల్లారావు,మల్లెల లక్ష్మణరావులతో పాటు తుర్రం చిట్టయ్య, ములకలపల్లి బాబు, మేటికోటి విజయ్, కొత్తపల్లి జానకిరామయ్య, ఆకుల కొండలరావు, ములకలపల్లి వెంకన్న,వాడపల్లి రాంబాబు,షేక్ రఫీ,జంగాల చిన్న, బొమ్మగాని వెంకటరావు, కాటిబోయిన నాగేశ్వరరావు తదితరులు పాల్గొని నివాళులర్పించారు.అభిమానులు పెద్ద ఎత్తున తరలివచ్చి "జోహార్ ఎన్టీఆరు అంటూ నినాదాలు చేయడంతో గ్రామ పరిసరాలు మారుమోగాయి.

# ఎన్టీఆర్ పట్టుదలే టీడీపీ విజయానికి తారకమంత్రం!

పురుషోత్తపట్నంలో ఘనంగా అన్న ఎన్టీఆర్ 30వ వర్ధంతి

విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన నేతలు

తెలుగు జాతి ఆత్మగౌరవానికి ప్రతీక ఎన్టీఆర్

సినీ,రాజకీయ రంగాల్లో అజరామర కృషితో ప్రజల హృదయాల్లో చిరస్థానం

రూ.2ల బియ్యం పథకంతో పేదల ఆకలి తీర్చిన మహానేత

సంక్షేమ పాలనకు బాటలు వేసిన దార్శనికుడు

ఎన్టీఆర్ ఆశయాల అమలే నిజమైన నివాళి

వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్న నేతలు,కార్యకర్తలు,అభిమానులు





**ఎటపాక,జనవరి 18,ప్రజాజ్యోతి:** తలపెట్టిన పనిని పూర్తి చేసే దృఢ సంకల్పం,అచంచలమైన పట్టుదలే తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు,యుగపురుషుడు నందమూరి తారకరామారావు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిపిందని టీడీపీ నాయకులు వైస్ ఎంపీపీ దొంతు మంగేశ్వరరావు,టిడిపి మండల అధ్యక్షులు బొల్లా పుల్లయ్య, ముప్వా శ్రీనివాస్ అన్నారు. ఆదివారం ఎటపాక మండలం పురుషోత్తపట్నంలో నిర్వహించిన ఎన్టీఆర్ 30వ వర్ధంతి కార్యక్రమంలో వారు పాల్గొని ప్రసంగించారు.తెలుగు వారికి ప్రత్యేక గుర్తింపు లేక "మద్రాసీలు"గా పిలవబడుతున్న సమయంలో, ఆ ముద్రను చెరిపివేసి తెలుగు జాతి ఆత్మగౌరవాన్ని దేశవ్యాప్తంగా చాటిన ధీశాలి ఎన్టీఆర్ అని కొనియాడారు.తెలుగు వారి ఆత్మగౌరాన్ని కాపాడటమే ఆయన రాజకీయ లక్ష్యమని పేర్కొన్నారు.సినీ వినీలాకాశంలో ధ్రువతార,వెండితెరపై పౌరాణిక, సాంఘిక పాత్రలకు ఆయన ప్రాణం పోశారని నేతలు గుర్తు చేసుకున్నారు.శ్రీకృష్ణుడు, రాముడిగా ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేయడమే కాకుండా, దుర్యోధన, రావణ వంటి ప్రతినాయక పాత్రలకు సైతం ఒక గౌరవాన్ని తెచ్చిన ఏకైక నటుడు ఎన్టీఆర్ అని ప్రశంసించారు.కిలో రెండు రూపాయల బియ్యం పథకంతో పేదల పెన్నిధిగా,నిరుపేదల ఆకలి తీర్చడమే ధ్యేయంగా పథకాన్ని ప్రవేశపెట్టి పేదల కడుపు నింపిన మహోన్నత వ్యక్తి ఎన్టీఆర్ అని నేతలు కొనియాడారు. దేశంలోనే తొలిసారిగా నిరుపేదలకు పక్కా ఇళ్లు నిర్మించి ఇచ్చిన ఘనత కూడా ఆయనదేనని స్పష్టం చేశారు.సంక్షేమ పాలనకు ఆద్యుడు అన్నగారు,సకాలంలో రేషన్, పెన్షన్లు అందించే పారదర్శక వ్యవస్థను ఏర్పాటు చేసి ప్రజాక్షేమం కోరిన నాయకుడు ఎన్టీఆర్ అని వారు తెలిపారు. నేడు రాష్ట్రంలో అమలు అవుతున్న అనేక సంక్షేమ పథకాలకు ఆనా డే ఆయన పునాది వేశారని గుర్తు చేశారు.ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కూడా ఎన్టీఆర్ ఆశయాలకు అనుగుణంగానే పాలన సాగిస్తున్నారని నాయకులు పేర్కొన్నారు.ఎన్టీఆర్ ట్రస్ట్ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు కొనసాగుతున్నాయని, ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ప్రథమ కర్తవ్యమని అన్నారు.ఈ కార్యక్రమంలో టీడీపీ గ్రామ కమిటీ అధ్యక్షులు గార్లపాటి శ్రీనివాసరావు,చంద్రశేఖర్, ఎటపాక వైస్ ఎంపీపీ దొంతు మంగేశ్వరరావు,మండల అధ్యక్షులు బొల్లా పుల్లయ్య,ముప్వా శ్రీనివాస్, మాచినేని రాజేష్, రావులపల్లి రాంప్రసాద్‌లతో పాటు పలువురు మాజీ ప్రజా ప్రతినిధులు, తెలుగు యువత నాయకులు భారీ సంఖ్యలో పాల్గొని ఘనంగా అన్న ఎన్టీఆర్ కు నివాళులర్పించారు.

# మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకాన్ని పునరుద్ధరించాలి

డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి.



**బ్రహ్మంగారి మఠం– ప్రజా జ్యోతి జనవరి18 :** వికసితభారత్ గ్యారెంటీ రోజ్గార్ అజీవిక మిషన్ గ్రామీణ పథకాన్ని రద్దు చేయాలని, మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని యధావిధిగా పునరుద్ధరిం చాలని రాజ్యసభ మాజీ సభ్యులు,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతిదీ డాక్టర్ నర్రెడ్డీ తులసి రెడ్డీ డిమాండ్ చేశారు. ఆదివారం బ్రహ్మంగారిమఠంలో మీడియా సమావేశంలో తులసిరెడ్డి మాట్లాడుతూ మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ఒక విప్లవాత్మకమైన, చరిత్రా త్మకమైన పథకం అన్నారు. ఈ పథకం కాంగ్రెస్ పార్టీ మానస పుత్రిక. శ్రీమతి సోనియా గాంధీ మార్గదర్శకత్వంలో మన్మోహన్ సింగ్ ప్రధానిగా కాంగ్రెస్ నేతృత్వంలో యూపీఏ ప్రభుత్వం 2025లో ఈ చట్టాన్ని చేసిందన్నారు. ఈ పథకానికి ఆంధ్రప్రదేశ్ కు తల్లి బిడ్డల పేగు బంధం ఉందన్నారు. 2006 ఫిబ్రవరి 2వ తేదీన ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో,ఉమ్మడి అనంతపురం జిల్లాలో, సింగనమల నియోజకవర్గం లో, సింగనమల మండలంలో బండ్లపల్లి గ్రామంలో డాక్టర్ మన్మోహన్ సింగ్,సోనియా గాంధీ, స్వర్గీయ వైఎస్ రాజశేఖర్ రెడ్డి గారి సమక్షంలో ఈ పథకం ప్రారంభించబడిందన్నారు. ఉపాధి హామీ పథకం పల్లె ప్రజల పాశుపతాస్త్రం.గ్రామీణ ప్రాంతాల నుండి పట్టణాలకు,నగరాలకు వలసలు నివారించి గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధిని కల్పించి, గ్రామీణ పేదరికం పూర్తిగా పారద్రోలాలని గ్రామీణులకు పనిచేసే హక్కు కల్పించాలని కాంగ్రెస్ ప్రభుత్వం ఈ పథకాన్ని ప్రార ంభించింది.ఈ పథకం అమలులోకి వచ్చిన తర్వాత చాలా మేరకు గ్రామీణ ప్రాంతాల నుండి వలసలు తగ్గిపోయాయి. రాష్ట్ర ప్రభుత్వాల మీద ఆర్థిక భారం లేకుండా కేంద్ర ప్రభుత్వం 90 శాతం, రాష్ట్రప్రభుత్వం 10 శాతం నిధులు భరించే విధంగా ఈ పథకానికి రూపకల్పన జరిగింది.మొత్త?

# తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు సుబ్బారావు ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి.





**అనంతగిరి మండలం. జనవరి 18. ప్రజా జ్యోతి న్యూస్.రిపోర్టర్ శంకర్.** అల్లూరి సీతారామరాజు జిల్లా. అనంతగిరి మండల కేంద్రంలో మండల తెలు గుదేశం పార్టీ అధ్యక్షుడు సోవేరి సుబ్బారావు ఆధ్వర్య ంలో ఆదివారం నాడు తెలుగుదేశం పార్టీ వ్యవస్థా పకులు స్వర్గీయ నందమూరి తారక రామారావు 30.వ వర్ధంతి కార్యక్రమం తెలుగుదేశం పార్టీ మం డల నాయకులు. కార్యకర్తలు.అభిమానులు ఎన్టీఆర్ ఫోటోకుపూలమాలలువేసి ఘనంగా నివాళులర్పిం చారు జోహార్ ఎన్టీఆర్.జోహార్ ఎన్టీఆర్. ఎన్టీఆర్ అమర్ రహేఎన్టీఆర్.అమర్ రహే ఎన్టీఆర్ అంటూ నినాదాలు చేశారు. అనంతరం పార్టీ అధ్యక్షుడు సుబ్బారావు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల కోసమే స్వర్గీయ నందమూరి తారక రామారావు తెలుగుదేశం పార్టీని స్థాపించారని పార్టీ అధికారంలోకి రాగానే పేద ప్రజల కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి పేద ప్రజలకు అభివృద్ధి ఫలాలు అందించిన ఏకైక నాయకుడు స్వర్గీయ ఎన్టీ రామారావునని కొనియాడారు. కిలో రెండు రూపాయలు బియ్యం. వితంతువులు. వృద్ధులకు పింఛన్ల పథకం తదితర అనేక అభివృద్ధి పథకాలు ప్రవేశపెట్టారని అటువంటి మహానుభావుడునునేడుగుర్తు చేసుకోవడం మర్చి పోనీరోజుఅని అధ్యక్షుడు అన్నారు. ఎన్టీఆర్ మృతిచెందినప్పటికీ రాష్ట్ర ప్రజల గుండెల్లో బ్రతికే ఉన్నారని ఆయన జ్ఞాపకాలు బ్రతికే ఉన్నాయని కొనియాడారు. పేద ప్రజల బ్రతుకులుఎలా ఉన్నాయోచూసి పేద ప్రజల కోసం పార్టీ స్థాపించి పేదల బ్రతుకులలో వెలుగునింపారని ఈరోజు ఒక నిరుపేద మూడు పూటలా అన్నం తింటున్నారంటే మహానుభావుడు స్వర్గీయ ఎన్టీఆర్ దయవల్లే అని ఆయన అన్నారు. రాష్ట్రంలో ఎన్నో పార్టీలు వచ్చాయి పోయాయి కానీ ఎన్టీఆర్ స్థాపించిన తెలుగుదేశం పార్టీ ఒక ప్రభంజనముల చంద్రబాబు నాయకత్వంలో దూసుకుపోతుందని అన్నారు. ఈ కార్యక్రమానికి మండల తెలుగుదేశం పార్టీ నాయకులు మండల ప్రధాన కార్యదర్శి నరేంద్ర. తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షుడు భీమరాజు. క్లస్టర్ ఇంచార్జ్ బిడ్డ మహేష్.తెలుగుదేశం పార్టీ మాజీ అధ్యక్షుడు బుజ్జిబాబు. మాజీ ప్రధాన కార్యదర్శి ఆనందరావు. మాజీ జెడ్పిటిసిఅప్పారావు. పార్టీ సీనియర్ నాయకుడు చిట్టిబాబు. మండల క్లస్టర్ ఇంచార్జ్ బాబి. యూత్ అధ్యక్షుడు శ్యామ్. సీనియర్ నాయకుడు భీమన్న. మాజీ ఉపాధ్యక్షులు సమరెడ్డి దోన్ను. మండలనాయకుడురంజిత్. అరకు పార్లమెంట్ నియోజకవర్గఉపాధ్యక్షుడురవీంద్ర. అరకు పార్లమెంట్ అధికార ప్రతినిధి రాధిక. తదితర నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# సీనియర్ జర్నలిస్టు మృతి



**జి సిగడాం ,ప్రజాజ్యోతి న్యూస్ :**పొందూరు , జి సిగడాం మండలాల ప్రెస్ క్లబ్ గౌరవ సలహాదారుడు ,సీనియర్ జర్నలిస్టు ద్రోణమ రాజు హరిబాబు (65) తన స్వగ్రామమైన జి సిగడాం మండలం ఆనందపుర అగ్రహారం లో ఆదివారం నాడు మృతి చెందారు. ఈయన 1983 నుండి జర్నలిజం లో నేటి వరకు కొనసాగారు. ఆంధ్రభూమి తెలుగు దినపత్రికలో వివిధకాలం పనిచేసి , అనంతరం సాయంకాలం దినపత్రికలో నవతరం తదితర పత్రికల్లో పనిచేశారు. గత కొంత కాలంగా కిడ్నీ వ్యాధితో బాధపడుతూ ఆదివారం నాడు మృతి చెందారు. ఈయనకు భార్య ,కుమారుడు ,కుమార్తె ఉన్నారు. ఈయన మృతి పట్ల పొందూరు ,జి సిగడాం మండలాలకు చెందిన పాత్రికేయ సభ్యులు సంతాపం వ్యక్తం చేశారు.

# ఎన్టీఆర్ ఆశయ సాధన కోసం టీడీపీ కార్యకర్తలు కృషి చెయ్యాలి.

-ఇల్లా చిన్నరెడ్డి, ఎస్టీ సెల్ అరకు పార్లమెంట్ అధ్యక్షులు



**చింతూరు: జనవరి-18 ప్రజాజ్యోతి :** పోలవరం జిల్లా, చింతూరు మండల కేంద్రంలోఅరకు పార్లమెంట్ ఎస్టీ సెల్ అధ్యక్షుడు ఇల్లా చిన్నారెడ్డి ఆధ్వర్యంలో మాజీ ముఖ్యమంత్రి, తెలుగుదేశం వ్యవస్థ పాక అధ్యక్షులు, పద్మశ్రీ డాక్టర్ స్వర్గీయ నందమూరి తారక రామారావు గారి 30 వ వర్ధంతి సందర్భంగా చింతూరు టీడీపీ కార్యాలయం ఆవరణలో ఉన్న ఎన్టీఆర్ విగ్రహం కు పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. ఎన్టీఆర్ జోహార్లు, ఎన్టీఆర్ అమర్ హై అంటూ నినాదాలు చేయడం జరిగింది. పార్టీ స్థాపించి 9 నెలల కాలం లోనే పార్టీ నీ అధికారం లోకి తీసుకురావడం, రెండు రూపాయలకె కీలో బియ్యం పేదలకు ఇవ్వడం, మండల వ్యవస్థను తీసుకురావడంతో చింతూరు అభివృద్ధి పథంలోకి వచ్చిందని, రెసిడెన్షియల్ స్కూల్ తీసుకొచ్చిన ఘనత ఎన్టీఆర్ దే అని, పటేల్ పట్వారి రద్దుచేసి రెవెన్యూ వ్యవస్థ తీసుకొచ్చిన ఘనత కూడా ఎన్టీఆర్ ది అని ఎన్నో సంక్షేమ పథకాలు తీసుకువచ్చి పేదలకు మధ్యతరగతి మేలు చేశారు అని ఇల్లా చిన్నరెడ్డి కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ కార్యదర్శి వాసా శ్రీరామ్ రెడ్డి, మండల ఉపాధ్యక్షుడు కట్ట శంకర్, మహిళ అధ్యక్షురాలు కారం అచ్చామ, యూనిట్ ఇంచార్జి కుంజా బాలకృష్ణ, మైనార్టీ మండల అధ్యక్షుడు ఫాతే అహ్మద్, కో క్లస్టర్ ఇంచార్జ్ పొదిలా రామారావు, సీనియర్ నాయకులు సయ్యద్ ఆసిఫ్, పెద్ద సీతనపల్లి అధ్యక్షుడు శ్యామల వినోద్ కుమార్, కొత్తపల్లి గ్రామ శాఖ కార్యదర్శి రమణారెడ్డి, హాస్పిటల్ కమిటీ మెంబర్ కారం సత్యవతి, సోడి రాములమ్మ, బూత్ ఇంచార్జ్ ఓబుల్నేని పుణ్యశ్వరరావు తదితరులు పాల్గొన్నారు

# పేరం గరుడాచలం నాయుడు భూముల రక్షణ మనందరి బాధ్యత: అన్నం సతీష్ ప్రభాకర్



**బాపట్ల జనవరి 18 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి) :** పేదల ఆకలి తీర్చడం, వారి సంక్షేమమే లక్ష్యంగా తనకున్న 93 ఎకరాల 81 సెంట్ల మాగాణి భూమిని తూర్పు సత్రానికి దానం చేసిన పేరం గరుడాచలం నాయుడు చిరస్మరణీయ మహనీయుడని మాజీ ఎమ్మెల్సీ అన్నం సతీష్ ప్రభాకర్ అన్నారు. ఆదివారం బాపట్ల నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు విన్నకోట సురేష్, తూర్పు సత్రం చైర్మన్ గుంటుపల్లి తులసి కుమారి ఇతర నాయకులు ఆయనను మర్యాదపూర్వకంగా కలిసిన సందర్భంగా ఈ వ్యాఖ్యలు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూౌ నిరుపేదలకు ఆశ్రయం, నిత్య భోజన సదుపాయం కోసం 23 ఎకరాల 47 సెంట్ల భూమిని, పేదలు అంతిమ సంస్కారాలు, కర్మకాండలు నిర్వహించుకునేందుకు 93 ఎకరాల 81 సెంట్ల భూమిని తూర్పు సత్రానికి దానం చేసిన గరుడాచలం నాయుడు ఆశయాలను కాపాడుకోవడం మన ధర్మమన్నారు. సత్రం భూములు అన్యాక్రాంతం కాకుండా రక్షిస్తూ, వాటి అభివృద్ధికి చట్టపరంగా, రాజకీయంగా పూర్తి అండగా ఉంటానని భరోసా ఇచ్చారు.జనసేన ఉమ్మడి గుంటూరు జిల్లా కార్యదర్శి విన్నకోట సురేష్ మాట్లాడుతూ సత్రం భూముల అభివృద్ధికి అందరూ కలిసి పనిచేయాలని, ఆదాయాన్ని పేదల విద్యా, వైద్య అవసరాలకు వినియోగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కర్లపాలెం మండల అధ్యక్షుడు, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ గొట్టిపాటి శ్రీకృష్ణ, పసుపులేటి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# సంతవురిటి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**జి.సిగడాం ,ప్రజాజ్యోతి న్యూస్ :**సంతవురిటి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పదో తరగతి 1988-89 బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం అత్యుత్సాహంగా జరిగింది. 36 ఏళ్ల అనంతరం వీరంతా తాము చదువుకున్న పాఠశాలకు సకాలంలో చేరుకొని సూర్యాస్తమయం వరకు ఆహ్లాదంగా గడిపారు.కుశల ప్రశ్నలు వేసుకుంటూ సమయాన్ని గడిపారు.పూర్వ విద్యార్థులంతా తమ,తమ అనుభవాలను గుర్తు చేసుకొని మురిసిపోయారు.వీరంతా ఉద్యోగ,ఉపాధి, వ్యవసాయ రంగాల్లో స్థిరపడినట్టు తమ స్వీయ పరిచయాల్లో పేర్కొన్నారు.నాటి ఉపాధ్యాయులు వాండ్రంగి కొండలరావు,సి.ఎ.నాయుడు,ఆర్.సత్యం,ఎల్.వీరస్వామిని ఘనంగా సత్కరించారు.పూర్వ విద్యార్థుల పక్షాన వి.రాంజీ,కంచరాన సూరన్నాయుడు,రాజనాల శ్రీనివాసరావు,జి.రత్నకుమార్,వి.ఉదయభాస్కరరావు,దేవరకొండ ఈశ్వరరా వు,వి.ఎస్.ఆర్.ఎన్ .ప్రసాద్,కళ్యాణి,జయమ్మ, ఏనుగుతల నారాయణరావు తదితరులు మాట్లాడారు.

# ఆర్యవైశ్య జర్నలిస్టుల సంక్షేమ సంఘంలో జిల్లా కీలక పదవులు..!

## ప్రధాన కార్యదర్శిగా రవికుమార్. జిల్లా కోఆర్డినేటర్ లగా..సుభాష్, సుబ్బారావు..

**బద్వేల్ జనవరి 18 (ప్రజా జ్యోతి న్యూస్) :** రాష్ట్ర ఆర్యవైశ్య జర్నలిస్టుల సంక్షేమ సంఘం కార్యవర్గంలో కడప జిల్లా బద్వేల్ పట్టడానికి చెందిన జర్నలిస్టులకు కీలక పదవులు వరించాయి. సూర్య నేటి దిన పత్రిక బద్వేల్ నియోజకవర్గ ఇంచార్జి చలపాటి రవికుమార్ ను రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా అదేవిధంగా కడప జిల్లా కోఆర్డినేటర్లుగా స్వతంత్ర ఛానల్లో విధులు నిర్వహిస్తున్న కొండపల్లి సుభాష్ కుమార్, టెన్ టీవీ రిపోర్టర్ చీదెళ్ళ సుబ్బారావు రాష్ట్ర ఆర్యవైశ్య సంక్షేమ సంఘం సభ్యుల సమావేశంలో సభ్యులు ఏకగ్రీవ ఆమోదంతో రాష్ట్ర అధ్యక్షులు కలం కౌంటర్ ఎడిటర్ చిట్టా రవికుమార్ అధ్యక్షతన రాష్ట్ర స్థాయిలో కీలక పదవిలో బద్వేల్ పట్టణానికి చెందిన జర్నలిస్టులనునియమించడం జరిగిందని వారు తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు రవికుమార్ ఆర్యవైశ్య జర్నలిస్టుల సంక్షేమ సంఘం ఏర్పాటు ముఖ్య ఉద్దేశం జర్నలిస్టు వృత్తిలో కొనసాగే ఆర్యవైశ్య నిరుపేదలైన జర్నలిస్టులను గుర్తించి వారూ ఆర్థికపరమైన ఇబ్బందులు గురవుతున్నట్లు మా సంఘం దృష్టి తెచ్చిన యెడల వారిని సంఘం తరపున చేదోడువాదోడుగా వారి సమస్యలను పరిష్కరించేందుకు తోడ్పడుతుంది న్నారు. అంతేకాకుండా జర్నలిస్ట్ మిత్రుల వారి పిల్లలు విద్యాపరంగా ఆర్థిక సంవత్సరం ఏవైనా తలెత్తితే సంఘం తరపున అయినా సహాయ సహకారాలు అందిస్తామని ఆయన తెలిపారు. ఈ సంఘం ఆర్యవైశ్యుల జర్నలిస్టుల సంక్షేమం కోసమే ఏర్పాటు చేశామని పార్టీలకతీతంగా ముందుకు వెళ్లడమే ఈ సంఘం ప్రాధాన్యతస్తుందని ఆయన తెలిపారు. ఆర్యవైశ్య జర్నలిస్ట్ ల సంక్షేమ కోసం రాష్ట్రస్థాయిలో కార్యవర్గం ఏర్పాటు చేశామని అందులో భాగంగా రాష్ట్ర కార్యవర్గంలోకి రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా కడప జిల్లా బద్వేలు పట్టణానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్ చలపాటి రవికుమార్ ను కడప జిల్లా కోఆర్డినేటర్గా స్వతంత్ర జర్నలిస్ట్ కొండపల్లి సుభాష్ కుమార్ కడప జిల్లా అదనపు కోఆర్డినేటర్ గా 10టీవీ జర్నలిస్ట్ చీదెళ్ల సుబ్బారావు నియమించామని అన్నారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య జర్నలిస్ట్ సంక్షేమ సంఘం సంఘంలో రాష్ట్రంలో కీలక పదవుల లో నియమించినందుకు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రవికుమార్, కడప జిల్లా కోఆర్డినేటర్లు కొండపల్లి సుభాష్ కుమార్, చీదేళ్ల సుబ్బారావు రాష్ట్ర అధ్యక్షుడికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. జిల్లా పరిధిలో ఆర్యవైశ్యుల జర్నలిస్టుల సంక్షేమ సంఘం కోసం మా వంతు బాధ్యతగా సంఘం కీర్తి ప్రతిష్టలు పెరిగేందుకు కృషి చేస్తామని అదేవిధంగా రామన్న రోజులు జిల్లాలలో పర్యటించి తోటి జర్నలిస్ట్ మిత్రులను కలిసి ఆర్యవైశ్య సంక్షేమ సంఘం నిర్వహించబోయే కార్యక్రమాలను విధివిధానాలను వివరించి జిల్లా స్థాయిలోపేతం చేసేందుకు కృషి చేస్తామని ఈ సందర్భంగా వారు తెలిపారు.



రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చలపాటి రవికుమార్ | జిల్లా కోఆర్డినేటర్ కొండపల్లి సుభాష్ | జిల్లా కోఆర్డినేటర్ చీదర్ల సుబ్బారావు

# కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన జి రాంజీ స్కీంను వెంటనే రద్దు చేయాలి

**బద్వేల్ జనవరి 18 (ప్రజా జ్యోతి న్యూస్):** బద్వేల్ పట్టణం నందు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం ముద్రించిన గోడపత్రాలను ఆవిష్కరణ చేయడం జరిగింది, ఈ సందర్భంగా సిపిఎం పార్టీ బద్వేల్ పట్టణ కార్యదర్శి కె ,శ్రీను ,సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు పి, చాంద్ భాషా లు మాట్లాడుతూ 2005 లో మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం చట్టాన్ని యూపీఏ ప్రభుత్వం అమలు చేయగా ఆ పథకాన్ని రద్దుచేసి అధికారంలో ఉన్న ఎన్డీఏ ప్రభుత్వం జి రామ్ జి అనే పేరుతో తెచ్చిన నూతన చట్టం వల్ల 20 కోట్ల మంది గ్రామీణ పేదలకు తీవ్ర నష్టం వాటిలుతుందని ఆవేదన వ్యక్తం చేశారు గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయ కూలీలకు పేదలకు ఇతర వృత్తులకు పని కల్పించే ఉపాధి హామీ పథకాన్ని మోడీ ప్రభుత్వం రద్దు చేసి 2005 గ్రామీణ ఉపాధి హామీ పథకంలో కేంద్రం 90% నిధులు ఇస్తే రాష్ట్రాలు 10% భరించేవి కానీ ఈ కొత్త చట్టం 60% కేంద్రం 40% రాష్ట్రాలు భరించాలని ఇప్పుడు చెప్తుంది ఆ విధంగా ఈ పథకాన్ని క్రమేపి ఎత్తేసే దురుద్దేశంతోనే కేంద్ర ప్రభుత్వం ఈ పథకాన్ని తెచ్చింది 100 రోజులు పని బదులు 125 రోజులు పని పెంచామని ప్రచారం చేస్తున్నారు కానీ వ్యవసాయ పనులు ముమ్మరంగా ఉన్నప్పుడు సంవత్సరంలో 60 రోజులు పనులు నిలుపుదల చేయాలి అని స్కీం లో పేర్కొన్నారు కానీ ఈ పథకం కేంద్రం ఇచ్చే నిధులకే పరిమితం అవ్వాలి తప్ప అదనంగా నిధులు కేటాయించదు. కేంద్రం కేటాయించే నిధుల కంటే ఎక్కువ ఖర్చు అయితే రాష్ట్రాలే భరించాలి కేంద్రం ఇప్పటికే జీఎస్టీ పేరుతో రాష్ట్రాల వనరులను కేంద్రం దోచేస్తుంది అందువల్ల రాష్ట్రా లు ఆర్థిక వనరుల భారంతో అప్పులు పాలవుతున్నాయి రాష్ట్ర ప్రభుత్వాలు నిధులు కేటాయించకపోతే పనులు ఆగిపోతే ఆ నెపం రాష్ట్రాలపై నెడుతుంది ఇటువంటి పథకాన్ని మన రాష్ట్ర ప్రభుత్వం తెలుగుదేశం జనసేన వైసిపి పార్టీలు ఆమోదించడం సిగ్గు చేటు వీరు ప్రజలకు ద్రోహం చేయడం తప్ప మరి ఏమి చేతకాదన్నారు. రైతు సంఘం నాయకులు అప్పలరాజును రాష్ట్ర ప్రభుత్వం పిడి చట్టం పెట్టి అక్రమంగా అరెస్టు చేసి జైలుకు పంపడం జరిగింది చాలా దుర్మార్గమైనది అతనిపై ఉన్న పిడి చట్టం రద్దుచేసి అప్పలరాజును వెంటనే విడుదల చేయాలన్నారు .వెనుజుల అధ్యక్షులు మధురో దంపతులను అమెరికా సైన్యం అర్ధరాత్రి అతని ఇంటి పై బాంబులు వేసి దురాక్రమణ చేసి మధురో దంపతులను సంకెళ్లు వేసి అపహరణ చేసి అమెరికా తీసుకెళ్లడం చాలా దుర్మార్గమన్నారు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రపంచ పోలీసుగా అన్ని దేశాల పైన పెత్తనం చేసి ప్రపంచంలో అన్ని దేశాల్లో ఉన్న అరుదైన ఖనిజాల్ని కొల్లగొట్టి అమెరికాకు తీసుకొని వెళ్ళిపోయేదానికి దుర్మార్గమైన పన్నాగాలు పొందుతున్నాడు, ఇంత జరుగుతు న్నా భారత ప్రధాని నరేంద్ర మోడీ అమెరికాను ఖండించకపోవడం భారతదేశానికి రాబోయే రోజుల్లో పెద్ద ప్రమాదాలే వస్తాయి అన్నారు. జి రామ్ జి పథకం పేరుతో పనులు తగ్గించడం ఏ విధంగాను సరికాదని పేదల పట్ల బిజెపి అనుసరిస్తున్న నిరంకుశ వైఖరికి ఇది నిదర్శనం మోడీ తెచ్చిన జి రామ్ జి చట్టాన్ని రద్దు చేయాలని 2005లో తెచ్చిన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని పునరుద్ధరించాలని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో జనవరి 18 నుండి 21 వరకు గ్రామ గ్రామాన తిరిగి ఇంటింటికి ప్రచారం చేసి గ్రామాలలో చైతన్యం తీసుకొని వస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బద్వేల్ సిపిఎం పార్టీ పట్టణ కమిటీ సభ్యులు సుబ్బరాయుడు ,రాయప్ప , సిపిఎం నాయకులు గంప సుబ్బరాయుడు, రాజగోపాల్ ,వెంకటేష్ , నాయబ్ ,రామయ్య , తదితరులు పాల్గొన్నారు.




# తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలు



**వరికుంటపాడు జనవరి 18( ప్రజా జ్యోతి (ప్రతినిధి) కె. సంతోష్ :** వరికుంటపాడు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆదివారం ఉదయగిరి శాసన సభ్యులు శ్రీ కాకర్ల సురేష్ ఆదేశాల మేరకు, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, మహానేత నందమూరి తారక రామారావు 30వ వర్ధంతి వేడుకలను మండల కన్వీనర్ చంద్ర మధుసూదన్ రావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం ఎన్టీఆర్ చిత్ర పటానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా చంద్ర మధుసూదన్ రావు మాట్లాడుతూ ఎన్టీఆర్ తెలుగు జాతి ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన మహానేత అని అన్నారు. రాజకీయాల్లోకి వచ్చిన తరువాత పేదలు, రైతులు, మహిళల సంక్షేమాన్ని తన పాలనకు కేంద్రబిందువుగా పెట్టుకుని అనేక సంస్కరణలను అమలు చేశారని తెలిపారు. రెండు రూపాయల బియ్యం, మహిళలకు ఆస్తి హక్కులు, పంచాయతీ రాజ్ వ్యవస్థ బలోపేతం వంటి కార్యక్రమాల ద్వారా సామాన్య ప్రజల జీవితాల్లో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చారని పేర్కొన్నారు.ఎన్టీఆర్ ఆశయాలు, సిద్ధాంతాలను స్ఫూర్తిగా తీసుకుని, వాటిని ప్రతి కార్యకర్త తన జీవితంలో అమలు చేయాలని ఆయన పిలుపునిచ్చారు. తెలుగుదేశం పార్టీని మరింత బలోపేతం చేసి, ప్రజల కోసం నిరంతరం పనిచేయడమే ఎన్టీఆర్ మనం ఇచ్చే నిజమైన నివాళి అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగు యువత అధ్యక్షులు ముజ్జే లక్ష్మీనారాయణ, మండల ప్రధాన కార్యదర్శి పోలిబో యిన శ్రీకాంత్ యాదవ్, మాజీ మండల కన్వీనర్ వెంకయ్య, క్లస్టర్ ఇంచార్జ్ పోక మహేష్, యూనిట్ ఇన్చార్జి నాదెండ్ల రాజా, గ్రామ పార్టీ అధ్యక్షులు పొద మాధవరావు, సొసైటీ అధ్యక్షులు గుర్రం గోపి, డైరెక్టర్లు కొండలరావు, వెంకట్, జనసేన పార్టీ మండల అధ్యక్షుడు రసూల్ పటాన్, ఆంద్రా బాల గురువారెడ్డి, మాలకొండ రాయుడు,ఆంద్రా నాగిరెడ్డి, నాయకులు,కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# తెలుగు ప్రజల ఆరాధ్య దైవం ఎన్టీఆర్

## విడవలూరు మండలం దంపూరులో ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలు..




**విడవలూరు జనవరి18 ప్రజా జోతి :** తెలుగు ప్రజల ఆరాధ్య దైవం ఎన్టీ రామారావు అని విడవలూరు మండలం దంపూరు టిడిపి నాయకులు అన్నారు. ఆదివారం ఎన్టీఆర్ 30 వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగువారి ఆత్మగౌరవాన్ని స్థిర స్థాయిలో నిలపడమే కాకుండా పేదలకు కూడు గూడు గుడ్డ అనే నినాదంతో కిలో రెండు రూపాయలకే బియ్యం, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన ఘనత ఎన్టీ రామారావుదిఅన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# నందమూరి తారక రామారావుకు నివాళు లర్పించిన ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంత్ రెడ్డి



**కొడవలూరు జనవరి 18 ఈరోజు పత్రిక ప్రతినిధి:** మండలంలోని నార్త్ రాజుపాలెం సెంటర్లో నందమూరి తారక రామారావు 30 వర్ధంతి సందర్భంగా ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి పాల్గొని ఘనంగా నివాళులర్పించారు. నిత్యవసర సరుకులు, దుప్పటి,దొంతర ఇవ్వటం జరిగింది.ఈ కార్యక్రమంలో వందల మంది పాల్గొని నివాళులర్పించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ నందమూరి తారక రామారావు 30 వర్ధంతి సందర్భంగా ఈరోజు ఆయన మరణించిన 30 సంవత్సరాల తర్వాత మొట్టమొదటిగా మనకోవూరునియోజకవర్గంలో ఆయన కాంస్య విగ్రహాన్ని మార్చ్ 29వ తేదీ పార్టీ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా కోవూరు నియోజకవర్గంలో నందమూరి తారక రామారావు కాంస్య విగ్రహాన్ని ప్రతిష్టించుకోబోతున్నామని అది తెలుగువాడి గొప్పతనం ప్రత్యేకగా నిలబడుతుందని చెప్పి కూడా నేను మీకు అందరికీ తెలియజేసుకుంటూ అలాగే ఆయన స్థాపించిన ఈ పార్టీని ఈరోజుటికీ అదే సిద్ధాంతాలతో ముందుకు తీసుకెళుతున్న మన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అలాగే వారసత్వం అంటే కేవలం తాతలుతండ్రులు ఇచ్చిన ఆస్తులు కాదు ప్రతి బాధ్యత ప్రతి ఆశయం వాళ్ళు ఏ ఆశయాలతో అయితే ప్రజలు ముందుకొచ్చే ప్రజలకి మేమున్నాము అని నిలబెట్టారు అదే ఆశయంతో అదే ముందుకి ప్రజల దగ్గరికి తీసుకెళ్తూ వారసత్వం అంటే ఇది వాళ్ళ ఆశయాన్ని ముందుకు తీసుకెళ్లడం వాళ్ళు ఆస్తిని పెంచడం కాదు అని నిరూపించుకుంటున్న మన యువ నేత నారా లోకేష్ బాబు ని వాళ్ళందరి ఆధ్వర్యంలో ఈ పార్టీని ఈ పార్టీలో ఉన్నత ఆశయాలని ఇంకా ముందుకు తీసుకెళ్తూ మనమందరం తెలుగుదేశం వెంటే ఉంటామని కోరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు నాప వెంకటేశ్వర్ల నాయుడు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# బ్రహ్మంగారి మఠం అభివృద్ధికి సహకరించండి:

## బ్రహ్మంగారిమఠం మఠాధిపతి వెంకటాద్రి స్వామిని కలిసిన సిపిఎం నాయకులు.



**బ్రహ్మంగారి మఠం – ప్రజా జ్యోతి జనవరి18 :** బ్రహ్మంగారిమఠం అభివృద్ధికి సహకరించాలని నూతన మఠాధిపతిగా బాధ్యతలు స్వీకరించిన వెంకటాద్రి స్వామిని సిపిఎం నాయకులు కోరారు. ఆదివారం ఉదయం సిపిఎం నాయకులు మఠాధిపతి వెంకటాద్రి స్వామి గారిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువ పూలమాలలతో సన్మానించారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు జి శివకుమార్, మండల కార్యదర్శి గండి సునీల్ కుమార్ లు మాట్లాడుతూ బ్రహ్మంగారిమఠం మండల కేంద్రంలోని జగద్గురు శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి వారి పుణ్యక్షేత్రానికి 12వ పీఠాధిపతిగా న్యాయబద్ధంగా ఎన్నిక జరిగి మఠాధిపతిగా వెంకటాద్రి స్వామి వారు ఎన్నిక కావడం శుభపరిణామం అని వారు అన్నారు. మఠం పుణ్యక్షేత్రం, పట్టణ అభివృద్ధికి నూతన మఠాధిపతి చొరవ చూపాలని వారు వెంకటాద్రి స్వామి వారిని కోరారు. స్వామివారి రథం షెడ్డు కు మరమ్మతులు, పార్క్, స్వామి వారి నివాసం పనులు ప్రారంభించాలని వారు కోరారు. మఠం లోని దేవాలయాల్లోని హుండీ లలో గతంలో అనేక అవకతవకలు జరిగాయని వాటిపై పూర్తిగా నిఘా పెట్టి భవిష్యత్ లో ఎలాంటి అవకతవకలు జరగకుండా చర్యలు తీసుకోవాలని వారు కోరారు. పట్టణంలో సీసీ కెమెరాలు ఏర్పాటుకు చొరవ చూపాలన్నారు. వెంకటాద్రి స్వామి వారిని కలిసిన వారిలో సిపిఎం మండల కమిటీ సభ్యులు గోవింద్, బుడ్డనబోయిన హరి, ఎర్రంపల్లి అజయ్, రెబ్బ నరసింహ, నాయకులు రాహుల్ లు పాల్గొన్నారు.

# దామోదర్ సంజీవయ్యబిస్ఫూర్తితో -- ఉరుముల కళాకారుల పోరాటం

## ఉరుముల కళాకారుల న్యాయపోరాటానికి మద్దతు చెప్పండి!



**మడకశిర,( ప్రజా జ్యోతి) జనవరి 18:** మడకశిర ఇన్చార్జ్ భారతదేశ తొలి దళిత ముఖ్యమంత్రి, సామాజిక పింఛన్ వ్యవస్థకు పునాది వేసిన మహానుభావుడు, నిస్వార్థ సేవాని రతుడు, దళితుల ఆశాకిరణం దామోదర్ సంజీవయ్య ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని, గుడిబండ మండలం జమ్మలబండ గ్రామపంచాయతీలో ఉరుముల కళాకారులు ఫిబ్రవరి 14న పెన్షన్ హక్కుల కోసం పోరాట సభ నిర్వహించారు.ఈ సందర్భంగా మాల మహానాడు గుడిబండ మండల కార్యదర్శి గోవిందరాజు మాట్లాడుతూ --- “మనకు దామోదర్ సంజీవయ్య వంటి గర్వవిభూషణుడు ఉన్నప్పటికీ, ఆయన ఆశయాలను స్మరించుకుంటూ, జమ్మలబండ గ్రామపంచాయతీలో ”ఈ సభలో ఉరుముల కళాకారులు, స్థానిక కులస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కళాకారుల పట్ల ప్రభుత్వం చూపుతున్న నిర్లక్ష్యాన్ని ఖండిస్తూ, వారికి తగిన పెన్షన్ మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈ పోరాటం విజయవంతం కావాలని, మడకశిర నియోజకవర్గంలోని ప్రజలందరూ సంఘీభావం తెలపాలని ఆయన ఆశయాలను సజీవంగా సాగించాలని గోవిందరాజు పిలుపునిచ్చారు.

# బద్వేల్ రూరల్ ఎస్ఐగా బాధ్యతలు చేపట్టిన ఎస్సై సంజీవరెడ్డి



**బద్వేల్ జనవరి 18 (ప్రజా జ్యోతి న్యూస్) :** బద్వేల్ రూరల్ ఎస్ఐగా టి సంజీవరెడ్డి శనివారం భాద్యతలు స్వీకరించారు. ఈయన ప్రొద్దుటూరు వన్ టౌన్ ఎస్ఐ గా పనిచేస్తూ సాధారణ బదిలీల్లో భాగంగా బద్వేల్ రూరల్ ఎస్ఐగా బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్ఐ సంజీవరెడ్డి మాట్లాడుతూ శాంతిభద్రతల పరిరక్షణే ధ్యేయంగా పని చేస్తామని, ఫ్రెండ్లీ పోలీసింగ్ అమలు చేస్తూనే చట్టాన్ని ఉల్లంఘించే వారిపట్ల కఠినంగా వ్యవహరిస్తానని, నిషేధిత గుట్కా, గంజాయి విక్రయాలు అరికడతామని, దానితో పాటు మహిళల పట్ల అసభ్యంగా ప్రవర్తించిన, ఈవ్ టీజింగ్, పాల్పడే వారి పట్ల కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. అదేవిధంగా ఆపద సమయంలో డయల్ 100, 112 నెంబర్ కు ఫోన్ చేసి పోలీసుల సహాయాన్ని పొందాలని ఎలాంటి సమస్య వచ్చినా వెంటనే పోలీసులకు సమాచారం అందజేయాలని ఎస్ఐ తెలిపారు.

# రేపాక గ్రామంలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో ఇల్లు దగ్ధం

## బాధిత కుటుంబాన్ని తక్షణమే ఆదుకోవాలి : సీపీఎం డిమాండ్



**కూనవరం,జనవరి 18 (ప్రజాజ్యోతి):** పోలవరం జిల్లా, కూనవరం మండలం, రేపాక గ్రామంలో శనివారం సాయంత్రం సుమారు 7:30 గంటల సమయంలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా తెల్లం సీతమ్మకు చెందిన ఇల్లు పూర్తిగా దగ్ధమైంది. ఈ ఘటనలో ఇంట్లోని సామాగ్రి మొత్తం కాలిపోయి సుమారు రూ.5 లక్షల వరకు ఆస్తి నష్టం జరిగినట్లు బాధితురాలు ఆవేదన వ్యక్తం చేశారు.అగ్ని ప్రమాదం సమయంలో ఒంటిపై ఉన్న బట్టలు తప్ప మరే వస్తువూ బయటకు తీసుకురాలేకపోయినట్లు తెలిపారు. గ్రామస్తులు వెంటనే ఫైర్ ఇంజన్ అధికారులకు సమాచారం అందించడంతో వారు స్పందించినప్పటికీ, అప్పటికే భారీ నష్టం జరిగిపోయింది.సమాచారం అందుకున్న సీపీఎం బృందం అగ్ని బాధిత కుటుంబాన్ని పరామర్శించి, కొంతమంది దాతల సహకారంతో వంట సామాగ్రి, బట్టలు, బియ్యం, గిన్నెలు, చాపలు తదితర అత్యవసర వస్తువులను తక్షణ సహాయంగా అందజేశారు.ఈ సందర్భంగా సీపీఎం జిల్లా నాయకులు మేకల నాగేశ్వరరావు మాట్లాడుతూ, అగ్నికి ఆహుతైన కుటుంబాన్ని ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని, తక్షణ ఆర్థిక సహాయం అందించడంతో పాటు పక్కా నివాస గృహాన్ని మంజూరు చేసి త్వరితగతిన నిర్మించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.అలాగే స్వచ్ఛంద సంస్థలు, దాతలు ముందుకొచ్చి బాధిత కుటుంబానికి తోచిన సహాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ మడకం నాగమణి, ఎంపీటీసీ ధర్ముల అమ్మాజీ, సీపీఎం మండల కార్యదర్శి బాబు బోర్రయ్య, మండల నాయకులు పాయం సత్యనారాయణ, డెం బాబురావు, కాపు రాము పాల్గొన్నారు.

# బద్వేల్ అర్బన్ 2 ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన టి వి యన్ చిరంజీవి



**బద్వేల్ జనవరి 18 (ప్రజా జ్యోతి న్యూస్) :** బద్వేల్ అర్బన్ 2 ఎస్సైగా టి వి యన్ చిరంజీవి శనివారం బాధ్యతలు చేపట్టారు. బదిలీలో భాగంగా మైదుకూరు లో విధులు నిర్వహిస్తున్న టి వి యన్ చిరంజీవి బద్వేల్ అర్బన్ 2 ఎస్సైగా బదిలీపై వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బద్వేల్ పట్టణంలో శాంతి భద్రతల పరిరక్షణకు తన వంతు కృషి చేస్తానన్నారు. పట్టణంలో ఎక్కడైనా అసాంఘిక కార్యక్రమాలు, జూదం, అక్రమ మద్యం తదితర వాటిపై ప్రత్యేక దృష్టి సారిస్తామన్నారు. నేరాలను అదుపులో ఉంచడానికి తన వంతు కృషి చేస్తానని ఎవరైనా చట్టాన్ని అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. అనంతరం ఆయనకు పోలీస్ సిబ్బంది అభినందనలు తెలిపారు.

## 25 ఏళ్ల తర్వాత కలిశారు

వావిళ్లలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం..



**విడవలూరు జనవరి 18 ఈరోజు పత్రిక ప్రతినిధి :** మండలంలోని వావిళ్ల గ్రామంలో జెడ్పిపి హైస్కూల్లో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం చిన్నతనంలో గ్రామంలో కలిసి విద్యనభ్యసించారు. పరిస్థితులు, వృత్తి, పరిణామాలు, దృష్ట్యా ఎవరికి వారు ఎక్కడో స్థిరపడ్డారు. కానీ తమ స్నేహ బంధాన్ని మాత్రం వీడలేదు. 25 సంవత్సరాల తర్వాత తమకు విద్య బుద్ధుల నేర్పిన గురువులతో తమ స్నేహితులతో కలిసి తమ జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. విడవలూరు మండలం వావిళ్ళ జడ్పీ ప్రభుత్వ పాఠశాలలో 1994-99 సంవత్సరానికి చెందిన పూర్వ విద్యార్థులు ఆదివారం పాఠశాలలో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వారి చిన్ననాటి స్మృతులను గుర్తు చేసుకుంటూ వారి అల్లరులు నెమరు వేసుకొని ఆహ్లాదంగా గడిపారు. గురువులను సత్కరించి వారితో ముచ్చటించారు తమ వంతుగా పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు ప్రస్తుతం విద్యార్థులు సైకిల్ స్టాండ్ లేక ఇబ్బంది పడుతున్నారు అని తమ దృష్టికి గురువులు తేవడంతో దాని ఏర్పాటుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

## సార్లంక గ్రామంలో దాడిశెట్టి రాజా ,మురళిరాజు పర్యటన



**కాకినాడ జిల్లా జనవరి 18( ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్ ):** రౌతులపూడి మండలం సార్లంక గ్రామంలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వల్ల సుమారు 34 ఇళు అగ్ని ప్రమాదంలో కాలిపోవడం జరిగింది అగ్ని బాధిత కుటుంబాలును పరామర్శించిన లికాకినాడ జిల్లా పార్టీ అధ్యక్షులు దాడిశెట్టి రాజా ,ప్రత్తిపాడు నియోజకవర్గ ఇన్చార్జ్ ముద్రగడ గిరి బాబు,ప్రత్తిపాడు నియోజకవర్గ వైయస్సార్ సిపి నాయకులు ఽ నరసాపురం పార్లమెంటు పరిశీలకులు ఽ ఎంఎంఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ముదునూరి మురళీకృష్ణం రాజు కాకినాడ జిల్లా పార్టీ అధ్యక్షులు దాడిశెట్టి రాజా ఒక్కొక్క కుటుంబానికి 10,000 రూపాయలు 34 కుటుంబాలకి 340,000 రూపాయలు ఆర్థిక సాయం అందజేసినారుఎంఎంఆర్ చారిటబుల్ ట్రస్ట్ తరపున ఒక్కొక్క కుటుంబానికి 5,000 రూపాయలు 34 కుటుంబాలకి 170,000 రూపాయలు ఆర్థిక సాయం అందజేసి మరియు బట్టల పంపిణీ చేసిన మురళిరాజు ఆ నిరుపేద కుటుంబాలకు ఏ కష్టం వచ్చిన అండగా ఎం.ఎం.ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఉంటానని భరోసా కల్పించిన ప్రత్తిపాడు నియోజకవర్గ వైయస్సార్ సిపి నాయకులు ఽ నరసాపురం పార్లమెంటు పరిశీలకులు

## తోటపల్లిలో ఘనంగా ఎన్టీఆర్ 30వ వర్ధంతి వేడుకలు



ఎన్టీఆర్‌కు నివాళులర్పించిన తెలుగు తమ్ముళ్లు

**ఎటపాక,జనవరి 18,ప్రజాజ్యోతి:**తెలుగు ప్రజల ఆరాధ్య దైవం, విశ్వవిఖ్యాత నటసార్వభౌములు,పద్మశ్రీ డాక్టర్ నందమూరి తారక రామారావు (ఎన్టీఆర్) 30వ వర్ధంతిని పురస్కరించుకుని తోటపల్లి గ్రామంలో ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమాన్ని తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వల్లభనేని చందు, గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు దుద్దుకూరి సతీష్ ఆధ్వర్యంలో నిర్వహించారు.ముఖ్య అతిథులుగా ఎటపాక మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బొల్లా పుల్లయ్య, యూనిట్ ఇన్‌చార్జ్ బాచినేని మల్లేశ్వరరావు హాజరయ్యారు.ముందుగా అన్న ఎన్టీఆర్ విగ్రహానికి పూజలు నిర్వహించి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం గ్రామంలోని వృద్ధులకు పండ్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, రెండు రూపాయలకే కిలో బియ్యం పథకం, పేదవాడికి ఇల్లు వంటి ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి పేదల పాలిట దేవుడిగా నిలిచిన ఘనత ఎన్టీఆర్‌కే దక్కుతుందన్నారు.తెలుగు జాతి మనుగడ ఉన్నంతవరకు ఎన్టీఆర్ పేరు తెలుగు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచి ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ మోసం రాజులు, సీనియర్ నాయకులు కరి శ్రీనివాసరావు, పూరేటి వెంకటేశ్వరరావు, నలజాల వెంకటేశ్వరరావు, నలజాల శ్రీనివాసరావు, నలజాల ప్రసాద్, రావి విజయ్ మోహన్, వల్లభనేని సాయి కళ్యాణ్, చల్లగురుగుల శ్రీను, దుద్దుకూరి త్రివిక్రమరావు,మర్లపాటి వెంకన్న, గజ్జల బాలయ్య, కుసుమరాజు వెంకటరత్నం, దుద్దుకూరి కరుణాకర్,భద్రం, ఎన్టీఆర్ అభిమానులు తూము రాజేష్, ఫణి శర్మ తదితరులు పాల్గొన్నారు.

## పొల్లూరు గ్రామంలో ఘనంగా ముగిసిన క్రికెట్ టోర్నమెంట్



టీం బ్లూ స్టార్ విజేత -- టీం లగాన్ రన్నర్అప్

**మోతుగూడెం,జనవరి 18 (ప్రజాజ్యోతి):** పొల్లూరు గ్రామంలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ విజయవంతంగా ముగిసింది.ఈ పోటీల్లో టీం బ్లూ స్టార్ విజేతగా నిలవగా, టీం లగాన్ రన్నర్అప్‌గా నిలిచింది.ఈ కార్యక్రమంలో ఏపీ జెన్కో అధికారులు ఎస్సీ చిన్న కామేశ్వరరావు,డీఈ బాలకృష్ణ, డీఈ (టెక్నికల్) వరప్రసాద్, ఎస్సీఓ వరప్రసాద్,ఏఈ పోతుల శ్రీను, ఏఈ సతీష్,ఏఈ రాజు పాల్గొన్నారు.అలాగే స్పోర్ట్స్ సెక్రటరీ సతీష్ రాఘవన్, ఏవీఎన్ కామేష్,ఎం.ఆర్.వి. రమణ,కే వెంకటేశ్వరరావు, కే మల్లికార్జున రావు, వేపకాయల శ్రీను, పి. నాని, జే వెంకటేష్, ఎం. శివ తదితరులు హాజరయ్యారు.క్రికెట్ పోటీలతో పాటు రంగోలి పోటీలు, రన్నింగ్ పోటీలు కూడా నిర్వహించగా, ఈ కార్యక్రమాల నిర్వహణ బాధ్యతలను పి. జోసెఫ్, కే. ఈశ్వర్, కే. ప్రసాద్, సుందరం సమర్థవంతంగా నిర్వహించి కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.విజేతలకు జంపిన ఈశ్వర్ (లేటు) జ్ఞాపకార్థంగా కప్పులు మరియు మొదటి బహుమతులు అందజేశారు.అలాగే శ్రీవారి బంగయ్య (లేటు) జ్ఞాపకార్థంగా రంగోలి పోటీల్లో పాల్గొన్న పిల్లలకు బాక్సులు అందజేయగా, మరియప్ప (లేటు) జ్ఞాపకార్థంగా బ్యాట్‌ను బహుమతిగా అందజేశారు.ఈ కార్యక్రమం గ్రామంలో క్రీడా స్ఫూర్తిని పెంపొందిస్తూ యువతను ఉత్సాహపరిచిందని గ్రామస్థులు అభిప్రాయపడ్డారు.

# కూనవరంలో ఘనంగా ఎన్టీఆర్ 30వ వర్ధంతి వేడుకలు



**కూనవరం,జనవరి 18(ప్రజాజ్యోతి) :** తెలుగు జాతి ఆత్మగౌరవానికి ప్రతీక, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, మాజీ ముఖ్య మంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు (ఎన్టీఆర్) 30వ వర్ధంతి సందర్భంగా కూనవరం మండలంలో ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా కూనవరం లోని ఎన్టీఆర్ విగ్రహం వద్ద మండల టీడీపీ అధ్యక్షులు యడవల్లి భాస్కర్ రావు ఆధ్వర్యంలో వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు.తొలుత ఎన్టీఆర్ విగ్రహానికి, చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం తెలుగు దేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున హాజరై పుష్పాంజలి ఘటించారు.ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు చెలికాని ఉమ, నియోజకవర్గం తెలుగు రైతు అధ్యక్షులు ఇంటి భాస్కర్ రావు, క్లస్టర్ ఇన్‌చార్జి మోసం రాము, సొసైటీ చైర్మన్ తోటకూరి వెంకటేశ్వరావు, నోముల సత్యనారాయణ, గడ్డిపాటి ప్రసాద్, మాజీ మండల అధ్యక్షులు గాడేసుల ప్రేమ్ చందు, ఎస్టీ సెల్ అధ్యక్షులు కరక సర్వేశ్వరావు, గ్రామశాఖ అధ్యక్షులు దన్నూరి శ్రీనివాసరావు, బండారు శివయ్య, బట్టు భాస్కర్ రావు, టేకుబాక ఉపసర్పంచ్ సాయలి బుచ్చిరాజు, యూనిట్ ఇన్‌చార్జిలు కుంజా వెంకట్, దాసరి నాగేశ్వరావు, తెలుగు యువత అధ్యక్షులు వెళ్ళంకి వెంకన్న, చింతం సాయికిరణ్, తెలుగు యువత నాయకులు గాడేసుల వినోద్, సీనియర్ నాయకులు కొక్కిరేణి ఆదినారాయణ,బోడ వెంకటేశ్వర్లు, మండల ట్రెజరర్ సోమక సత్యనారాయణ, గ్రామశాఖ అధ్యక్షులు ఎచ్.రవి, బూత్ ఇన్‌చార్జిలు ఎడ్ల రాంబాబు, పొన్నాల రాంబాబు, మండల కార్యదర్శి నాచుపల్లి వెంకటేశ్వర్లు, రత్తయ్య, ఆకుల ప్రభాకర్, మండల ఆర్గనైజింగ్ కార్యదర్శి మడకం చిన్ని, కో--ఆప్షన్ సభ్యులు షరీఫ్, గుండం ఏడుకొండలు, సింహద్రి శ్రీను, గ్యాస్ శ్రీను తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా యడవల్లి భాస్కర్ రావు మాట్లాడుతూ, ఎన్టీఆర్ కేవలం ఒక పేరు కాదని, అది ఒక చరిత్ర అని అన్నారు. సూర్యచంద్రులు ఉన్నంతకాలం ఎన్టీఆర్ తెలుగు ప్రజల గుండెల్లో నిలిచి ఉంటారని పేర్కొన్నారు. తెలుగు భాష, ఆత్మగౌరవం, గుర్తింపులను ప్రపంచ స్థాయికి తీసుకెళ్లిన మహోన్నత వ్యక్తి ఎన్టీఆర్ అని కొనియాడారు. రాజకీయాల్లో ఎదురులేని పార్టీలను ఎదురించి తెలుగుదేశం పార్టీని స్థాపించి, పసుపు జెండాను ప్రజల గుండెల్లో నిలిపిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు.ఎన్టీఆర్ ప్రవేశపెట్టిన రెండు రూపాయలకే కిలో బియ్యం పథకం, మహిళలకు ఆస్తి హక్కులు, సామంత గ్రామాధికార వ్యవస్థ రద్దు, మండల,జిల్లా పరిషత్‌ల ద్వారా అధికార వికేంద్రీకరణ, దూరదర్శన్ ద్వారా దూరప్రాంతాలకు విద్యను చేరవు చేయడం, సామాజిక పింఛన్లు వంటి సంస్కరణలు సమాజాన్ని మౌలికంగా మార్చిన విప్లవాత్మక చర్యలుగా చరిత్రలో నిలిచిపోయాయని తెలిపారు.అనంతరం నియోజకవర్గం తెలుగు రైతు అధ్యక్షులు ఇంటి భాస్కర్ రావు, మండల అధ్యక్షులు యడవల్లి భాస్కర్ రావు ఆధ్వర్యంలో కూనవరం సిహెచ్‌సి ఆసుపత్రిలో రోగులకు పాలు, పండ్లు, బ్రెడ్‌లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## డొంకరాయిలో యుగపురుషుడు ఎన్టీఆర్‌కు ఘన నివాళులు



ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలు

**మోతుగూడెం,జనవరి 18 (ప్రజాజ్యోతి):** పోలవరం జిల్లా డొంకరాయి గ్రామంలో స్వర్గీయ తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, నటసార్వభౌముడు నందమూరి తారక రామారావు (ఎన్టీఆర్) వర్ధంతి కార్యక్రమాన్ని స్థానిక ఎన్టీఆర్ విగ్రహం వద్ద ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమం స్థానిక ఎంపీటీసీ కరకా వెంకటరమణ ఆధ్వర్యంలో జరిగింది.ముందుగా తెలుగుదేశం పార్టీ జెండాను ఆవిష్కరించి,అనంతరం ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి "జోహార్ అన్న ఎన్టీఆరు అంటూ నినాదాలతో ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఎంపీటీసీ వెంకటరమణ మాట్లాడుతూ, "ఈ యుగం ఉన్నంత కాలం రాష్ట్ర ప్రజలు ఎన్టీఆర్‌ను మరువలేరు.ముఖ్యంగా పేద వర్గాల కోసం ఆయన ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు చరిత్రలో నిలిచిపోతాయి.పేదల మనసుల్లో అన్న ఎన్టీఆర్ యుగపురుషుడిగా చిరస్థాయిగా నిలిచిపోయారు" అని అన్నారు.అదేవిధంగా సంక్రాంతి పండుగ సందర్భంగా గ్రామంలో యువతకు నిర్వహించిన క్రికెట్ పోటీల్లో విజేతలకు,మహిళల కోసం నిర్వహించిన ముగ్గుల పోటీల్లో గెలుపొందిన మహిళలకు నగదు బహుమతులను ఎంపీటీసీ వెంకటరమణ,సబ్ ఇన్‌స్పెక్టర్ చరణ్, జెన్‌కో డిప్యూటీ ఈఈ శివ శంకర్ చేతుల మీదుగా అందజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ మహిళలు, యువకులు మనోహర్, మహేష్, నాగరాజు, హైదర్, కోటి, రాజేష్, చైతన్య, ప్రవీణ్‌లతో పాటు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## హసనపురం గ్రామం వాలీబాల్ టోర్నమెంట్



**రామాపురం జనవరి 18 ప్రజా జ్యోతి :** శ్రీ పప్పిరెడ్డి హరినాథ రెడ్డి గారి ఆధ్వర్యంలో గ్రామీణ యువతలో క్రీడాస్ఫూర్తిని పెంపొందించాలనే లక్ష్యంతో 18 జనవరి 2026 తేదీన వాలీబాల్ టోర్నమెంట్‌ను ఘనంగా నిర్వహించారు. ఈ పోటీల్లో చుట్టుపక్కల గ్రామాల నుంచి మొత్తం 12 జట్లు ఉత్సాహంగా పాల్గొన్నాయి. టోర్నమెంట్ ప్రారంభం నుంచి ముగింపు వరకు పోటీలు అత్యంత ఉత్కంఠభరితంగా సాగాయి. ప్రతీ జట్టు తమ ప్రతిభను చాటుతూ క్రీడాస్ఫూర్తితో ఆడగా, ప్రేక్షకులను అలరించేలా మ్యాచ్‌లు జరిగాయి.ఫైనల్ పోటీలో అద్భుతమైన ఆటతీరుతో లక్కిరెడ్డి పల్లి జట్టు విజేతగా నిలిచింది. గట్టి పోటీని అందించిన హసనపురం జట్టు రన్నర్-అప్‌గా నిలిచి అందరి ప్రశంసలు పొందింది.ఈ క్రీడా కార్యక్రమానికి ఆర్థిక 25000 సహకారం అందించిన శ్రీ పప్పిరెడ్డి హరినాథ రెడ్డి గారికి నిర్వాహకులు మరియు యువత హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. ఆయన సహకారం వల్ల ఈ టోర్నమెంట్‌ను విజయవంతంగా నిర్వహించగలిగామని తెలిపారు.ఈ వాలీబాల్ టోర్నమెంట్ గ్రామాల మధ్య స్నేహబంధాన్ని మరింత బలపరిచినదిగా, యువతలో ఆరోగ్యం, క్రమశిక్షణ మరియు క్రీడాస్ఫూర్తిని పెంపొందించినదిగా నిర్వాహకులు పేర్కొన్నారు.

## ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలు.



**కంబదూరు జనవరి 18(ప్రజా జ్యోతి) న్యూస్ రిపోర్టర్ ఖాన్, :** కంబదూరు మండల కేంద్రం నందు మాజీ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ నందమూరి తారక రామారావు వర్ధంతి ఘనంగా నిర్వహించారు.తొలుత మండల టిడిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు కలిసి మండల కేంద్రం నందు ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.అనంతరం పలువురు నాయకులు మాట్లాడుతూ ప్రతి పేదవాడు కడుపునిండా భోజనం చేయాలి అనే సంకల్పంతో రెండు రూపాయలకే కిలోబియ్యం అందించిన ఘనత స్వర్గీయ నందమూరి తారక రామారావు దే అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కరణం రామ్మోహన్ చౌదరి, మాజీ సర్పంచ్ గాజుల శ్రీరాములు, లక్ష్మీనారాయణ, దండా వెంకటేశులు, మండల కన్వీనర్ శివన్న, తలారి ఎర్రిస్వామి, గ్రామ కమిటీ అధ్యక్షుడు మారుతి, మాజీ ఉపసర్పంచ్ షఫీ, మండల డీలర్ల సంఘం అధ్యక్షుడు రఫీ, మండల మైనార్టీ సెల్ అధ్యక్షుడు కార్పెంటర్ మెహబూబ్,టిడిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పినపాక గ్రామంలో ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలు..!!!



**జి.కొండూరు:(జనవరి 18,ప్రజా జ్యోతి బ్యూరో బి.నాగేశ్వరరావు జి.కొండూరు):** జి.కొండూరు మండల పరిధిలోని పినపాక గ్రామంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వేములకొండ వెంకటేశ్వరరావు, లంక నాగేశ్వరరావు (నాని),మాజీ మార్కెట్ యార్డు చైర్మన్ ఉయ్యూరు వెంకట నరసింహారావు,గ్రామ తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి కలేకూరి రవి కుమార్,నాయకుల ఆధ్వర్యంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు స్వర్గీయ పద్మ శ్రీ డా'నందమూరి తారక రామారావు 30వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నందమూరి తారక రామారావు గారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగానే వారు మాట్లాడుతూ....పార్టీ పెట్టిన 7 నెలల్లోనే అధికారంలోకి వచ్చిన పార్టీ తెలుగుదేశం పార్టీ, నాయకుడు ఎన్టీఆర్ అని, నాడు ఎన్టీఆర్ అన్న ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు నేటికీ చాలా రాష్ట్రాల్లో అమలు అవుతున్నాయని కొనియాడారు.అలాగే సామాన్య ప్రజలు అభివృద్ధి కోసం వృధాప్య పెన్షన్లు, వితంతు పెన్షన్లు, పక్క గృహ నిర్మాణాలు వంటి అనేక రకాల సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టిన ఘనత ఎన్టీఆర్ దని కొనియాడారు. ఆయన బాటలో నేటి జాతీయ అధ్యక్షులు చంద్రబాబు నాయుడు కూడా వారి ఆశయాలు ముందుకు తీసుకువెళ్తూ యూవత అభివృద్ధి కోసం నిరుద్యోగ నిర్మూలన కోసం నిరంతరం కృషి చేస్తున్నారని అన్నారు.అనంతరం పిల్లలకు, వృద్ధులకు పండ్లు పంచిపెట్టారు.ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, ఎన్టీఆర్ అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

## బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి ఎన్టీఆర్



**రామాపురం జనవరి 18 (ప్రజా జ్యోతి) :** బడుగు బలహీన వర్గా ల ఆశాజ్యోతి ఎన్టీఆర్ అని లక్కిరెడ్డిపల్లి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ యం రమేష్ రెడ్డి మండల టిడిపి అధ్యక్షుడు గాలివీటి సురేందర్ రెడ్డి అన్నారు. తెలుగువారి ఆత్మగౌరవం పేరుతో తెలుగుదేశం పార్టీ స్థాపించిన వ్యవస్థాపక అధ్యక్షుడు తెలుగుదనానికి నిలువుటెత్తు నిదర్శనం నందమూరి తారక రామారావు 30వ వర్ధంతిని పురస్కరించుకొని మండల కేంద్రంలో ఆదివారం ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలవేసి కొబ్బరికాయ కొట్టి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజకీయాల్లో రాజకీయాలు కొందరికి మాత్రమే పరిమితం అవుతున్న రోజుల్లో పార్టీని స్థాపించి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ముఖ్యమంత్రిగా పదవి చేపట్టిన నాయకుడు ఎన్టీఆర్ అన్నారు. ప్రజలే నా దేవుళ్ళు సమాజమే దేవాలయం అని కిలో రెండు రూపాయలు బియ్యం జనతావస్త్రాలు పక్క గృహాలు మహిళలకు సమాన వాటా హక్కు తదితర సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి దేశానికి ఆదర్శప్రాయంగా నిలిచారన్నారు ఆ మహనీయుని స్మరించుకుంటూ నివాళులు అర్పించుకోవడం మన విధి అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి నాగ సుబ్బారెడ్డి, టిడిపి పార్లమెంట్ నియోజకవర్గం కార్యనిర్వాహ కార్యదర్శి వెంకటరమణ, సరస్వతి పల్లె సర్పంచ్ మునీర్ భాష, రాయచోటినియోజకవర్గం ఐటీడీపీ అధ్యక్షుడు వంగిమళ్ళ నాగభూషణ్ రెడ్డి, గణేష్ కుమార్, టిడిపి నాయకులు ఎంఎల్ వెంకట్రామిరెడ్డి, భాస్కర్ రెడ్డి, సహదేవ రెడ్డి, దేవదర్శన్ రెడ్డి, ధనుంజయ, ఆజామ్, ప్రదీప్ కుమార్ రెడ్డి, రామానుజన్ రెడ్డి, అన్నయ్య, రేఖం అంజన బ్రదర్స్ ,ఆంజనేయ రెడ్డి , మాజీ సర్పంచ్ వెంకటరమణ, భయ్యా రెడ్డి, గంగాధర్, శ్రీనివాస్ గౌడ్, మల్లికార్జున, దర్బార్, వెంకట్రామరాజు, దిలీప్ కుమార్ యాదవ్, సుబ్బరాయుడు, మదన్, నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలోపాల్గొన్నారు.

## భక్తి శ్రద్ధలకు, ఆధ్యాత్మికతకు, మతసామరస్యానికి ప్రతీక నీలకంఠరావుపేట దర్గా

నీలకంఠరావుపేట దర్గాలో శ్రీశ్రీశ్రీ సమర్థ సద్గురు దర్గా స్వామీజీ సప్తమ ఆరాధన మహోత్సవం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించిన వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి



**రామాపురం జనవరి 18 ప్రజా జ్యోతి :** భక్తి శ్రద్ధలకు, ఆధ్యాత్మికతకు, మతసామర స్యానికి ప్రతీక నీలకంఠరావు పేట దర్గా అని వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ ఎంఎల్ఏ గడికోట శ్రీకాంత్ రెడ్డి అన్నారు. రామాపురం మండలం నీలకంఠరావుపేట దర్గా నందు జరిగిన శ్రీశ్రీశ్రీ సమర్థ సద్గురు దర్గా స్వామీజీ సప్తమ ఆరాధన మహోత్సవం సందర్భంగా సద్గురు దర్గా స్వామీజీ, సద్గురు దర్గా మాతాజీల మహా సమాధులను ఆయన దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.దర్గాలోని గురువులు తీర్థ ప్రసాదాలు అందించి శ్రీకాంత్ రెడ్డిని ఆశీర్వదించారు. ఆరాధన మహోత్సవం అత్యంత వైభవంగా, భక్తిశ్రద్ధలతో జరగడం అభినందనీయమని శ్రీకాంత్ రెడ్డి పేర్కొన్నారు.

# పదవీ విరమణ పొందిన వాటర్ లైన్మెన్ బ్రహ్మయ్యను సన్మానించిన మంత్రి



**రాయచోటి, జనవరి 18 ప్రజా జ్యోతి :** రాయచోటి మున్సిపాలిటీలో వాటర్ లైన్మెన్ బ్రహ్మయ్య పదవీ విరమణ పొందడంతో ఆదివారం మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారు తమ క్యాంపు కార్యాలయంలో బ్రహ్మయ్యను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా వాటర్ లైన్మెన్ బ్రహ్మయ్య మున్సిపాలిటీలో నీరు వదులుతూ ప్రతి ఒక్కరికి సుపరిచితులయ్యారన్నారు. పదవీ విరమణ పొందిన బ్రహ్మయ్య నిండు నూరేళ్లు సుఖసంతోషాలతో జీవించాలని మంత్రివర్యులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పలువురు మున్సిపల్ సిబ్బంది, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# గరుగుపల్లెలో దాడికి గురైన వైఎస్ఆర్సీపీ కార్యకర్తను పరామర్శించిన శ్రీకాంత్ రెడ్డి



**రాయచోటి జనవరి 18 ప్రజా జ్యోతి :** రాయచోటి రూరల్ మండలం పెమ్మాడపల్లె గ్రామ పరిధిలోని గరుగుపల్లెలో ఇటీవల టీడీపీ వర్గీయుల దాడికి గురైన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్త ఇర్ల మహేంద్రను వైఎస్ఆర్సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి పరామర్శించారు. ఆదివారం గరుగుపల్లెకు చేరుకున్న శ్రీకాంత్ రెడ్డి, ఇర్ల మహేంద్ర ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. దాడి ఎలా జరిగిందనే వివరాలను తెలుసుకుంటూ, ధైర్యంగా ఉండాలని ఆయన సూచించారు. పార్టీ ఎల్లప్పుడూ కార్యకర్తలకు అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సీపీ జిల్లా ఉపాధ్యక్షుడు పల్లపు రమేష్, ఉప సర్పంచ్ శివయ్య, నాయకులు పల్లపు సుబ్బరాయుడు, కోటకొండ అంజి, పాలు, ఉపేంద్ర, శ్రీనివాసులు, రమణ, బాలిరెడ్డి, గోపి, చిన్నప్ప, దేవేంద్ర,ఇడగొట్టు రమణ,కోటకొండ పెద్దరాయుడు,పల్లపు గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# తెలుగు ప్రజల గుండెల్లో చిరస్మరణీయుడు ఎన్టీఆర్

## రాజంపేట పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు సుగవాసి ప్రసాద్ బాబు



**రాయచోటి జనవరి 18 ప్రజా జ్యోతి :** రాయచోటి రూరల్ మండలం దిగువ అబ్బవరం గ్రామం కమ్మపల్లెలో ఉన్న స్వర్గీయ నందమూరి తారక రామారావు (ఎన్టీఆర్) విగ్రహానికి రాజంపేట పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, టీటీడీ పాలకమండలి మాజీ సభ్యులు సుగవాసి ప్రసాద్ బాబు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సుగవాసి ప్రసాద్ బాబు మాట్లాడుతూ, తెలుగు ప్రజల ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటిన యుగపురుషుడు ఎన్టీఆర్ అని అన్నారు. పేదల సంక్షేమమే లక్ష్యంగా అనేక విప్లవాత్మక పథకాలను ప్రవేశపెట్టి, వారి గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని తెలిపారు. ఎన్టీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను నేటికీ ప్రజలకు అందిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కి, మంత్రి లోకేష్ బాబు కి ఆయన అభినందనలు తెలిపారు. పార్టీ స్థాపించిన అనతికాలంలోనే అధికారంలోకి వచ్చి, రాష్ట్ర ప్రజల సేవే పరమావధిగా అహర్నిశలు శ్రమించిన గొప్ప నేతగా ఎన్టీఆర్‌ను ప్రసాద్ బాబు కొనియాడారు.

# దళితుల అభివృద్ధి ఒక చంద్రబాబు గారు తోనే సాధ్యం

## పల్నాడు జిల్లాలో జరిగిన హత్య వ్యక్తిగత కక్షలతోనే జరిగింది

## ఈ హత్య ను శవ రాజకీయాల కోసం వాడుకుంటున్న వైసిపి



**రామాపురం జనవరి 18 ప్రజా జ్యోతి :** ఇటీవల పల్నాడు లో జరిగిన హత్యను శవ రాజకీయాలకు వైసిపి వారు వాడుకోవడం శోచనీయమం అని రాజంపేట పార్లమెంటరీ టిడిపి కార్య నిర్వాహ కార్యదర్శి వెంకటరమణ, రామాపురం మండలం టిడిపి ఎస్సీ సెల్ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి పోశాల దర్బార్, మల్లికార్జున లు అన్నారు .ఆదివారం మండలం కేంద్రంలో విలేకరులతో వారు మాట్లాడుతూ దళితులకు రక్షణ కరువైందని, రాష్ట్రంలో దళితులపై దాడులు జరుగుతున్నాయని , పల్నాడు ఘటన ఉద్దేశించి జిల్లాలోని వైసిపి నాయకులు మాట్లాడడం చాలా విడ్డూరంగా ఉందని పల్నాడు జిల్లా గురజాల మండలం పిన్నెల్లిలో జరిగిన సాల్మన్ రాజు హత్య ఘటన కేవలం ఒకే సామాజిక వర్గం మాదిగ కులానికి చెందినవారు. వారు వ్యక్తిగత కక్షలతో ఒకరిపై ఒకరు దాడి చేసుకొని సాల్మన్ రాజు దురదృష్టపు శాత్తు మరణించగా దాన్ని రాజకీయ స్వలాభం కోసం శవ రాజకీయాలు చేయడం దారుణం. ఒకే సామాజిక వర్గానికి సంబంధించిన వారు గొడవపడితే దళితులకు రక్షణ కరువని ఒక కులాన్ని అడ్డుపెట్టుకొని రాజకీయం చేయడం వైసిపి వారికి తగుదు అన్నా రు.

# పేద ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచే మహోన్నత వ్యక్తి ఎన్టీఆర్

-- శాప్ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి

తెలుగు వారి గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయే ధ్రువతార... జోహార్ ఎన్టీఆర్.

ఆయన ఒక వ్యక్తి కాదు... ఒక వ్యవస్థ. తెలుగు జాతి ఆత్మగౌరవ ప్రతీక స్వర్గీయ నందమూరి తారక రామారావు ఘన నివాళులు.

పేదవాడి ఆకలి తీర్చిన అన్న...తెలుగు వారికి గుర్తింపునిచ్చిన అపర బ్రహ్మ. జోహార్ ఎన్టీఆర్ అన్న.

సమాజమే దేవాలయం - ప్రజలే దేవుళ్లు. ఈ నినాదంతో తెలుగు గడ్డపై నూతన శకాన్ని సృష్టించిన మహానాయకుడికి మా అంజలి."



**జనవరి 18.. ( ప్రజాజ్యోతి పోలవరం ప్రతినిధి ):** పేద ప్రజల హృదయాలలో నిరంతరంగా నిలిచే మహోన్నత వ్యక్తి స్వర్గీయ నందమూరి తారక రామారావు అని ఏపి స్పోర్ట్స్ అథారిటీ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి అన్నారు.తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, మాజీ ముఖ్యమంత్రి, తెలుగు జాతి ఆరాధ్య దేవుడు, విశ్వ విఖ్యాత నట సార్వభౌముడు స్వర్గీయ నందమూరి తారకరామారావు 30వ వర్ధంతి వేడుకలను ఆదివారం పోలవరం మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనం తరం ఏపీ స్పోర్ట్స్ అథారిటీ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి మాట్లాడుతూ.. బడుగు బలహీన వర్గాల రాజ్యాధికారం అందించిన సామాజిక ఉద్యమ నిర్మాత నందమూరి తారక రామారావు అన్నారు. సామాజిక స్పృహ కలిగిన యువతను రాజకీయాల్లోకి తీసుకువచ్చి నిజాయితీప రులైన నాయకులుగా తీర్చిదిద్దిన ఘనత ఎన్టీఆర్ కె దక్కుతుందని ఆమె అన్నారు. అలాగేతెలుగు జాతి ఖ్యాతిని ఖండాంతరాలుగా వ్యాపింపజేసిన నేత అని, రాజకీయాలకు కొత్త నిర్వచనం చెప్పిన ఎన్టీఆర్ తెలుగువారి ఆత్మగౌరవానికి ప్రతినిధిగా ఖ్యాతి గడించారని, ప్రజల సంక్షేమం కోసం నిరంతరం పాటుబడిన మహానేత ఎన్టీఆర్ అని ఆమె కొనియాడారు. ఆయన ఎప్పటికీ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతారని ఆమె అన్నారు. అదేవిధంగా, ఎన్టీఆర్ ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్ళడానికి కార్యకర్తలు ముందుంటారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్టీ సెల్ ఉపాధ్యక్షులు విజయ్ నాయక్, ఐటీడీపీ అధ్యక్షులు కోడి శ్రీనివాస్, సొసైటీ ప్రెసిడెంట్ పూడి వెంకటరావు, పాత పట్టిసీమ సొసైటీ అధ్యక్షులు నునకాని రాంబాబు, పూడి సత్యనారాయణ, ధర్మేంద్ర, దేవస్థాన కమిటీ మెంబర్ డోకల నాగేశ్వరరావు, గ్రామ కమిటీ అధ్యక్షులు పతివాడ శ్రీను, సొసైటీ డైరెక్టర్ మొగల్ తుత్తి నాగేంద్ర , రొంగల సుబ్బారావు, రొంగల అప్పారావు, డోకల సింహాచలం, వలవల శ్రీనివాసు, వలవల సత్యనారాయణ, లంక నాగయ్య, మజ్జి ఆది విష్ణు గ్రామ ప్రజలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# తెలుగుదేశం పార్టీ స్థాపించిన 9 నెలల్లోనే పార్టీని అధికారంలోకి తెచ్చిన నాయకుడు అన్న ఎన్టీఆర్..!

2 రూపాయలకు కిలో బియ్యం పథకాన్ని ప్రాంభించిన వ్యక్తి అన్న ఎన్టీఆర్..!!

తెలుగు వారి ఆత్మ గౌరవాన్ని ప్రపంచ నలుమూలల చాటి చెప్పిన మహనీయుడు ఎన్టీఆర్..!!

తెలుగుదేశం జి. కొండూరు గ్రామ పార్టీ అధ్యక్షులు పజ్జూరు విజయ్..!!





**జి.కొండూరు:(జనవరి 18,ప్రజా జ్యోతి బ్యూరో బి.నాగేశ్వరరావు జి.కొండూరు):** మండల కేంద్రమైన జి కొండూరులో ఆదివారం నందమూరి తారకరామారావు 30వ వర్ధంతి పురస్కరించుకొని మెయిన్ సెంటర్లోని ఎన్టీఆర్ విగ్రహం వద్ద తెలుగుదేశం పార్టీ జి.కొండూరు గ్రామ పార్టీ అధ్యక్షులు పజ్జూరు విజయకుమార్,పజ్జూరు వెంకయ్య, లంక నాగేశ్వరరావు, పటాపంచల నరసింహారావు, లంక రామకృష్ణ, ఉయ్యూరు రమణ, ఉయ్యూరు శేఖర్, బేతపూడి చిన్న నరసయ్య, తదితరుల నాయకుల ఆధ్వర్యంలో ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు అన్న ఎన్టీఆర్ విగ్రహానికి పూలమానులు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ జి.కొండూరు గ్రామ పార్టీ అధ్యక్షులు పజ్జూరు విజయ్ మాట్లాడుతూ..తెలుగు వారి ఆత్మ గౌరవాన్ని ప్రపంచ నలుమూలల చాటి చెప్పిన మహనీయుడు తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు నందమూరి తారకరామారావు అని పేర్కొన్నారు .నందమూరి తారక రామారావు స్వచ్ఛమైన రాజకీయాలకు స్ఫూర్తి ప్రదాతగా నిలిచార ని, తెలుగు జాతి ఖ్యాతిని ఖండాంతరాలుగా వ్యాపింపజేసిన నేత అని, రాజకీయాలకు కొత్త నిర్వచనం చెప్పిన ఎన్టీఆర్ తెలుగువారి ఆత్మగౌరవానికి ప్రతినిధిగా ఖ్యాతినార్జించారని, ప్రజల సంక్షేమం కోసం నిరంతరం పాటుబడిన మహానేత ఎన్టీఆర్ అని ,ఎప్పటికీ ప్రజల గుండెల్లో చిరస్తాయిగా నిలిచిపోతారని అన్నారు. ఈ సందర్భంగానే తదితర తెలుగుదేశం పార్టీ నాయకులు మాట్లాడుతూ... తెలుగు తెరకు మకుటం లేని మహారాజు ఎన్టీఆర్ అని వెండితెరపై రాముడైనా, కృష్ణుడైన మరే పాత్ర అయినా ఎన్టీఆర్ చేసిన ఆ పాత్రకు నిండుదనం వచ్చేదని, సినిమాల్లోనే కాదు రాజకీయాల్లో తనదైన ముద్ర వేసి పార్టీని స్థాపించి తొమ్మిది నెలల్లోనే అధికారంలోకి వచ్చారని, నటుడిగా దర్శకుడిగా నిర్మాతగా రాజకీయ నాయకుడిగా ఎవరికి సాధ్యం కానీ రికార్డులను సృష్టించారన్నారు, కొన్ని వేల మందికి రాజకీయ బిక్ష ప్రసాదించారన్నారు. ఈ కార్యక్రమంలో కార్యకర్తలు ఎన్టీఆర్ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# కె.వి పల్లి: ఇద్దరు యువకుల అనుమానాస్పద మృతి



**పీలేరు జనవరి 18 ప్రజా జ్యోతి :** అన్నమయ్య జిల్లా కె.వి పల్లి మండలం బండ వడ్డేపల్లి గ్రామంలో శనివారం రాత్రి చోటుచేసుకున్న ఘటన కలకలం రేపింది. గ్రామానికి చెందిన ఆరుగురు యువకులు బండ వడ్డేపల్లి గుట్ట వద్ద మద్యం సేవించినట్లు సమాచారం.కె.వి పల్లి మద్యం షాపులో మణికుమార్, పుష్పరాజ్, శ్రావణ్, అభిషేక్, వేణు, శివమణి అనే యువకులు మొత్తం 16 బీరు బాటిళ్లు కొనుగోలు చేసి మద్యం సేవించినట్లు తెలుస్తోంది. మద్యం సేవించిన అనంతరం ఆరుగురిలో ఇద్దరు యువకులు తీవ్ర అస్వస్థతకు గురయ్యారు.వెంటనే వారిని పీలేరు ప్రభుత్వాసుపత్రికి తరలించే ప్రయత్నం చేయగా, అప్పటికే మణికుమార్ (36), పుష్పరాజ్ (28) మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. మిగతా యువకుల పరిస్థితిపై సమాచారం సేకరిస్తున్నారు.మృతదేహాలను పీలేరు ప్రభుత్వా సుపత్రికి తరలించగా, విషయం తెలిసిన బంధువులు ఆసుపత్రికి చేరుకుని తీవ్రంగా విలపించారు. మృతికి అధిక మద్యం సేవించడమే కారణమా? లేక ఎక్స్పైర్ అయిన మద్యం సేవించారా? అనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేపట్టారు.ఘటనపై గర్నిమిట్ట పోలీసులు కేసు నమోదు చేసి విచారణ చేపట్టగా, పీలేరు ఎక్సైజ్ పోలీసులు కూడా విచారణలో పాల్గొంటున్నట్లు సమాచారం.

# యుగపురుషుడు ఎన్టీఆర్‌కు ఘన నివాళులు -- ప్రసాద్ బాబుకు జన్మదిన శుభాకాంక్షలు



**రాయచోటి జనవరి 18 ప్రజా జ్యోతి :** అన్నమయ్య జిల్లా రాయచోటి నియోజకవర్గం భాను హరి రెసిడెన్సీలో శనివారం ఎన్టీఆర్ 30వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, పేదల పెన్నిధిగా ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిన మహనీయుడిగా ఎన్టీఆర్‌ను కొనియాడారు. తెలుగుదేశం పార్టీని మరింత బలోపేతం చేయాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు.అనంతరం రాజంపేట పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు సుగవాసి ప్రసాద్ బాబును మర్యాదపూర్వకంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి బీసీ సాధికార సమితి నేతలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయ అభివృద్ధికి కృషి చేస్తా

– తెదేపా నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు

చమర్తిని కలిసి కృతజ్ఞతలు తెలిపిన నూతన ఆలయ చైర్మన్,కమిటీ సభ్యులు



**రాజంపేట జనవరి 18 ప్రజా జ్యోతి :** ఆంజనేయస్వామి దేవాలయ అభివృద్ధికి అన్ని విధాలా తన వంతు కృషి చేస్తానని చమర్తి జగన్ మోహన్ రాజు గారు పేర్కొన్నారు.ఆదివారం నాడు స్థానిక పార్టీ కార్యాలయం నందు నూతన ఆలయ చైర్మన్ తలిశెట్టి రమేష్ మరియు కమిటీ సభ్యులు టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్ శ్రీ చమర్తి జగన్ మోహన్ రాజు గారిని మర్యాద పూర్వకంగా కలిసి ఘనంగా సత్కరించి కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ సందర్భంగా చమర్తి మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి,భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడానికి నూతన ఆలయ పాలకవర్గం కృషి చేయాలని చమర్తి జగన్ మోహన్ రాజు తెలియజేశారు అంతకుముందు నూతన ఆలయ చైర్మన్ తలిశెట్టి రమేష్ ఆధ్వర్యంలో పాలకవర్గం సభ్యులు చమర్తి జగన్ మోహన్ రాజు గారిని ఘనంగా సత్కరించి చమర్తికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# చిన్నారిని ఆశీర్వదించిన చమర్తి



**రాజంపేట జనవరి 18 ప్రజా జ్యోతి :** రాజంపేట పట్టణం నందు పర్యటిస్తూ హత్యరాల ఆలయ చైర్మన్ పూల నాగమణి పూల నరసింహులు గార్ల కుమారుడు పూల బాలాజీ భార్గవి గార్లకు నేడు కుమార్తె జన్మించగా స్థానిక శుభకర హాస్పిటల్ నందు చిన్నారిని దీవించి ఆశీస్సులు అందజేసిన నియోజకవర్గ ఇన్చార్జ్ శ్రీ చమర్తి జగన్ మోహన్ రాజు ఈ కార్యక్రమంలో ఆయన వెంట పలువురు పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

Printed by Sree Seshasai Enterprises Published by Vaddi Srinivas Reddy on behalf of Sai Krishna Publications, printed at # 3-88, Chandra Theater, Main Road, Gosala, Krishna District - 521151 Andhra Pradesh and published at D.No. 6-121, 1st Floor, Sphurthy Building, Gosala Villae, Urdu School Street, Vijayawada, Krishna District-521151 Andhra Pradesh. Editor Vaddi Srinivas Reddy- 94402 31967 . PRGI Registration No. APTEL/26/A0119,